# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 195 | హైదరాబాద్ | శనివారం 24-01-2026 | పేజీలు : 12 | వెల : 1.00




ఇరాన్ పై కమ్ముకుంటున్న యుద్ధ మేఘాలు... భారీగా ఆయుధాలు తరలిస్తున్న అమెరికా!

11లో



11లో

## థాంక్యూ పవనన్నా..
## నీ మాటలే నాకు బలం : మంత్రి లోకేశ్

- నేడు నారా లోకేశ్ పుట్టినరోజు
- శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- విద్యా, ఐటీ రంగాల్లో లోకేశ్ చేస్తున్న కృషిని కొనియాడిన పవన్
- "పవన్ అన్న" అంటూ ఆప్యాయంగా కృతజ్ఞతలు తెలియజేసిన లోకేశ్

## మా వైపు నుంచి ప్రయత్నిస్తున్నాం..
## బ్యాంకర్లు కూడా సహకరించాలి

- దావోస్ పర్యటన ముగించుకుని నేరుగా ఎస్ఎల్బీసీ సమావేశానికి హాజరైన సీఎం
- టిడ్కో ఇళ్ల రుణాలకు సంబంధించి సాంకేతిక సమస్యల పరిష్కారానికి చర్యలు
- ఎంఎస్ఎంఈలకు ఊతమిస్తేనే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని వెల్లడి
- డ్వాక్రా సంఘాల ఖాతాలపై విధిస్తున్న 15 రకాల ఛార్జీలను తగ్గించాలని సూచన
- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు రూ.10 కోట్లు విరాళమిచ్చిన యూనియన్ బ్యాంక్

11లో





11లో

శ్రీవారికి భారీ విరాళాలు..
## ఒకే రోజు కోట్లలో కానుకలు

- పీఎల్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ నుంచి రూ.2.50 కోట్ల విరాళం
- మంత్రి లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా రూ.44 లక్షలు విరాళం
- టీటీడీలోని వివిధ ట్రస్టులకు ఈ విరాళాలను కేటాయింపు

## ఎంత ఎదిగినా నా బిడ్డవే..
లోకేశ్‌కు తల్లి భువనేశ్వరి ఎమోషనల్ బర్త్‌డే విషెస్

- తల్లి నారా భువనేశ్వరి నుంచి ప్రత్యేక శుభాకాంక్షలు
- ఎక్స్ వేదికగా భావోద్వేగ పోస్ట్ చేసిన భువనేశ్వరి
- మంత్రిగా లోకేశ్ పనితీరు సంతోషాన్నిస్తోందని వెల్లడి



11లో



11లో

## పుణేలో తీవ్ర విషాదం..
సైకిల్‌పై వెళుతుండగా కారు కింద పడి బాలుడు మృతి


- పుణేలోని లోనికల్భోర్ ప్రాంతంలోని రెసిడెన్షియల్ హౌసింగ్ సొసైటీలో దుర్ఘటన
- జాయ్‌నెస్ట్ హౌసింగ్ సొసైటీ ప్రాంగణంలో కారు కిందపడి బాలుడి మృతి
- సీసీటీవీ కెమెరాల్లో రికార్డయిన దృశ్యాలు

## మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం
## రూ.3.70 కోట్లు విడుదల

- నిధులు విడుదల చేసిన పర్యాటక మంత్రిత్వ శాఖ, గిరిజన మంత్రిత్వ శాఖలు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవతో నిధులు విడుదల
- గతంలో రూ.80 కోట్లతో పర్యాటకులకు మౌలిక సదుపాయాలు



11లో



11లో

## కేరళలో కొత్త రైళ్లకు
## ప్రధాని మోదీ పచ్చజెండా..

- కేరళలో మూడు అమృత్ భారత్, ఒక ప్యాసింజర్ రైలును ప్రారంభించిన ప్రధాని
- తిరువనంతపురం నుంచి తెలంగాణలోని చర్లపల్లికి కొత్త అమృత్ భారత్ సర్వీసు
- నాన్-ఏసీ కోచ్‌లలోనూ సీసీటీవీ, ఛార్జింగ్ సాకెట్ల వంటి మెరుగైన సౌకర్యాలు
- సామాన్యులకు తక్కువ ధరలో సౌకర్యవంతమైన ప్రయాణం లక్ష్యంగా ఈ రైళ్లు
- ఈ కొత్త రైళ్ల నిర్వహణ బాధ్యతలను చూడనున్న దక్షిణ రైల్వే

## మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు

మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు అనే పాటను అందెశ్రీ ఏ టైంలో పాడాడో కానీ. ఆర్థిక సంబంధాలతో ముడిపడి ఉన్న సమాజంలో మానవత్వం మంట కలుస్తోంది. ఆస్తి కోసమో, పడక సుఖం కోసమో క్షణికావేశంలో చంపేస్తున్నారు.. తెల్లారిలేస్తే భర్తను చంపిన భార్య, భార్యను చంపిన భర్త, ఆస్తి కోసం తండ్రి అంత్యక్రియలను నిలిపివేశాడు కుమారుడు ఇవే కనిపిస్తున్నాయి. తన వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భావించి ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య.. ప్రియురాలితో కలిసి జీవించేందుకు భార్య ప్రాణాలు తీసిన భర్త! ఇటీవలికాలంలో తరచుగా కనిపిస్తున్న వార్తలివి!! భర్త ఎల్లప్పుడూ తిడతాడనో.. భార్య సాధిస్తోందనో.. కారణాలేవైనాగానీ ఇతరుల పట్ల ఆకర్షితులవుతున్నవారి సంఖ్య పెరుగుతోంది. వివాహేతర బంధాలు కాపురాల్లో చిచ్చు పెడుతున్నాయి! నిండు సంసారాల్లో నిప్పులు పోస్తున్నాయి!! బంధుమిత్రుల ఆశీస్సులతో అల్లుకున్న పవిత్ర బంధం క్షణిక సుఖాల ప్రకంపనలతో కుప్పకూలుతోంది. వలచినవారి కోసం కట్టుకున్నవారే కాలయములుగా మారడం.. జీవిత భాగస్వామిని అత్యంత క్రూరంగా చంపి.. శవాన్ని ముక్కలు చేయడం, తగలబెట్టేయడం, రాళ్లు కట్టి జలసమాధి చేయడం ఆందోళన కలిగిస్తోంది. కడకంటా ఒకరికొకరు తోడుండాల్సిన దంపతులు.. తాత్కాలిక ఆకర్షణలకు లోనై ప్రాణాలు తీసే స్థాయికి దిగజారడం సామాజిక విలువల పతనానికి అద్దం పడుతోంది. వివాహేతర సంబంధాల కారణంగా ఒళ్లు గగుర్పొడిచే ఇలాంటి అత్యంత క్రూరమైన హత్యలు గత ఏడాది కాలంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో 705 నమోదయ్యాయంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. తెలుగు గడ్డపై రోజుకో చోట నమోదవుతున్న ఈ తరహా దారుణహత్యలు, అక్రమ సంబంధాల నేపథ్యంలో జరుగుతున్న ఘోరాలు సమాజానికి ఒక హెచ్చరికను పంపిస్తున్నాయి. గతంలో భార్యాభర్తల మధ్య గొడవలు వస్తే.. పెద్దలు కూర్చుని పరిష్కరించేవారు. దంపతులు కూడా పెద్దలు చెప్తే విని.. ఓర్పు, సహనంతో వ్యవహరించేవారు. కానీ, ఇటీవలికాలంలో ఓర్పు, సహనం తగ్గి 'ఈగో' మరింత పెరగడం.. భాగస్వామితో గొడవైనప్పుడు సోషల్ మీడియా ద్వారానో, ఇంటి చుట్టుపక్కలో పరిచయమైన పరాయి వ్యక్తుల సాన్నిహిత్యానికి ఆకర్షితులు కావడం పెరుగుతోంది. ఆ తాత్కాలిక వ్యామోహాలు చివరకు హత్యలకు సైతం దారితీస్తున్నాయి. గడిచిన ఐదేళ్ల కాలంలో (2021 నుంచి 2025 నడుమ) ఈ తరహాలో 2,725 హత్యలు జరిగాయని గణాంకాలు చెబుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో నమోదైన మొత్తం హత్య కేసుల్లో 20 నుంచి 25? మేర ఈ తరహావే ఉంటున్నాయి. టీవీలు, ఓటీటీలు, సోషల్ మీడియా.. ఇవేవీ లేని కాలంలో భార్యాభర్తల మధ్యే కాదు, కుటుంబంలో అందరి మధ్య అనుబంధాలు, ఆత్మీయతలు ఉండేవి! ఇంటి హాల్లోకి టీవీలు, వాటికి కేబుల్ కనెక్షన్లు వచ్చాక.. ఒకరితో మరొకరు మాట్లాడుకోవడం తగ్గింది. ఆ టీవీలతోపాటు ఫోన్లు సైతం బెడ్‌రూమ్‌లోకీ చొచ్చుకొచ్చాక.. జీవితాల్లోకి సోషల్ మీడియా భూతం ప్రవేశించాక.. ఎవరి లోకం వారిదే అన్నట్టుగా తయారైంది. భార్యాభర్తలు ఒకే మంచం మీద ఉన్నా.. ఇద్దరూ తమ ఫోన్లలో మునిగిపోతున్నారు. మనసు విప్పి మాట్లాడుకునే సమయం లేకపోవడం వల్ల బయటి వ్యక్తుల 'హాయ్'లు, 'గుడ్ మార్నింగ్'లు ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. సోషల్ మీడియాలో వచ్చే లైక్‌లు, కామెంట్‌లు నిజమైన ప్రేమ అని భ్రమపడుతున్నారు. ఆ మాయలో పడి నూరేళ్ల బంధాన్ని కాలరాస్తున్నారు. 60 శాతం వివాహేతర సంబంధాలకు కారణం స్మార్ట్‌ఫోన్లు, సోషల్ మీడియానే అని తేలుతోంది! సినిమాలు, వెబ్ సిరీ?సలలో విచ్చలవిడి లైంగిక సంబంధాలను ఒక గొప్ప జీవనశైలిగా చూపడం, నేరం చేసి ఎలా తప్పించుకోవాలో విశదీకరించడం బలహీన మనస్తత్వం గలవారిని ప్రభావితం చేస్తోంది. హత్యలను గ్లామరైజ్ చేయడం వల్ల.. తప్పు చేసినా దొరకకుండా ఉండొచ్చనే భ్రమలో చాలా మంది నేరాలకు పాల్పడుతున్నారు. జీవిత భాగస్వామి నచ్చకపోతే.. వేరొకరితో బంధమే కావాలని బలంగా అనిపిస్తే.. విడాకులు తీసుకోవచ్చు. ఒకప్పుడు విడాకులు తీసుకున్నవారిని చిన్నచూపు చూసేవారుగానీ.. ఇటీవలికాలంలో అది అసలు పెద్ద విషయమే కాదన్నట్టుగా పరిస్థితి మారింది. అయినా, ఆ ప్రత్యామ్నాయాన్ని చాలా మంది ఎంచుకోవట్లేదు. వెబ్‌సిరీ?సల్లోనో, సినిమాల్లోనో, యూట్యూబ్‌లోనో చూసి హత్యలకు పాల్పడుతున్నారు. అద్భుతమైన టెక్నాలజీ అందుబాటులో ఉన్న ఈ రోజుల్లో హత్య చేసి తప్పించుకోవడం దాదాపు అసాధ్యమనే విషయం కూడా వారికి అర్థం కానంత మత్తులో కూరుకుపోవడమే ఈ హత్యలకు కారణం. గతంలో ఈ తరహా హత్యలు క్షణికావేశంలో జరిగేవి. కానీ, ఇప్పుడు రోజుల తరబడి ప్రణాళికలు రచించి.. సుపారీ సైతం ఇచ్చి కిరాయి హంతకులతో చంపిస్తున్న ఘటనలు 40? పెరిగాయి! గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే.. పట్టణ ప్రాంతాల్లో ఈ తరహా నేరాలు ఎక్కువగా నమోదవుతున్నాయి. హత్యలే కాదు.. తమ వివాహేతర సంబంధం గురించి జీవితభాగస్వామికి/ ఇతరులకు తెలిసిపోయిందన్న అనుమానంతో/అవమానంతో, భాగస్వామి చేతిలో మోసపోయామన్న బాధతో ఆత్మహత్య చేసుకుంటున్నవారూ ఉన్నారు. గతంతో పోలిస్తే ఈ తరహా ఆత్మహత్యలు 18? దాకా పెరిగాయని గణాంకాలు చెబుతున్నాయి. భార్యాభర్తల్లో ఎవరో ఒకరు వేసే తప్పటడుగు.. వారి పిల్లల పాలిట శాపంగా మారుతోంది. వివాహేతర సంబందాల వల్ల ఎక్కువగా నష్టపోతోంది అమాయకమైన పిల్లలే. గత ఐదేళ్లలో ఈ తరహా హత్యల వల్ల దాదాపు 2500 మందికి పిల్లలు అనాథలయ్యారని గణాంకాలు చెబుతున్నాయి.

# ఏపీకి పెట్టుబడుల వెల్లువ

అమరావతి, (భారతశక్తి)జనవరి 23:

ప్రపంచ పెట్టుబడుల సదస్సులో ఏపీ సత్తా చాటుతోంది. పెద్ద ఎత్తున పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షిస్తోంది. సీఎం చంద్రబాబు నేతృత్వంలో ప్రత్యేక బృందం ప్రపంచ పెట్టుబడుల




సదస్సుకు హాజరైంది. మంత్రి నారా లోకేష్ సైతం ఈ బృందంలో ఉన్నారు. అయితే మన దేశం నుంచి పది రాష్ట్రాలు పెవిలియన్లు ఏర్పాటు చేశాయి. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలు పోటీపడ్డాయి. కానీ అందులో ఏపీ ముందు వరుసలో నిలవడం విశేషం. చంద్రబాబు నేతృత్వంలో దావోస్ పర్యటన ఏపీ పారిశ్రామిక చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం అని టాక్ నడుస్తోంది. ముఖ్యంగా ఆర్ఎంజెడ్ గ్రూపు లక్ష కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చింది. అయితే లక్ష కోట్లు అనేది సంఖ్యా మాత్రమే కాదు. లక్షలాదిమంది యువత కలలను సాకారం చేసే ఒక భరోసా. విశాఖను డిజిటల్ రాజధానిగా, రాయలసీమను లాజిస్టిక్స్ హబ్ గా మార్చబోతున్న ఈ ప్రాజెక్టులు.. రాష్ట్ర జిడిపి ని పరుగులు పెట్టిస్తాయి అనడంలో ఎంత మాత్రం సందేహం లేదు. దేశంలో ఏపీని అగ్రగామిగా, పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెట్టనున్నాయి. ప్రముఖ రియల్ ఎస్టేట్ దిగ్గజంగా ఆర్ఎంజెడ్ ఉంది. ఏపీలో దాదాపు లక్ష కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఈ ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే దేశంలో లక్షమందికి ఉద్యోగాలు అందించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వంతో ఆర్ఎం జెడ్ ఒప్పందాలు కూడా చేసుకుంది. రాబోయే ఐదు,ఆరు సంవత్సరాల్లో మూడు ప్రధాన రంగాల్లో ఈ పెట్టుబడులు రానున్నాయి. విశాఖపట్నంలో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ హబ్ గా, డేటా సెంటర్ క్లస్టర్ గా మార్చేందుకు.. రాయలసీమలో ఇండస్ట్రియల్,, లాజిస్టిక్స్ పార్కు ఏర్పాటుకు ఆర్ ఎం జెడ్ ముందుకు రావడం విశేషం.

విశాఖలోని కాపులుప్పాడ ఐటీ పార్కులు 50 ఎకరాల విస్తీర్ణంలో.. పది మిలియన్ చదరపు అడుగుల భారీ జిసిసి పార్కును ఆర్ఎంజెడ్ అభివృద్ధి చేయనుంది. ఇది అంతర్జాతీయ కార్పొరేట్ సంస్థలను ఆకర్షించడమే కాకుండా.. ఉత్తరాంధ్రలో ఐటి ఎకో సిస్టంను సమూలంగా మార్చి వేయనుంది. భవిష్యత్తు తరాల కోసం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సేవలు అందించేందుకు గాను.. విశాఖ పరిసరాల్లో 1 గిగావాట్ సామర్థ్యంతో భారీ హైపర్ స్కేల్ డేటా సెంటర్ క్లస్టర్ను ఏర్పాటు చేయనున్నారు. 500 నుంచి 700 ఎకరాల్లో విస్తరించే ఈ ప్రాజెక్టు గ్రీన్ ఎనర్జీ ఆధారంగా పనిచేయనుంది.

మరోవైపు రాయలసీమలో ఇండస్ట్రియల్ లాజిస్టిక్స్ పార్కు ఏర్పాటు చేసేందుకు కూడా ఆర్ఎం జెడ్ ముందుకు వచ్చింది. టేకులపల్లి వద్ద వెయ్యి ఎకరాల్లో భారీ ఇండస్ట్రియల్ అండ్ లాజిస్టిక్స్ పార్కు ఏర్పాటు కానుంది. దీనివల్ల తయారీ, రవాణా రంగాల్లో వేల సంఖ్యలో యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

-మరోవైపు మూడో రోజు ప్రపంచ ప్రఖ్యాత పారిశ్రామిక దిగ్గజాలతో సమావేశం అవుతూ వస్తున్నారు చంద్రబాబు. దావోస్ లోని ఏపీ లాంజ్ లో చంద్రబాబుతో ఆర్సెలర్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్, సీఈఓ ఆదిత్య మిట్టల్ సమావేశం అయ్యారు. మంత్రులు నారా లోకేష్ తో పాటు టీజీ భరత్ కూడా పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లాలో ఆర్సెలర్ మిట్టల్ భారీ ఉక్కు కర్మాగార పురోగతిపై చర్చించారు. తొలి దశలో దాదాపు 60 వేల కోట్ల రూపాయలతో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చారు. వివిధ దశల్లో ఉన్న అనుమతులు, భూ సేకరణ వంటి వాటిపై చర్చించారు. ఫిబ్రవరి 15 తేదీలోగా అన్ని అనుమతులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

× ప్రముఖ హాస్పిటాలిటీ సంస్థ తమారా లీజర్ సీఈవో సృష్టి సిబులాల్ తో కూడా చంద్రబాబు సమావేశమయ్యారు. పర్యాటక రంగ ప్రాజెక్టులకు సంబంధించి చర్చించారు. ప్రధానంగా పోలవరం నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలోనూ.. కోనసీమ, గండికోట,, అరకు, లంబసింగి వంటి ప్రాంతాల్లో పర్యాటక ప్రాజెక్టుల ఏర్పాటుకు చర్చించారు. దీనిపై తమారా లీజర్ సమస్త సానుకూలంగా స్పందించింది. ఎకో టూరిజం ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆసక్తిగా ఉన్నామని చెప్పింది.


మరోవైపు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలోనూ పెట్టుబడులు పెట్టేందుకు కాలిబో ఏఐ అకాడమీ, వట్టికూటి ఫౌండేషన్ ముందుకు వచ్చింది. విశ్వవిద్యాలయాల స్థాయిలో ప్రత్యేక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సులు అందించేందుకు కూడా సీఎం ప్రతిపాదించారు. విశాఖపట్నంలోని మధురవాడ ఐటి సెజ్ లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని కాలిబో సంస్థను చంద్రబాబు ఆహ్వానించారు. మొత్తానికి అయితే ప్రపంచ పెట్టుబడుల సదస్సులో తన హవా చాటుతోంది ఆంధ్రప్రదేశ్.

# వేటుకు వేళాయెరా...

విజయవాడ,(భారతశక్తి)జనవరి 23:

ఏపీ అసెంబ్లీలో ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హాజరుపై స్పీకర్, డిప్యూటీ స్పీకర్లు అనుసరిస్తున్న వ్యూహం రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులకు కారణం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. సభకు హాజరుకాకుండా ప్రజాధనాన్ని జీతభత్యాల రూపంలో తీసుకోవడం నైతికంగా తప్పని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే నో వర్క్ – నో పే అనే నినాదాన్ని స్పీకర్ గట్టిగా వినిపిస్తున్నారు. సభకు రాకుండానే హాజరు పట్టికలో సంతకాలు చేసినట్లు వస్తున్న ఆరోపణలపై ఎథిక్స్ కమిటీ విచారణ జరుపుతుండటం చూస్తుంటే, వైసీపీ ఎమ్మెల్యేలను ఇరుకున పెట్టడానికి ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ఉన్నట్లు కనిపిస్తోంది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం.. ఒక సభ్యుడు వరుసగా 60 పని దినాల పాటు సభాపతి అనుమతి లేకుండా సమావేశాలకు గైర్హాజరైతే, ఆ స్థానాన్ని ఖాళీగా ప్రకటించే అధికారం స్పీకర్‌కు ఉంటుంది. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు పదేపదే ఈ '60 రోజుల నిబంధన'ను గుర్తు చేయడం వెనుక వ్యూహాత్మక ఆలోచన కనిపిస్తోంది. వచ్చే అసెంబ్లీ సమావేశాల నాటికి ఈ గడువు ముగిసే ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడం ద్వారా, ప్రతిపక్షానికి కోలుకోలేని దెబ్బ తీయాలని కూటమి ప్రభుత్వం భావిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. సాధారణంగా ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తే ప్రజల్లో సానుభూతి వచ్చే అవకాశం ఉంటుంది. అయితే, ఇక్కడ ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగం, రాజ్యాంగ ఉల్లంఘన అనే రెండు అంశాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తోంది. సభకు రాకుండా జీతాలు తీసుకోవడం ప్రజలను మోసం చేయడమేనని, ఓట్లేసిన ప్రజల సమస్యలను సభలో వినిపించకపోవడం రాజ్యాంగ ద్రోహమని ప్రచారం చేయడం ద్వారా ప్రజా వ్యతిరేకత రాకుండా జాగ్రత్త పడుతోంది. ప్రజల్లో ఈ అంశంపై చర్చ మొదలైతే, అనర్హత వేటును ప్రజలే సమర్థిస్తారనేది ప్రభుత్వ అంచనా. ఎథిక్స్ కమిటీ విచారణ ఈ ప్రక్రియలో అత్యంత కీలకంగా మారింది. కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకపోయినా, వారి పేరుతో సంతకాలు ఎలా జరిగాయనే అంశంపై ఫోరెన్సిక్ విచారణకు కూడా వెనుకాడబోమని ప్రభుత్వం సంకేతాలిస్తోంది. ఒకవేళ దొంగ సంతకాలు జరిగినట్లు నిరూపితమైతే, అది కేవలం అనర్హతకే పరిమితం కాకుండా క్రిమినల్ చర్యలకు కూడా దారి తీయవచ్చు. ఇది వైసీపీ ఎమ్మెల్యేలను నైతికంగా ఆత్మరక్షణలో పడేసే అవకాశం ఉంది. వైసీపీ కూడా ఈ పరిణామాలను గమనిస్తూనే ఉంది. ప్రభుత్వం వేటు వేసే వరకు వేచి చూడటం కంటే, వ్యూహాత్మకంగా రాజీనామాలు చేసి మళ్ళీ ప్రజా క్షేత్రంలోకి వెళ్లడం మేలని ఆ పార్టీలోని కొందరు నేతలు భావిస్తున్నారు. అయితే, అనర్హత వేటు పడితే దాన్ని కోర్టుల్లో సవాలు చేసే వెసులుబాటు ఉంటుంది కానీ, ప్రజల దృష్టిలో మాత్రం ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది. అందుకే ప్రభుత్వం చాలా తెలివిగా రాజ్యాంగబద్ధత అనే అస్త్రాన్ని ప్రయోగిస్తోంది. వచ్చే అసెంబ్లీ సమావేశాలు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక కీలక మలుపు కానున్నాయి. స్పీకర్ కార్యాలయం నుండి వెలువడే నిర్ణయాలు రాష్ట్రంలో కొన్ని నియోజకవర్గాలకు ఉపఎన్నికలను అనివార్యం చేసేలా కనిపిస్తున్నాయి. ప్రజా సమస్యలపై పోరాడటానికి సభను వేదికగా చేసుకోని పక్షంలో, రాజ్యాంగం కల్పించిన అధికారాలను ఉపయోగించి గట్టి నిర్ణయాలు తీసుకోవడానికి ప్రభుత్వం ఏమాత్రం వెనకాడబోమని స్పష్టం చేస్తోంది.

# పవన్‌లో రెండో కోణం



విజయవాడ, (భారతశక్తి)జనవరి 23:

తనను నమ్ముకున్న వారి కోసం పవన్ కళ్యాణ్‌ఎంత దాకైనా ముందుకు వెళ్తారు. అధికారంలో ఉన్నా.. లేకపోయినా.. ఆయన తీరు ఒకేలా ఉంటుంది. అయితే తాజాగా ఆయన పార్టీ కోసం పని చేసే వారిని గుర్తు పెట్టుకొని మరి కలుస్తున్నారు. డిప్యూటీ సీఎం గానే సాదాసీదాగా వెళ్తూ కలుస్తున్నారు. మొన్నటికి మొన్న ఇప్పటం గ్రామంలో సరస్వతమ్మను కలిశారు. ఇప్పుడు తాజాగా కృష్ణాజిల్లాలోని కృత్తివెన్ను గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త చందు వీర వెంకట వసంత రాయులు కుటుంబాన్ని కలిశారు. వారి కష్టాలను తెలుసుకున్నారు. వారికి కొంత మొత్తంలో ఆర్థిక సాయం చేయడమే కాకుండా.. ప్రభుత్వం తరఫున కూడా భరోసా కల్పించారు. పవన్ చర్యలు ఇప్పుడు ఆకట్టుకుంటున్నాయి. సొంత పార్టీ శ్రేణులు గుర్తించుకుంటున్నాయి. జనసేన ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ ప్లీనరీ నిర్వహించుకునేందుకు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డు తగిలింది. వారికి సరైన వేదిక కూడా దొరకనివ్వలేదు. ఈ క్రమంలో ఇప్పటం గ్రామస్తులు ముందుకు వచ్చి ప్లీనరీ నిర్వహణకు అవసరమైన భూమిని అందించారు. అక్కడ ప్లీనరీ సక్సెస్ అయ్యింది. దానిని మనసులో పెట్టుకొని రోడ్డు విస్తరణ పేరుతో ఇప్పటం గ్రామస్తులను అప్పటి వైసిపి ప్రభుత్వం ఇబ్బంది పెట్టింది. ఆ సమయంలో గ్రామస్తులను పరామర్శించారు పవన్. ఈ క్రమంలో గ్రామానికి చెందిన సరస్వతమ్మ అధికారంలోకి వస్తే పవన్ కళ్యాణ్ ను కలవాలని కోరింది. ఆమె కోరిక మేరకు ఇటీవల పవన్ కళ్యాణ్ ఆ గ్రామానికి వెళ్లారు. సరస్వతమ్మను కలిశారు. తాజాగా కృతివెన్ను గ్రామానికి వెళ్లారు పవన్ కళ్యాణ్. చందు వీర వెంకట వసంత రాజులు అనే వ్యక్తి జనసేన లో చాలా యాక్టివ్ గా ఉండేవారు. జనసేన అధికారంలోకి రావాలని పూజలు కూడా చేసేవారు. అప్పట్లో ఫేమస్ అయ్యారు కూడా. అయితే ఇటీవల ఆయన రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. జనసేన సభ్యత్వం ఉండడంతో బీమాకు సంబంధించిన పరిహారం దక్కింది. అయితే ఆయనలో అభ్యుదయ భావాలు అధికం. ఆయన చనిపోయినప్పటికీ కుటుంబ సభ్యులు అవయవ దానానికి ముందుకు వచ్చారు. రాయులు ఆరుగురికి అవయవ దానం చేశారు. ఈ విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ తానే స్వయంగా ఆ కుటుంబాన్ని పరామర్శిస్తానని చెప్పారు. తన పర్యటనను గోప్యంగా ఉంచారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వం తరఫున సాయం కూడా చేశారు. ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇస్తానని కూడా హామీ ఇచ్చారు. అయితే గోప్యంగా ఉంచినా వేలాదిమంది అభిమానులు తరలివచ్చారు. అయితే పవన్ చర్యలు సామాన్యులను సైతం ఆకట్టుకుంటున్నాయి.

# స్టీల్ ప్లాంట్ ఫ్యూచర్ పై మేఘాలు

విశాఖపట్టణం, (భారతశక్తి)జనవరి 23:

విశాఖపట్నంలో ఉన్న ఉక్కు కర్మాగారం భవిష్యత్తుపై మరోసారి అనిశ్చితి మేఘాలు కమ్ముకున్నాయి. కర్మాగారం ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బంది పడుతున్న సమయంలో యాజమాన్యం మూడోసారి స్వచ్ఛంద పదవీ విరమణ పథకాన్ని ప్రకటించడం కార్మికుల్లో భయాందోళనలను పెంచింది. గతంలో రెండు విడతలుగా అమలు చేసిన ఈ పథకం వల్ల అనుభవం ఉన్న అనేక మంది ఉద్యోగులు సంస్థను వీడాల్సి వచ్చింది. ఇప్పుడు మరో విడతలో వందల సంఖ్యలో ఉద్యోగులను తగ్గించాలన్న యోచనతో ముందుకు రావడం కార్మిక వర్గాల్లో ఆగ్రహానికి కారణమవుతోంది. ఈ ఉక్కు కర్మాగారాన్ని నిర్వహిస్తున్న రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ శాశ్వత ఉద్యోగుల సంఖ్యను క్రమంగా తగ్గిస్తూ వ్యయాన్ని నియంత్రించాలనే దిశగా అడుగులు వేస్తున్నట్టు సమాచారం. అయితే ఇది కేవలం ఖర్చు తగ్గింపు చర్య కాదని, క్రమంగా ప్రైవేటీకరణకు దారితీసే వ్యూహమనే అనుమానాలు బలపడుతున్నాయి. ఉద్యోగ భద్రతపై నమ్మకం కోల్పోతున్న కార్మికులు తప్పనిసరి పరిస్థితుల్లో ఈ పథకాన్ని అంగీకరిస్తున్నారని కార్మిక సంఘాలు చెబుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఉక్కు కర్మాగారాన్ని ఆదుకోవడానికి భారీ పునరుజ్జీవ ప్యాకేజీ ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆ ప్రభావం పెద్దగా కనిపించడం లేదు. ముడి సరుకు కొరత, నిధుల లేమి కారణంగా ఉత్పత్తి స్థాయి తగ్గిపోయింది. దీనివల్ల ఉద్యోగులకు వేతనాలు సకాలంలో అందకపోవడం, పండుగల సమయంలో కూడా ప్రోత్సాహకాలు లేకపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. భవిష్యత్తుపై నమ్మకం లేక యువ అధికారులు కూడా సంస్థను విడిచిపెట్టాలని భావించడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ఇటీవల కర్మాగారంలోని అనేక విభాగాలను ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు టెండర్లు పిలిచినట్లు వార్తలు రావడం కలకలం రేపింది. కీలక విభాగాలు కూడా ఈ జాబితాలో ఉండటంతో భద్రత, నిర్వహణపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు ప్రైవేటీకరణ లేదని హామీలు ఇస్తూనే మరోవైపు ఇలాంటి చర్యలు తీసుకోవడం గందరగోళానికి దారి తీస్తోంది. కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపుతో కొన్ని విభాగాల్లో ప్రమాదాలు పెరిగాయని విమర్శలు వినిపిస్తున్నాయి. తెలుగు ప్రజల ఆత్మగౌరవంతో ముడిపడి ఉన్న విశాఖ ఉక్కు ను కాపాడాలనే డిమాండ్ మరింత బలపడుతోంది. కొందరు నిపుణులు సెయిల్లో విలీనం చేయడం ద్వారా సంస్థను నిలబెట్టవచ్చని సూచిస్తున్నా, ఇప్పటివరకు స్పష్టమైన నిర్ణయం రాలేదు. అనుభవజ్ఞులైన ఉద్యోగులను వదులుకోవడం వల్ల దీర్ఘకాలంలో ఉత్పత్తి, నాణ్యతపై ప్రతికూల ప్రభావం పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేస్తేనే ఈ కర్మాగారం భవిష్యత్తు భద్రమవుతుందన్న అభిప్రాయం విస్తృతంగా వ్యక్తమవుతోంది.

# మిర్చి మాములుగా లేదుగా ఎర్రబంగారమేనా...

గుంటూరు (భారతశక్తి)జనవరి 23:

గుంటూరు మార్కెట్‌కు మొత్తం 61,000 బస్తాల కొత్త మిర్చి చేరింది. ఇందులో నాన్-ఏసీ 40,000 నుంచి 45,000 బస్తాలు, ఏసీ 15,000 నుంచి 16,000 బస్తాలు వచ్చినట్లు తెలుస్తోంది. మార్కెట్‌కు వచ్చిన సరుకులో, ముఖ్యంగా ఏసీ శాంపిల్స్‌లో తేజా రకాలు అధికంగా కనిపించాయి, ఇది ఆ రకాల ధరలపై ప్రభావం చూపింది.

రకాల వారీగా మిర్చి ధరల వివరాలు:

తేజా రకాలు: తేజా, షార్కు తేజా, రోమి 26 వంటి తేజా సెగ్మెంట్ రకాల ధరలలో గురువారం కాస్త స్లో అయినట్లు కనిపించింది. భారీగా సరుకు రావడం వల్ల ఈ రకాలపై ఒత్తిడి పడింది. కొత్త తేజా రకాలు గరిష్టంగా రూ. 19,000 పలికాయి. ఏసీ తేజా రకాలు రూ. 18,500 నుంచి రూ. 19,000 లోపు అమ్ముడయ్యాయి. షార్కు తేజా, రోమి రకాలు రూ.17,000 లోపే పలికాయి.

కర్నూల్ డీడీ, నాటు, సీడ్ రకాలు: తేజా రకాల మినహా, ఇతర రకాల మార్కెట్ స్థిరంగా, డిమాండ్‌తో కొనసాగింది. కర్నూల్ డీడీ 341 రకం గరిష్టంగా రూ. 25,000 పలికింది, కనిష్టంగా రూ16,000 క్వింటా అమ్ముడయ్యాయి. మధ్యస్థ రకాలకు రూ.16,000 నుండి రూ.20,000 వరకు ధరలు నమోదయ్యాయి. సీడ్ రకాలకు డిమాండ్ తగ్గకుండా, మార్కెట్ బాగానే ఉంది. నెంబర్ ఫైవ్ కొత్త మిర్చి రకాలు రూ.16,000 నుంచి రూ. 23,000 వరకు, నాణ్యతను బట్టి రూ.23,500 నుండి రూ.24,000 వరకు పలికాయి.

బ్యాడిగి రకాలు: 355 బ్యాడిగి కొత్త రకాలు రూ.16,000 నుంచి రూ.22,000 వరకు అమ్ముడయ్యాయి. సింజెంటా బ్యాడిగి కొత్త మిర్చి రకాలు రూ.15,000 నుంచి రూ.21,000 వరకు పలికాయి.

ఇతర ప్రధాన రకాలు: 2043 ఈ రకం మార్కెట్ బాగానే ఉంది. నాణ్యత ఉన్న మిర్చి లభ్యత తక్కువగా ఉండటంతో, మంచి నాణ్యతకు రూ.30,000 పైన, ఏసీ రకాలకు రూ.35,000 వరకు



ధరలు నమోదయ్యాయి. సాధారణ క్వాలిటీ రూ.30,000 నుంచి రూ.32,000 వరకు పలికింది.

బంగారం: కొత్త మిర్చి రకాలు రూ.15,000 నుంచి రూ.20,000 వరకు అమ్ముడయ్యాయి. ఏసీ రకాలు రూ.19,500 నుంచి రూ20,000 వరకు పలికాయి.

బుల్లెట్: ఈ రకం కూడా బంగారం రకం వలె రూ.15,000 నుంచి రూ.20,000 వరకు పలికింది. ఏసీ రకాలు రూ.19,500 నుంచి రూ.20,000 వరకు అమ్ముడయ్యాయి.

273 కుబేరా: నాణ్యతను బట్టి రూ.20,000 నుంచి రూ.21,000 వరకు, ఒరిజినల్ నాణ్యత రూ.22,000 వరకు పలికింది. ఏసీ రకాలు రూ.20,000 నుంచి రూ.21,000 వరకు పలికాయి.

నాటు రకాలు: రూ.21,000 నుంచి రూ.22,000 వరకు అమ్ముడయ్యాయి. 334 రకం కూడా నాణ్యతను బట్టి రూ.22,000 వరకు పలికింది.

ఆర్మూర్: ఈ రకం రూ.17,000 నుండి రూ.17,500 వరకు అమ్ముడై, అమ్మకాలు బాగానే ఉన్నాయి. కొత్తవి రూ.17,500 వరకు పలికాయి, బుధవారం రూ.18,000 కూడా జరిగింది. ఏసీ రకాలు రూ.16,500 నుంచి రూ.17,500 వరకు పలికాయి.

క్లాసిక్: ఈ రకం రూ.17,000 పరిధిలో మార్కెట్ నడుస్తోంది.

108 వన్: కొత్తవి రూ.15,000 నుంచి రూ.16,000 నుంచి ప్రారంభమై, నాణ్యతను బట్టి రూ.23,000 వరకు, గరిష్టంగా రూ.23,500 వరకు పలికాయి.

నాందేడ్ సీడ్ రకాలు: రూ.15,000 నుంచి రూ.16,000 పరిధిలో ఉన్నాయి.

ఎల్లో మిర్చి:నాణ్యమైన డీలక్స్ రకాలు రూ.48,000 నుంచి రూ.49,000 వరకు అద్భుతంగా అమ్ముడయ్యాయి.

తాలు రకాలు: కొత్త తాలు, డీడీ తాలు, 341 తాలు, నెంబర్ ఫైవ్ తాలు వంటి రంగు తాలు రూ.15,000 వరకు పలికాయి. మెత్త తాలు రూ.10,000 నుంచి రూ.11,000 వరకు, మంచి రంగు తాలు రూ.13,000 నుండి రూ.15,000 వరకు పలికాయి. తేజా తాలు రంగు తాలు రూ.12,500 పరిధిలో అమ్ముడయ్యాయి. 334 తాలు రూ.10,000 పైన మంచి ధరలు పలికాయి. మొత్తం మీద, గుంటూరు మార్కెట్‌కు భారీగా సరుకు రావడంతో, ముఖ్యంగా తేజా రకాలపై కొంత ఒత్తిడి పెరిగి ధరలు మందగించాయి. అయితే, నాణ్యతను బట్టి ఇతర సీడ్, బ్యాడిగి, నాటు రకాలు స్థిరంగా మంచి ధరలు పలికాయి. మార్కెట్ నాణ్యతపై ఆధారపడి నడుస్తుందని అర్థమువుతుంది.అనేక మిర్చి వెరైటీలు ఇప్పటికే క్వింటాలుకు రూ.25,000 మార్కును దాటాయి. మిర్చి ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలు సాగు విస్తీర్ణం గణనీయంగా పడిపోవడం. నల్లి, ఇతర తెగుళ్ల కారణంగా వేసిన పంట దిగుబడి కూడా ఆశాజనకంగా లేకపోవడమే. కొత్త పంట మార్కెట్‌లోకి వస్తున్నప్పటికీ, ధరలు నిరంతరం పెరుగుతున్నాయి, ఇది ప్రస్తుత ధోరణి కొనసాగుతుందని సూచిస్తుంది. చాలా వెరైటీలకు తదుపరి లక్ష్యం రూ.30,000 గా ఉంది. ఇప్పటికే పసుపు మిర్చి క్వింటాలుకు రూ.44,000 చేరుకుంది, ఇది రూ.70,000 కు వెళ్లినా ఆశ్చర్యపోనవసరం లేదని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అయితే ఇది తక్కువ మంది రైతులు మాత్రమే సాగుచేస్తున్నారు. కోల్డ్ స్టోరేజీలలోని స్టాక్ సుమారు 20 రోజులలో ఖాళీ అయిపోయే అవకాశం ఉంది. వ్యాపారస్తులు సరుకు కోసం తీవ్రంగా పోటీపడుతున్నారు. రైతులు మంచి ధర వస్తుందని ఆశించి కోల్డ్ స్టోరేజీల నుంచి సరుకును బయటకు తీయడం లేదు. గత వారం రోజులుగా, అన్ని రకాల మిర్చి ధరలు ప్రతిరోజూ పెరుగుతూనే ఉన్నాయి. కోల్డ్ స్టోరేజీల నుంచి సరుకు బయటకు రావాలంటే ధరలు మరింత పెంచడం తప్ప వేరే మార్గం లేదు. మంచి క్వాలిటీ సరుకు అంతా కోల్డ్ స్టోరేజీలలోనే ఉంది. కొత్తగా వచ్చే పంట మొదటి కోతలు కాబట్టి, అంత నాణ్యత ఉండదు. రాబోయే రోజుల్లో చైనాకు ఎగుమతులు మరింత పెరిగే అవకాశం ఉంది, వ్యాపారస్తులు సుపీరియర్, డీలక్స్ క్వాలిటీల కోసం పోటీపడుతున్నారు. దీంతో ధర పెరిగే అవకాశాలే ఎక్కువ ఉన్నాయన్నది నిపుణులు అంచనా.

# పాదయాత్ర 2.0 పైనే ఆశలు

కడప, గుంటూరు,(భారతశక్తి)జనవరి 23:

ఏపీలో ఎన్నికలకు ఇంకా మూడున్నరేళ్ల టైమ్ ఉంది. కానీ రాబోయే ఎన్నికలపై ఇప్పటి నుంచే చర్చ జరుగుతోంది. కూటమి లాంగ్ లీవ్ అని చంద్రబాబు, పవన్ అంటున్నారు. ఆ ముగ్గురిది ఫెవికోల్ బంధమని వైసీపీ కూడా చెప్తోంది. ఫ్యాన్ పార్టీ మాత్రం అధినేత మీదే భరోసా పెట్టి ముందుకెళ్తోంది. జగన్ పాదయాత్ర చేస్తారు..తిరిగి అధికారంలోకి వస్తామంటూ ధీమాగా ఉన్నారు వైసీపీ లీడర్లు.



ఈ సారి జగన్ చేయబోయే పాదయాత్ర నెక్స్ట్ లెవల్‌లో ఉంటుందని అంటున్నారు. ఏపీ మొత్తాన్ని కవర్ చేసేలా..2019కి ముందు చేపట్టిన పాదయాత్రకు మించి రూట్ మ్యాప్ రెడీ చేస్తున్నామని చెప్పుకొస్తున్నారు. జగన్ కూడా ఎన్నికలకు ఏడాదిన్నర ముందు పాదయాత్ర చేస్తానని..ఎన్నికల వరకు జనంలోని ఉంటానని ప్రకటించేశారు.ఎలక్షన్స్‌కు ముందు చేయబోయే పాదయాత్రపై జగన్ ఇప్పుడెందుకు ప్రకటన చేసినట్లు అన్న చర్చ జరుగుతోంది. మళ్లీ వైసీపీనే పవర్‌లోకి వస్తుందని..క్యాడర్, లీడర్లకు ధైర్యం నూరిపోస్తున్న అధినేత..కావాలనే పాదయాత్రపై హింట్ ఇచ్చినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. సేమ్‌టైమ్ అటు క్రెడిట్ వార్‌లోనూ ఓ అడుగు ముందుండే ప్రయత్నం చేస్తున్నారు జగన్. విశాఖ గూగుల్ డేటా సెంటర్ నుంచి లేటెస్ట్‌గా భూసర్వే దాకా అంతా తానే చేశానని..కానీ సీఎం చంద్రబాబు క్రెడిట్ చోరీ చేస్తున్నారంటూ చెప్పుకుంటూ వస్తున్నారు.పాదయాత్రలకు తెలుగు స్టేట్స్ పెట్టింది పేరు. పాదయాత్రలు చేసి ఎంతో మంది అధికారంలోకి వచ్చారు. 2003లో అప్పటి ఉమ్మడి ఏపీ పీసీసీ ప్రెసిడెంట్ హోదాలో వైఎస్సార్ భారీ పాదయాత్ర చేసి..2004లో ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చారు. ఇదిలా ఉంటే పాదయాత్ర సెంటిమెంట్ తెలుగు నాట పవర్ ఫుల్ అని.. ఆ తర్వాత పాదయాత్ర చేసిన నాయకులు నిరూపించారు. 2013 అక్టోబర్‌లో టీడీపీ అధినేత చంద్రబాబు పాదయాత్ర చేసి..2014లో ఏపీలో సీఎం అయ్యారు. ఇక 2017లో నాటి ఏపీ విపక్ష నేత వైఎస్ జగన్ ఏకంగా 3500 కిలోమీటర్లపైన పాదయాత్ర చేపట్టి 2019 ఎన్నికల్లో బంపర్ విక్టరీ కొట్టీ సీఎం అయ్యారు.2023 జనవరిలో యువ నేత లోకేష్ పాదయాత్ర చేపట్టి..కూటమి బంపర్ విక్టరీకి తనవంతు తోడ్పాటు అందించారు. ఇలా రెండు దశాబ్దాలకు పైగా ఏపీ పాలిటిక్స్‌లో పాపులర్ అయిన పాదయాత్రలతో నేతలు కాళ్లు అరిగేలా పవర్‌లోకి వచ్చారు. ఇప్పుడు మళ్ళీ జగన్ వంతు వచ్చింది. లేటెస్ట్‌గా నేతల సమావేశంలో మాట్లాడుతూ మరో ఏడాదిన్నరలో పాదయాత్ర చేపడతానని ప్రకటించారు.పాదయాత్ర 2.ా జగన్‌ను తిరిగి పవర్‌లోకి తెస్తుందా లేదా అన్నదే అతిపెద్ద చర్చ. తెలుగు రాజకీయాల్లో ఒకసారి పాదయాత్ర చేసిన వారు మరోసారి పాదయాత్ర చేపట్టలేదు. రెండోసారి పాదయాత్ర అనేది జగన్‌తోనే మొదలయ్యే అవకాశం ఉంది. వైఎస్సార్ కానీ చంద్రబాబు కానీ ఒకేసారి పాదయాత్ర చేశారు. లోకేష్ కూడా ఆ లోటు తీర్చుకున్నారు. అయితే మొదటిసారి పాదయాత్ర చేస్తే ఆ క్రేజ్, హైప్ ఒక లెవెల్‌లో ఉంటుంది. రాజకీయాల్లోకి కొత్తగా వచ్చిన వారు..అప్పటివరకు అధికారం చేపట్టకుండా ప్రతిపక్షంలో ఉన్నవారు పాదయాత్ర చేస్తే ఆ మ్యాజిక్కే వేరేగా ఉంటుంది.జగన్ విషయానికి వస్తే ఐదేళ్లు పాటు సీఎంగా పనిచేశారు. ఆయన పాలన ఏమిటో ప్రజలు చూశారు. వైసీపీ హయాంలో తీసుకున్న పలు నిర్ణయాలే 2024లో జగన్ ఓటమికి కారణమయ్యాయన్న టాక్ ఉంది. మరి ఈసారి ప్రజల్లోకి వెళ్లి జనాలకు జగన్ ఏం చెప్తారు? జనాలను ఎలా అట్రాక్ట్ చేయబోతున్నారు? వైసీపీ హయాంలో తీసుకున్న నిర్ణయాలపై ప్రజలు ప్రశ్నిస్తే జగన్ ఎలా రియాక్ట్ అవుతారు? అనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది. గతానికి మించి కొత్త హామీలు ఇవ్వాలి. స్పీచ్ దగ్గర నుంచి బాడీ లాంగ్వేజ్ దాకా అన్నీ మార్చేయాలి. తీరా ఎన్ని చేసినా ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై అనుకున్న స్థాయిలో వ్యతిరేకత రాకపోతే మాత్రం జగన్ అంచనాలు తలకిందులు అయ్యే ప్రమాదం ఉంది. ఇలాంటి సవాళ్ల నేపథ్యంలో జగన్ పాదయాత్ర విజయతీరాలకు చేరుస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది.ఒకవేళ జగన్ పాదయాత్ర చేస్తే పొలిటికల్ సినారియో ఎలా ఉంటుందనేది బిగ్ డిబేట్‌గా ఉంది. 2019 ఎన్నికలే ఎజెండాగా ఆయన చేసిన పాదయాత్రకు అప్పట్లో ప్రజల మద్దతు బానే లభించింది. ఇప్పుడు కూడా అలాగే ప్రజల్లోకి వెళ్లి పబ్లిక్ పల్స్ తెలుసుకోవాలనే ఉద్దేశంతో జగన్ ఉండొచ్చు. కానీ జగన్ 2019 ఎన్నికలకు ముందు జగన్ పాదయాత్ర చేసినప్పుడు ఉన్న పరిస్థితులు వేరు. ఇప్పుడున్న పొలిటికల్ సిచ్యువేషన్స్ ఇంకా వేరు. 2014లో జగన్ ఓడిపోయారనే సింపతీ 2019 ఎన్నికల్లో ఆయనకు కలిసి వచ్చింది.పవర్‌లోకి వస్తే నవరత్నాలు ఇస్తామని చెప్పి..రాజన్న రాజ్యం తీసుకొస్తామన్న నమ్మకం కలిగించడంలో అప్పుడు సక్సెస్ అయ్యారు. పైగా ఆ నాటి ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ సెపరేట్‌గా పోటీ చేశాయి. ఓట్లు చీలిపోయి జగన్‌కు కలిసి వచ్చింది. 2024లో కూడా జగన్ ఆ మూడు పార్టీలు కలవకూడదని కోరుకున్నారు. కానీ ఏదైతే జరగొద్దని జగన్ అనుకున్నారో అదే జరిగింది. కూటమిగా ఏర్పడి పోటీ చేసి పవర్‌లోకి వచ్చాయి ఆ మూడు పార్టీలు.రాబోయే ఎన్నికల్లో కూడా ఆ ముగ్గురు కలిసే పోటీ చేస్తామంటున్నారు. ఆ మూడు పార్టీల మాటలు, చేతలు కూడా అదే డైరెక్షన్‌లోనే ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో..2018లో జగన్ చేసిన పాదయాత్రతో పోలిస్తే.. రాబోయే రోజుల్లో చేయబోయే పాదయాత్ర ఎంతవరకు సక్సెస్ అవుతుందనేదే డిస్కషన్ పాయింట్. జగన్ పాదయాత్ర చేస్తే చంద్రబాబు సర్కార్‌పై దుమ్మెత్తిపోయడం తప్ప కొత్తగా చెప్పేదేం లేదంటున్నారు టీడీపీ నేతలు. ఇప్పటికే ప్రజలు వైసీపీ పాలనను చూశారని..జగన్ కొత్తగా చెప్పేదేమి లేదని..ప్రజలు ఆయనను నమ్మే పరిస్థితి కూడా లేదంటున్నారు. ఏది ఏమైనా ఫస్ట్ టైమ్ జగన్ వేసిన బాణం గురి తగిలింది. రెండోసారి కూడా తగిలితే రికార్డు బ్రేక్ అవుతుంది. మరి జగన్ పాదయాత్ర 2.ా ఎంత వరకు సక్సెస్ అవుతుందో చూడాలంటే వేచి చూడాల్సిందే.

# ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్న భారత్

న్యూఢిల్లీ, (భారతశక్తి)జనవరి 23:

డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చి ఏడాదైంది. మొదటిసారి అధ్యక్షుడు అయ్యాక భారత్‌కు మంచి మిత్రుడిగా ఉన్నాడు. మోదీకి అత్యంత సన్నిహితంగా మెదిలాడు. 2.0 పాలన తుగ్లక్ పాలనను తలపిస్తోంది. అమెరికా ప్రయోజనాలకన్నా వ్యక్తిగత ప్రయోజనాలకే ట్రంప్ అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రపంచ దేశాలపై రివర్స్ టారిఫ్‌లు విధించారు. ఇప్పటికీ తన మాట వినని దేశాలపై కక్ష్య సాధింపునకు దిగుతున్నాడు. ట్రంప్ భారత ఉత్పత్తులపై భారీ సుంకాలు విధించి వాణిజ్య ఒత్తిడి తీర్చుకుంటుంటే, మోదీ సైలెంట్‌గా ట్రంప్ కీలెరిగి వాత పెడుతున్నారు. అమెరికా నుంచి దిగుమతి అయ్యే తృణధాన్యాలు, ముఖ్యంగా పప్పు దినుసులపై 30 శాతం సుంకం వేసి రాయితీలు రద్దు చేసింది. ఈ వ్యూహాత్మక చర్య అమెరికా రైతులను వణికిస్తుంది.ట్రంప్ గతంలో రష్యన్ చమురు దిగుమతులు, గ్రీన్ ఎనర్జీ విషయాలతో భారత వస్తువులపై 50 శాతం వరకు సుంకాలు పెంచాడు. భారతదేశం దీనికి ప్రకటనలు చేయకుండా, అక్టోబర్‌లో ఈ నిర్ణయం తీసుకుని నవంబర్ నుంచి అమలు ప్రారంభించింది. ప్రచారం లేకుండా జరిగిన ఈ చర్య అమెరికా పప్పు ఎగుమతులను గణనీయంగా ప్రభావితం చేసింది.అమెరికాలోని నార్త్ డకోటా, మోంటానా రాష్ట్రాల్లో పప్పు దినుసుల సాగు ప్రధానం. ఈ సుంకాల వల్ల భారత మార్కెట్‌లో వాటా తగ్గడంతో స్థానిక రైతులు కష్టాలు అనుభవిస్తున్నారు. సెనేటర్లు కెవిన్ క్రామర్, స్టీవ్ డెయిన్స్ ట్రంప్‌కు లేఖ రాసి, భారతీయులు పప్పులు ఎక్కువగా తినే దేశమని, ఈ సుంకాలు తొలగించాలని మొరపెట్టారు. మూడున్నర నెలల తర్వాత ఈ లేఖతో మాత్రమే విషయం వెలుగులోకి వచ్చింది2019లో కూడా ట్రంప్ సుంకాలకు భారత్ ఇలాంటి సమాధానం ఇచ్చి, అతన్ని మోదీకి లేఖ రాయించింది. ఇప్పుడు అదే భావన పునరావృతం అవుతోంది. ట్రంప్ అరవటలతో ముందుకు వెళ్తుంటే, భారత్ అమలును ఆయుధంగా చేసుకుంది. దేశీయ రైతుల రక్షణకు 'నో కాంప్రమైజ్' విధానం పాటిస్తూ, వాణిజ్య యుద్ధంలో బలమైన స్థానం సంపాదించింది.మోదీ, జైశంకర్, పీయూష్ గోయల్, దోవల్‌లాంటి నాయకులు కలిసి ఈ వ్యూహాన్ని రూపొందించారు. ఒకరు విదేశీ వ్యూహాలు రూపొందించగా, మరొకరు పరిణామాలను అంచనా వేసి అమలు చేశారు. ఈ చర్య అమెరికా మార్కెట్‌పై ఆధారపడకుండా భారత బలాన్ని చూపించింది. నెటిజన్లు ఈ సైలెంట్ రెస్పాన్స్‌ను సంబరాలతో అభినందిస్తున్నారు.

# ట్రక్కును ఢీకొన్న రైలు తప్పిన ప్రాణనష్టం

రాయ్ పూర్ (భారతశక్తి)జనవరి 23:

జార్ఖండ్లోని దేవగఢ్లో త్రుటిలో ఘోర రైలు ప్రమాదం తప్పింది. రైల్వే క్రాసింగ్ దగ్గర వెళ్తున్న ట్రక్కును గోండా-అసన్సోల్ ఎక్స్ప్రెస్ ఢీకొట్టింది. దీంతో లారీ పక్కకు ఒరిగిపోయింది. ప్రమాదం చూసిన స్థానికులు భయంతో వణికిపోయారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ ప్రమాదంతో రైలు ఇంజన్ పూర్తిగా ధ్వంసమయ్యింది.

=========================చీచీచీ

# అమరావతికి చట్టబద్ధత దిశగా అడుగులు..

విజయవాడ, (భారతశక్తి)జనవరి 23:

ఇకపై ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పుకునే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్న భావన రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. అధికారికంగా రాజధానికి చట్టబద్ధత కల్పించే ప్రక్రియ తుదిదశకు చేరుతోందని సమాచారం. ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే దీనికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉందని చెబుతున్నారు. దీంతో అమరావతి రాజధాని అంశంపై కౌంట్‌డౌన్ మొదలైనట్టే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అమరావతి కి చట్టబద్ధత కల్పించే ప్రక్రియ ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. సంబంధిత బిల్లు పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు కేంద్ర మంత్రిత్వశాఖ కసరత్తు చేస్తోంది. ముసాయిదా క్యాబినెట్ నోట్ను కేంద్ర గృహ నిర్మాణ పట్టణాభివృద్ధి, న్యాయ వ్యయ శాఖలతో పాటు, నీతి ఆయోగ్లకు పంపి, అభిప్రాయం కోరింది. న్యాయ శాఖ ఇప్పటికే అభిప్రాయం తెలియజేసిందని సమాచారం. ముసాయిదా నోట్పై త్వరగా అభిప్రాయం తెలియజేయాలని మిగతా శాఖలకూ మంత్రిత్వశాఖ సూచించినట్లు తెలిసింది. కేంద్రమంత్రి వర్గం ఆమోదం తర్వాత, న్యాయశాఖ బిల్లు సిద్ధం చేస్తుంది. మళ్లీ దాన్ని క్యాబినెట్ ఆమోదించాక, పార్లమెంటులో ప్రవేశపెడతారుఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత రావాలంటే ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం లో సవరణలు చేయాల్సి ఉంటుంది. 2014 జూన్ 2 నుంచి పదేళ్ల పాటు హైదరాబాద్ ను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా పేర్కొన్నారు. ఆ గడువు 2024 జూన్ 2తో ముగిసినా, ఇప్పటివరకు ఏపీకి రాజధానిని అధికారికంగా ప్రకటించలేదు. దీంతో ఇప్పుడు కేంద్రం ముందుకు స్పష్టమైన ప్రతిపాదన వెళ్లింది.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అమరావతిని రాజధానిగా గుర్తించాలంటూ కేంద్రానికి ప్రతిపాదనలు పంపించింది. రాజధాని ఎంపికకు అనుసరించిన విధాన ప్రక్రియతో పాటు, అక్కడ జరుగుతున్న నిర్మాణాలు, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలను కూడా ఒక సమగ్ర నివేదిక రూపంలో వివరించింది. అమరావతిని అధికారిక రాజధానిగా ఖరారు చేయాలని కేంద్రాన్ని స్పష్టంగా కోరింది. దీనిపై కేంద్ర హోంశాఖ పూర్తి స్థాయిలో కసరత్తు ప్రారంభించిందని తెలుస్తోంది.ఈ అంశంపై కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ, న్యాయ శాఖ, వ్యవసాయ శాఖతో పాటు నీతి ఆయోగ్ అభిప్రాయాలను కూడా హోంశాఖ సేకరిస్తోందని సమాచారం. అన్ని శాఖల అభిప్రాయాలు వచ్చిన తర్వాత కేంద్ర హోంశాఖ తన తుది ప్రతిపాదనలను కేంద్ర కేబినెట్ ముందు ఉంచనుంది. అక్కడ ఆమోదం లభిస్తే పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టే ప్రక్రియ మొదలవుతుంది.ముందుగా లోక్ సభ లో ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్ట సవరణ బిల్లు ప్రవేశపెడతారు. అక్కడ ఆమోదం పొందిన తర్వాత రాజ్యసభ కు పంపిస్తారు.

# ఇక పెళ్లిళ్లే.. పెళ్లిళ్లు..

హైదరాబాద్, (భారతశక్తి)జనవరి 23:

తెలుగు రాష్ట్రాల్లో జరగాల్సిన అనేక వివాహ వేడుకలు, శుభకార్యాలు, ఫంక్షన్‌లకు మూఢం కారణంగా బ్రేక్ పడింది. అయితే, ఇప్పుడు మళ్లీ శుభగడియలు తరుముకొస్తున్నాయి. దాదాపు మూడు నెలల విరామం తరువాత తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ పెండ్లిళ్ల బాజాలు మోగబోతున్నాయి. నవంబర్ నెల నుంచి మూఢాల కారణంగా శుభ ముహూర్తాలు లేకుండా పోయాయి. శుక్ర మౌఢ్యమి ఈనెల 17న ముగియడంతో తెలుగు రాష్ట్రాల్లో మూడు నెలల తరువాత పెళ్లిళ్లు, రిసెప్షన్లతో కల్యాణ మండపాలు



మళ్లీ కళకళలాడనున్నాయి. మన పంచాగాల ప్రకారం.. ఫిబ్రవరి 19వ తేదీ నుంచి శుభముహూర్తాలు ప్రారంభం అవుతున్నాయి. 19, 20, 21, 24, 25, 26తేదీలు వివాహాలకు అనుకూలంగా ఉన్నాయి. 19, 20, 21 తేదీల్లో గృహ ప్రవేశాలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. ఫిబ్రవరి 21వ తేదీన ఎక్కువ పెళ్లిళ్లు జరగనున్నాయి. ఆ రోజు పంచమి మరీ మంచి ముహూర్తం కావడం, అలాగే వీకెండ్ కావడం కారణంగా భారీ సంఖ్యలో వివాహాలకు ముహూర్తాలను నిర్ణయించుకున్నట్లు పండితులు చెబుతున్నారు. ఫిబ్రవరి నెల తరువాత మార్చి, ఏప్రిల్, మే, జూన్, జులై వరకు అన్నీ మంచి రోజులే ఉన్నాయని పురోహితులు చెబుతున్నారు. మార్చి నెలలో 4, 5, 6, 7, 8, 11, 12, 13, 14, 20, 21, 25, 29 తేదీల్లో మంచి ముహూర్తాలు ఉన్నాయి. అదేవిధంగా ఏప్రిల్ నెలలో 1 నుంచి 8వ తేదీ వరకు.. ఆ తరువాత 10, 11, 12, 21, 25, 26, 28, 29, 30 తేదీల్లో మంచి ముహూర్తాలు ఉన్నాయి. మే నెలలో 1, 3, 5, 6, 7, 8, 9, 10, 12, 13 తేదీల్లో.. జూన్ నెలలో 19, 20, 21, 24, 25, 26, 27, 28 తేదీల్లో, జులై నెలలో 1, 2, 3, 5, 8, 9 తేదీల్లో మంచి ముహూర్తాలు ఉన్నట్లు చెబుతున్నారు. ఫిబ్రవరి నెల నుంచి మార్చి, ఏప్రిల్, మే, జూన్ , జులై నెలల్లో కూడా వరుసగా శుభ ఘడియలు ఉండటంతో పురోహితులు, వెడ్డింగ్ ప్లానర్లు, క్యాటరర్ల డైరీలు పూర్తిగా నిండిపోయాయి. తెలుగు రాష్ట్రాల్లో చాలా చోట్ల ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్ చేసుకున్న పరిస్థితి నెలకొంది.

ఫంక్షన్ హాళ్లు, పురోహితులు, క్యాటరింగ్ సర్వీసుల రేట్లు ఆకాశాన్నంటడంతో వధూవరుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. గత ఏడాదికి ప్రస్తుత ఏడాదికి ధరలు విపరీతంగా పెరిగాయి. పురోహితుల దగ్గర నుంచి క్యాటరింగ్ వాళ్లు, డెకరేషన్స్, పెండ్లి సామాగ్రి, కూరగాయులు, మాంసం ధరలు భారీగా పెరిగాయి. ఇక ప్రధానమైన మ్యారేజ్ ఫంక్షన్ హాల్స్ ధరలు భగ్గుమంటున్నాయి. చిన్నచిన్న ఫంక్షన్ హాళ్లు సైతం లక్షల్లో చెల్లించాల్సిందే.. ఇక పెద్ద ఫంక్షన్ హాల్స్ అయితే.. రూ. 10లక్షల నుంచి రూ. 13లక్షలకు తక్కువకు రానిపరిస్థితి. పెళ్లిళ్లు, గృహప్రవేశాలతో పాటు ఇతర శుభకార్యాలకు ముహుర్తాలు వచ్చేస్తున్నాయి. ఈ క్రమంలో శుభకార్యాలకు సిద్ధమయ్యే పేద, మధ్యతరగతి కుటుంబాలు పెరిగిన ధరలతో ఆందోళన చెందుతున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు: గులాబీ బాస్‌కు నోటీసులు?

హైదరాబాద్, (భారతశక్తి)జనవరి 23:

తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రస్తుతం కీలక మలుపులు తిరుగుతోంది. దర్యాప్తు సంస్థ తన విచారణ పరిధిని విస్తరిస్తుండటంతో, తదుపరి నోటీసులు ఎవరికి అందబోతున్నాయనే అంశం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ముఖ్యంగా బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్ తో పాటు ఆయన కుమార్తె కవితల చుట్టూ ఈ విచారణ తిరిగే అవకాశం ఉందన్న వార్తలు రాజకీయ సెగను పెంచుతున్నాయి. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఇప్పుడు నిర్ణయాత్మక దశకు చేరుకోవడంతో బీఆర్ఎస్ లో గుబులు మొదలైంది. గత ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలు, వ్యాపారవేత్తలు, చివరకు సొంత పార్టీ నేతల ఫోన్లను కూడా అక్రమంగా ట్యాప్ చేశారన్న ఆరోపణలపై సిట్ లోతుగా విచారణ జరుపుతోంది. ఇప్పటికే పలువురు ఉన్నత స్థాయి పోలీస్ అధికారులు జైలులో ఉండగా, రాజకీయ నాయకుల ప్రమేయంపై సిట్ దృష్టి సారించింది. ఇటీవలే బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్ రావును సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపింది. ట్యాపింగ్ వ్యవహారంలో పట్టుబడిన అధికారులతో ఆయనకు ఉన్న సంబంధాలు, ఆ సమయంలో జరిగిన పరిణామాలపై అధికారులు ఆరా తీసినట్లు సమాచారం. హరీశ్ రావు విచారణ అనంతరం, తదుపరి లక్ష్యం ఎవరనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. తదుపరి దశలో మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు నోటీసులు ఇచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. గతంలోనే తన ఫోన్ ట్యాపింగ్ అవుతోందని, తన వ్యక్తిగత గోప్యతకు భంగం వాటిల్లిందని కవిత పలుమార్లు ఆరోపణలు చేశారు. ఇప్పుడు కూడా ఆమె తన ఆరోపణలకు కట్టుబడి ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆమెను బాధితురాలిగా పరిగణించి వాంగ్మూలం తీసుకుంటారా? లేక ఈ వ్యవహారంలో ఆమెకు తెలిసిన ఇతర సమాచారం కోసం విచారిస్తారా? అనేది తేలాల్సి ఉంది. ఒకవేళ కవితను విచారిస్తే, అది కేసును మరిన్ని కొత్త కోణాల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉంది. ఈ కేసులో అత్యంత హాట్ టాపిక్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నోటీసులు అందబోతున్నాయనే ప్రచారం. ఫోన్ ట్యాపింగ్ వంటి అత్యంత సున్నితమైన వ్యవహారం అప్పటి ముఖ్యమంత్రికి తెలియకుండా జరిగే అవకాశం లేదని ప్రస్తుత ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే అరెస్టయిన పోలీస్ అధికారులు ఇచ్చిన వాంగ్మూలాల్లో ''పైస్థాయి ఆదేశాల'' గురించి ప్రస్తావించినట్లు వార్తలు వస్తున్నాయి. ఆ 'పైస్థాయి' ఎవరనేది నిరూపించే పనిలో సిట్ ఉంది. ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలపై జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ ముందు కేసీఆర్ హాజరయ్యారు. ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ కేసులో కూడా ఆయనను విచారణకు పిలిస్తే, బీఆర్ఎస్ శ్రేణుల్లో తీవ్ర ఆందోళన మొదలయ్యే అవకాశం ఉంది. ఒకవేళ కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చి, విచారణకు పిలిస్తే తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులు సంభవించవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, అక్రమాలపై రాజీ లేని పోరాటం చేస్తున్నామని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని చూస్తోంది. దీనిని పూర్తిగా 'రాజకీయ కక్ష సాధింపు' చర్యగా బీఆర్ఎస్ అభివర్ణిస్తోంది. విచారణల పేరుతో తమ పార్టీని దెబ్బతీయాలని చూస్తున్నారని గులాబీ నేతలు ఆరోపిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు కేవలం అధికారులకే పరిమితం కాకుండా, రాజకీయ అగ్రనేతల గడప తట్టడం ఖాయంగా కనిపిస్తోంది. ఒకవేళ కేసీఆర్, కవితలకు నోటీసులు అందితే, అది తెలంగాణ రాజకీయ చరిత్రలో ఒక కీలక మలుపు అవుతుంది. సిట్ సేకరించిన ఆధారాలు ఎంత బలంగా ఉన్నాయనే దానిపైనే ఈ కేసు భవిష్యత్తు ఆధారపడి ఉంది.

# మంత్రులకు మున్సిపల్ టెన్షన్

## ఇంచార్జ్ మంత్రులకు సెగ

కరీంనగర్, (భారతశక్తి)జనవరి 23:

మున్సిపల్ ఎన్నికలపై సీరియస్ ఫోకస్ పెట్టింది అధికార హస్తం పార్టీ. మెజార్టీ స్థానాలు కైవసం చేసుకోవడమే టార్గెట్‌గా పావులు కదుపుతోంది. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఎన్నికల బాధ్యులను ప్రకటించింది పార్టీ. మున్సిపల్ ఎన్నికలు జరగనున్న 15 పార్లమెంట్ నియోజకవర్గాలకు 15 మంది మంత్రులను ఇంచార్జ్‌లను నియమించారు సీఎం రేవంత్. నియోజకవర్గాల వారీగా మంత్రులు సన్నాహక సమావేశాలు పెట్టాలని సూచించారు ముఖ్యమంత్రి. అయితే ఇంచార్జ్ మంత్రులకు అప్పుడే సెగ మొదలైంది. అధికార పార్టీ తరఫున పోటీ కోసం తీవ్రస్థాయిలో పోటీ ఉందని మంత్రుల దృష్టికి వచ్చింది. కొత్త, పాత కాంగ్రెస్ నేతలు టిక్కెట్ల కోసం వర్గాలుగా విడిపోయి పోటీ పడుతున్నారు. ఈ క్రమంలోనే గాంధీభవన్‌లో జరిగిన నిజామాబాద్ పార్లమెంట్ సన్నాహక సమావేశం రసాభాసాగా మారింది. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ వర్సెస్ మాజీ మంత్రి జీవన్‌రెడ్డి మధ్య ఇప్పటికే ఉప్పు-నిప్పులా ఉన్న వ్యవహారం కాస్త..సన్నాహక సమావేశం సాక్షిగా మరోసారి దుమారం రేగింది. ఏకంగా సంజయ్ ఉన్న మీటింగ్‌కు తాను హాజరుకాబోనని సమావేశం నుంచి బయటికి వచ్చి రచ్చ చేశారు మాజీమంత్రి జీవన్‌రెడ్డి. ఈ పరిస్థితుల్లో అభ్యర్థుల ఎంపిక మంత్రులకు పెద్ద సవాల్‌గా మారింది. పోటీ చేయనున్న ప్రతి స్థానానికి ఆరుగురు పేర్లతో లిస్ట్ రెడీ చేయాలని మంత్రులను పీసీసీ చీఫ్, సీఎం ఆదేశించారు. అయితే ఒక్కో స్థానం నుంచి ఇరవై మందికిపైగా ఆశావహులు ఉండటంతో తలలు పట్టుకుంటున్నారు నేతలు. మున్సిపల్ ఎన్నికల్లో ఎమ్మెల్యే వర్గం, ఎంపీ వర్గం, డీసీసీ అధ్యక్షుడి వర్గం, పీసీసీ వర్గం, ఇంచార్జ్ మంత్రి వర్గం, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మంత్రి వర్గం అంటూ డజన్ల మంది ఆశావహులు టికెట్ రేసులో ఉన్నారు. ఇక ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో ఈ సమస్య మరింత ఇబ్బందికరంగా ఉంది. జగిత్యాల, పటాన్ చెరు, గద్వాల్, బాన్సువాడ వంటి చోట్ల ఎవరికి టికెట్ రాకపోయినా మిగతా వర్గాల వాళ్లతో కలిసి..పార్టీ టికెట్ ఇచ్చిన వారికి వ్యతిరేకంగా పనిచేసేలా క్లాషెస్ ఉన్నాయట. దీంతో మంత్రులకు కొత్త భయం పట్టుకుందట. పంచాయతీ ఎన్నికల్లో తక్కువ స్థానాలు వచ్చిన చోట పార్టీ నేతల తప్పిదాలపై సీఎం రేవంత్ బాధ్యులపై సీరియస్ అయినట్లు సమాచారం. దీంతో మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి మిస్టేక్ జరిగినా తమపై ఎఫెక్ట్ పడుతుందని మంత్రులు ఆందోళన చెందుతున్నారట. గతంలో రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు..లోకల్ పోరులో పార్టీ ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ ఇద్దరు మంత్రులు మారెప్ప, మాగంటి బాబులు రాజీనామా చేశారు. దీంతో ఇప్పుడు పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ బాధ్యతలు తీసుకున్న మంత్రులకు ఈ ఎన్నికలు డూ ఆర్ డై అన్నట్లుగా మారాయట. పార్టీ ఇచ్చిన టార్గెట్ రీచ్ అయ్యేందుకు కష్టపడి పని చేయడానికి తాము సిద్ధంగా ఉన్నప్పటికీ, టికెట్ కోరుతున్న ఆశావహుల సంఖ్యను చూసి నేతలందరూ తలలు పట్టుకుంటున్నారట. ఒక్కో స్థానానికి డజను మంది నేతలు టికెట్ కోసం ట్రై చేస్తుండటం..మరోవైపు గ్రూప్ వార్ నేపథ్యంలో అభ్యర్థుల ఎంపిక అతిపెద్ద సమస్యగా మారిందట. ఇక టికెట్ ఎంపిక కోసం కమిటీ వేస్తున్నామని, అభ్యర్థుల ఎంపిక బాధ్యత పూర్తిగా కమిటీ చూసుకుంటుందని పీసీసీ చీఫ్ ప్రకటించారు. అయితే కొత్తగా ప్రకటించిన ఇంచార్జ్ మంత్రులు మాత్రం అభ్యర్థుల ఎంపిక తమతో కాదని చేతులెత్తేస్తున్నట్లు టాక్. మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలని హస్తం నేతలు భావిస్తున్నప్పటికీ ఆశావహుల పోటీ, గ్రూప్ తగాదాలు పార్టీకి నష్టంగా మారే ప్రమాదముందట. పంచాయతీ ఎన్నికల్లో రెబల్స్ వల్లే హస్తం పార్టీ అనుకున్న టార్గెట్ ను రీచ్ కాలేదంటున్నారు. ఇక మున్సిపల్ ఎన్నికల్లో వర్గపోరుకు చెక్ పెట్టి టికెట్ కేటాయింపులు ఎలా చేస్తుందో చూడాలి మరిసంజయ్ కే ప్రియారిటీగత అసెంబ్లీ ఎన్నికల్లో జగిత్యాల నుంచి డాక్టర్ సంజయ్ ఎమ్మెల్యేగా గెలిచారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఆయన.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పార్టీ మారారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో అధికార పార్టీలో చేరిపోయారు. అప్పట్లో డాక్టర్ సంజయ్ చేరికను జీవన్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారు. తన ఇలాఖాలో ఎమ్మెల్యే సంజయ్‌ను ఎలా చేర్చుకుంటారంటూ పార్టీ పెద్దలను నిలదీశారు. ఒకనొక దశలో పార్టీనుంచి బయటకు వెళ్లిపోతానంటూ హైకమాండ్ పెద్దలకు వార్నింగ్ ఇచ్చారు. చివరకు పార్టీ నేతలు రంగంలోకి దిగి.. సర్దిచెప్పడంతో వెనక్కి తగ్గారు. కానీ కొద్దిరోజులుగా మాత్రం ఇద్దరి మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతూనే ఉంది. అందుకే మరోసారి డాక్టర్ సంజయ్‌ను జీవన్ రెడ్డి టార్గెట్ చేసినట్టు ప్రచారం సాగుతోంది..

ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల ఫైట్ ఇద్దరి మధ్య మంటలు రాజేస్తోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేనంటూ ప్రకటించుకున్న డాక్టర్ సంజయ్ కుమార్.. కాంగ్రెస్ పార్టీ బీ ఫామ్ ఎలా ఇస్తారంటూ జీవన్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు. అసలు కాంగ్రెస్ పార్టీతో ఎమ్మెల్యే సంజయ్ కి సంబంధమే లేదని ఆయనే అంటున్నారు. కేవలం జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధి కోసమే తాను ముఖ్యమంత్రితో కలిసి పనిచేస్తున్నాను అని ఎమ్మెల్యే చెబుతున్నారు. అలాగే తాను ఇంకా బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నట్టు అఫిడవిట్ కూడా సమర్పించారు. అలాంటప్పుడు ఆయన కాంగ్రెస్ ఎమ్మెల్యే ఎలా అవుతారంటూ ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాలల్లో జోక్యాన్ని సహించేది లేదని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ముఖ్యంగా మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థులకు బీఫామ్ ఇవ్వడానికి సంజయ్ ఎవరంటూ ప్రశ్నించడం హాట్ టాపిక్ అవుతోంది. ఇక్కడితోనే ఈ వ్యవహారాన్ని జీవన్ రెడ్డి వదిలిపెట్టలేదు. అసలు జగిత్యాల మున్సిపల్ లో ఏం జరుగుతుందని ప్రశ్నిస్తున్నారు. తాజాగా జగిత్యాలలోని బీట్ బజార్ లో ఉన్న వ్యవసాయ సమీకృత వెజ్- నాన్ వెజ్ మార్కెట్లో ఒక ప్రైవేట్ కాంట్రాక్టర్ నిల్వ ఉంచిన సిమెంట్, ఇసుకలను ఎలా నిల్వ చేస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. ఇది సమీకృత మార్కెటా లేక ఒక కాంట్రాక్టర్ గోదామా అని మండిపడ్డారు. గతంలో కేటీఆర్ చేతులమీదుగా మార్కెట్ ను ప్రారంభించారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఎమ్మెల్యే రాజ్యమే నడుస్తోంది. అప్పుడు ఆయన ఎమ్మెల్యే ఇప్పుడు కూడా ఆయనే ఎమ్మెల్యే.. అభివృద్ధి ప్రదాత చేస్తున్న అభివృద్ధి ఇది.. ఇదే నా అభివృద్ధి అని ప్రశ్నిస్తున్నారు.. అయితే జీవన్ రెడ్డి వ్యవహారం ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకే ఇబ్బందిగా మారుతోంది. ఆయన తీరు సీఎం రేవంత్ రెడ్డితో పాటు.. సిట్టింగ్ ఎమ్మెల్యేను ఇబ్బంది పెట్టేలా కనిపిస్తోంది. దాంతో జీవన్ రెడ్డికి చెక్ పెట్టాలని ఎమ్మెల్యే సంజయ్ వర్గం కోరుతున్నట్టు తెలుస్తోంది. కానీ జీవన్ రెడ్డి మాత్రం.. తన తీరు మార్చుకోవడం లేదు. గతంలోనే మంత్రిగా, ఎంపీ, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా అనేకమార్లు అవకాశం ఇచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ జగిత్యాలలో ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారు. అయినప్పటికీ ఆయన ఓడారు. ఆ తర్వాత పార్లమెంటు ఎన్నికలు జరిగితే.. నిజామాబాద్ ఎంపీగా అవకాశం కల్పించారు. అక్కడ ఓడిపోయారు. ఇప్పటికి డజన్‌కు పైగా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలు దక్కాయి. ఇన్ని అవకాశాలు ఎవరికి దక్కలేదు. అయినప్పటికీ.. కన్నతల్లి లాంటి సొంత పార్టీపై విషం చిమ్మితే ఎలా అని పార్టీ హైకమాండ్ సీరియస్ అయినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి.. జగిత్యాల లీడర్ పై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలుస్తోంది. 75 ఏళ్ల వయసులో ఇంత చాదస్థం ఇంత చాదస్థం అవసరమా అని ప్రశ్నించినట్టు టాక్ వినిపిస్తోంది. మొత్తంమీద మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని లైట్ తీసుకోమంటూ పార్టీ నుంచి ఆదేశాలు వచ్చాయని తెలుస్తోంది. ఇకమీదట జీవన్ రెడ్డిని పూర్తిగా పక్కన పెట్టాలంటూ జగిత్యాల నేతలకు కూడా సూచించారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే పలుమార్లు అవకాశాలు దక్కాయి.. భవిష్యత్తులో చాన్స్ ఇద్దామని పార్టీ పెద్దలు భావించారు. కానీ ఆ మాత్రం ఓపిక లేకపోతే ఎట్లా అని పార్టీ హైకమాండ్ ప్రశ్నించిందట. ఇయితే ఇన్నాళ్లు ఎమ్మెల్యే సంజయ్ ను విమర్శించొద్దని హెచ్చరించినా ఆయన మాత్రం తగ్గడం లేదు. దాంతో ఆయనకు చెక్ పెడితేనే జగిత్యాలలో కాంగ్రెస్ కు భవిష్యత్తు అని టీపీసీసీ వర్గాలు సైతం అభిప్రాయానికి వచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. మొత్తానికి పెద్దాయన చాదస్థం వీడి.. పార్టీ లైన్‌లో పనిచేస్తారా.. లేక మారేది లేదు అన్నట్టుగా వ్యవహారిస్తారా అనేది తెలియాలంటే మాత్రం కొద్దిరోజులు ఆగాల్సిందే..

# బాధితుల వద్దకే పోలీసులు - స్పాట్‌లోనే ఎఫ్ఐఆర్

హైదరాబాద్, (భారతశక్తి)జనవరి 23:

మేడ్చల్ జిల్లాలోని దుండిగల్ పోలీసులు సరికొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోనే మొట్టమొదటిసారిగా బాధితుల ఇంటి వద్దకే వెళ్లి ఫిర్యాదు స్వీకరించి, అక్కడికక్కడే ఎఫ్ఐఆర్ నమోదు చేసి రికార్డు సృష్టించారు. సాధారణంగా ఏదైనా నేరం జరిగితే బాధితులే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి గంటల తరబడి వేచి చూడాల్సి వచ్చేది, కానీ దుండిగల్ పోలీసులు ఈ విధానానికి స్వస్తి పలికి బాధితుల ముంగిటకే సేవలను తీసుకొచ్చారు. దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాగిళ్ళపూర్, గ్రీన్ వుడ్స్ విల్లాలో నివాసముండే తుమ్మలపల్లి నాగేందర్ కృష్ణ చైతన్య తన కుటుంబంతో కలిసి సంక్రాంతి పండుగ కోసం విజయవాడ వెళ్లారు. జనవరి 20న తిరిగి వచ్చి చూడగా, ఇంటి వెనుక తలుపులు పగులగొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి పరిశీలించగా బీరువా లాకర్ తెరిచి ఉంది. అందులోని రెండు కేజీల వెండి, 10 గ్రాముల బంగారం, రూ. 5 వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించిన బాధితులు వెంటనే డయల్ 100 కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే దుండిగల్ డీఐ ఎం. బాల్ రెడ్డి తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధితుడు పోలీస్ స్టేషన్‌కు వచ్చే అవసరం లేకుండా, వారి ఇంటి వద్దే ఫిర్యాదును స్వీకరించారు. అనంతరం అక్కడికక్కడే ఆన్‌లైన్ ద్వారా కేసు నమోదు చేసి, ఎఫ్ఐఆర్ కాపీని బాధితులకు అందజేశారు. పోలీసుల ఈ వేగవంతమైన స్పందన చూసి బాధితులతో పాటు స్థానికులు కూడా ఆశ్చర్యపోయారు. తమ విలువైన సొత్తు పోయిందన్న బాధలో ఉన్నప్పటికీ, పోలీసులు సమయస్ఫూర్తితో వ్యవహరించి ఇంటి వద్దకే వచ్చి ఎఫ్ఐఆర్ నమోదు చేయడం పట్ల బాధితుడు నాగేందర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేసే క్రమంలో సైబరాబాద్ కమిషనరేట్ చేపట్టిన ఈ సరికొత్త విధానంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ఈ చర్య వల్ల బాధితులకు పోలీసులపై నమ్మకం పెరగడమే కాకుండా, దర్యాప్తు ప్రక్రియ కూడా వేగవంతం అవుతుందని అధికారులు భావిస్తున్నారు.

==============

# విజయ్ కు మరో షాక్..

చెన్నై, (భారతశక్తి)జనవరి 23:

జన నాయగన్ (తెలుగులో జన నాయకుడు) ఇబ్బందులు ఇప్పట్లో తీరేలా లేవు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న విడుదల కావాల్సి ఉంది. అయితే, సెన్సార్ సమస్య ల కారణంగా ఈ మూవీ అనూహ్యంగా వాయిదా పడింది. ఇప్పటికీ ఈ మూవీ నిర్మాతలు కోర్టు చుట్టూనే తిరుగుతున్నారు. దీంతో జన నాయగన్ సినిమా విడుదలయితే చాలు అనే స్థితిలో అభిమానులు ఉన్నారు. ఇప్పుడు ఓటీటీ ప్లాట్‌ఫామ్ నుంచి ఈ సినిమా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని చెబుతున్నారు. దీంతో చిత్ర బృందం ఆందోళనలు మరింత పెరిగాయి. 'జన నాయగన్' దళపతి విజయ్ కెరీర్‌లో చివరి సినిమా. దీని తర్వాత ఆయన పూర్తిగా రాజకీయాలకే పరిమిత కానున్నారు. ఇందుకోసం ఇప్పటికే రాజకీయ పార్టీ ప్రారంభించి ఎన్నికల ర్యాలీలు నిర్వహిస్తున్నారు విజయ్. ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో 'జన నాయగన్' సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను రూ.120 కోట్లకు సొంతం చేసుకుంది. ఈ సినిమా అసలు విడుదల తేదీ జనవరి 9. దీని ప్రకారం, అమెజాన్ ఓటీటీ విడుదల తేదీని నిర్ణయించింది. అయితే, ఈ సినిమా ఇంకా థియేటర్లలో విడుదల కాలేదు. దీని కారణంగా, ఓటీటీ కంపెనీ నుంచి నిర్మాతలపై ఒత్తిడి పెరుగుతుందని సమాచారం. ఒప్పంద నిబంధనల ఉల్లంఘన కింద నిర్మాతల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడమా?, లేదా అగ్రిమెంట్ మొత్తాన్ని తగ్గించుకోవడమా ?అన్న ప్లాన్ లో అమెజాన్ ప్రైమ్ ఓటీటీ సంస్థ ఉన్నట్లు సమాచారం. జన నాయగన్ చిత్రానికి సెన్సార్ సర్టిఫికెట్ మంజూరు చేయకపోవడంపై ఆ బృందం కోర్టును ఆశ్రయించింది. అక్కడ కూడా ఆ బృందం ఎదురుదెబ్బలు ఎదుర్కొంటోంది. మరోవైపు తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తేదీలు త్వరలో ఖరారుకానున్నాయి. దీంతో ఈ చిత్రం విడుదలకు మరిన్ని ఆటంకాలు ఎదురవుతాయి. దీంతో నిర్మాతలను మరింత ఆందోళనకు గురవుతున్నారు

========================

# మేడారంలో తొలి ఘట్టం.. మండమెలిగే

వరంగల్ ,(భారతశక్తి)జనవరి 23:




మేడారం మహాజాతరకు సరిగ్గా వారం రోజుల ముందు నిర్వహించే తొలిఘట్టం మండమేలిగే పండుగ మహా వైభవంగా జరిగింది. ఆదివాసీ సాంప్రదాయాల ప్రకారం ఆ కార్యక్రమం నిర్వహించారు. దృష్టశక్తుల చూపు మేడారం వైపు పడకుండా దిగ్బంధం చేసి కోడిపిల్లను బలిచ్చి ఊరుకట్టు నిర్వహించారు. మాఘశుద్ధ పంచమి సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకతో మేడారం జాతర ప్రారంభమైనట్టే భావిస్తారు. మండమెలిగే పండుగ నుంచి సరిగ్గా వారం రోజులకు అమ్మవార్లు వనం నుండి జనంలోకి వస్తారు.మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర సమీపిస్తోంది. జనవరి 28 నుండి 31వ తేదీ వరకు మాఘశుద్ధ పున్నమి వెన్నెల్లో సమ్మక్క సారక్క దేవతల గద్దెలపై కొలువు దేరే గడియలు ఆసన్నం అవుతున్నాయి. మహా జాతరకు సరిగ్గా వారం రోజుల ముందు ఆదివాసీలు ఆచార సాంప్రదాయాల ప్రకారం నిర్వహించే మండమెలిగే పండుగ ముగిసింది. ఈ సందర్భంగా సమ్మక్క సారక్క పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. మేడారంలో సమ్మక్క తల్లి, కన్నెపల్లిలో సారలమ్మ. పూనుగొండ్లలో పగిడిద్దరాజు, కొండాయిలో గోవిందరాజు ఆలయాల్లో ఆదివాసీలు పూజలు నిర్వహించారు. మండమెలిగే వేడుకలో ఆదివాసీ ఆచార సాంప్రదాయాల ప్రకారం మేడారం పొలిమేరల్లో పూజారులు దిష్టి తోరణాలు కట్టారు. కోడిపిల్లను బలిచ్చి ఊరు చుట్టూ తోరణాలు కట్టడం వల్ల ఎలాంటి దుష్టశక్తులు దరి చేరవని ఇక్కడి పూజారుల విశ్వాసం.మేడారం పొలిమేరల్లో మామిడి, తునికి ఆకులతో తోరణాలు కట్టారు. ఊరు చుట్టూ చలిగంజి, అంబలితో కట్టు పోస్తారు. ఆ తరువాత సమ్మక్క సారలమ్మకు సంబంధించిన పూజా సామగ్రిని మేడారం గద్దెలపైకితీసుకొచ్చి పూజలు నిర్వహిస్తారు. పసుపు, కుంకుమలతో పూజలు చలపయ్య మొక్కులు సమర్పిస్తారు. ఆ తరువాత పూజారులంతా. అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి, పూజా కార్యక్రమాలు చేసి కొత్త వస్త్రాలతో గద్దెలను అలంకరిస్తారు. ఈ తంతు నిర్వహించడం ద్వారా జాతరకు అంకురార్పణ జరిగినట్లు బావిస్తారు. పూజలు పూర్తయిన తర్వాత జాగారాలు కూడా చేపడుతారు. ఈ సందర్భంగా ఇవ్వాల రాత్రి నుండి రేపు తెల్లవారుజాము వరకు అమ్మవారి గద్దెల వద్దకు భక్తులు వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటారు.మండెమెలిగే పండుగతో జాతర ప్రారంభమైనట్టేనని భావిస్తారు. పుట్టమట్టితో అలికి ముగ్గులు కూడా వేశారు. సమ్మక్క-సారలమ్మ ఆయుధాలు, గజ్జెలు, కత్తులు, కుంకుమ భరిణెలు, ఇతర పూజా సామగ్రిని శుద్ధి చేస్తారు. అనంతరం మేడారం లోని సమ్మక్క ప్రధాన పూజారి ఇంటి నుంచి డప్పుచప్పుళ్లు, డోలు వాయిద్యాల నడుమ పసుపు, కుంకుమలతో మేడారం చుట్టూ ఊరేగింపు నిర్వహించారు.. అక్కడి నుంచి సమ్మక్క గుడికి వెళ్లి గిరిజన ఆడపడుచులు పూజలు చేస్తారు. ఆ తరువాత గ్రామ బొడ్రాయికి శుద్ధ జలంతో అభిషేకాలు చేశారు.

# 10 కి.మీ ప్రయాణానికి 45 నిమిషాలు..
# ప్రపంచంలోనే అత్యధిక ట్రాఫిక్ కలిగిన రెండో నగరం ఇదే!

హైదరాబాద్, (భారతశక్తి)జనవరి 23:

ఇప్పటికే ట్రాఫిక్‌కు అపఖ్యాతి పాలైన భారతదేశ టెక్ రాజధాని బెంగళూరు ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే నగరాల్లో ఒకటిగా అవతరించింది. తాజాగా నెదర్లాండ్‌కు చెందిన టామ్ టామ్ ట్రాఫిక్ ఇండెక్స్ విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం.. మెక్సికో సిటీ 75.9 శాతం ట్రాఫిక్ రద్దీతో ఈ జాబితాలో మొదటి స్థానంలో నిలవగా బెంగళూరు 74.4 శాతం ట్రాఫిక్ రద్దీతో ప్రపంచవ్యాప్తంగా అత్యంత ట్రాఫిక్ రద్దీ కలిగిన రెండవ నగరంగా నిలిచిందని పేర్కొంది. అయితే 2014తో



పోలిస్తే 2025లో బెంగళూరు నగరంలో ట్రాఫిక్ రద్దీ 1.7 శాతం పెరిగినట్లు పేర్కొంది. దీన్ని బట్టి చూస్తే బెంగళూరులోని జనాలు ఎక్కువ సమయం రోడ్లపైనే గడుపుతున్నారని అర్థమవుతుంది.బెంగళూరు ప్రయాణికులకు, నివేదికలోని ముఖ్య గణాంకాలను బట్టి చూస్తే.. 2024లో నగరంలో ట్రాఫిక్ రద్దీ సమయంలో 10 కి.మీ దూరం ప్రయాణించడానికి అరగంట సమయం పడితే 2025కు వచ్చే నరికి 10 కి.మీ ప్రయాణించేందుకు సగటున 36 నిమిషాల 9 సెకన్లు పట్టింది. బెంగళూరులో ఉదయం వేళల్లో ట్రాఫిక్ రద్దీ శాతం 94 శాతంగా ఉంటే అప్పుడు 10 కి.మీ ప్రాణించేందుకు 41 నిమిషాల 6 సెకన్లు పడుతదుంది. అప్పుడు వాహనం సగటు వేగం గంటలకు కవలం 14.6 కి.మీ మాత్రమే ఉంది. ఇక సాయంత్రం సమయాల్లో 115.2 శాతం రద్దీ ఉంటే.. అప్పుడు 10 కి.మీ ప్రయాణిచేందుకు 45 నిమిషాల 27 సెకన్లు పడుతుంది. అప్పుడు వాహనం సగటు వేగం గంటలకు 13.2 కి.మీగా ఉంది. అంటే 15 నిమిషాల్లో కేవలం 4 కిలో మీటర్లు మాత్రమే ప్రయాణిస్తున్నారు. 2025లో రద్దీ సమయాల్లో ట్రాఫిక్ కారణంగా బెంగళూరు డ్రైవర్లు 168 గంటలు కోల్పోతారని ఇండెక్స్ అంచనా వేసింది, ఇది 7 రోజుల 40 నిమిషాలకు సమానం అని తెలిపింది. 2024 తో పోల్చుకుంటే ఇది 12 గంటల 46 నిమిషాలు ఎక్కువ. బెంగళూరులో అత్యధికంగా ట్రాఫిక్ రద్దీ కలిగిన మే 17,2025ను అత్యంత చెత్తరోజుగా టామ్‌టామ్ పేర్కొంది.ఇక హైదరాబాద్ విషయానికి వస్తే నగరంలో సగటున 55.5 శాతం ట్రాఫిక్ రద్దీ ఉంటుంది. ఈ సమయంలో 18 కిలో మీటర్లు ప్రయాణించేందుకు గంట సమయం పడుతుంది. ఈ ట్రాఫిక్ రద్దీ కారణంగా సుమారు నగర వాసులకు 123 గంటల సమయం వృదా అవుతుంది.

అత్యంత ట్రాఫిక్ కలిగిన 35 నగరాల్లో 7 ఇండియావే

2 బెంగళూరు - 74.4 శాతం రద్దీ

5 పూణే - 71.1 శాతం

18 ముంబై - 63.2 శాతం

23 న్యూఢిల్లీ - 60.2 శాతం

29 కోల్‌కతా - 58.9 శాతం

30 జైపూర్ - 58.7 శాతం

32 చెన్నై - 58.6 శాతం

# పెట్టుబడుల వేటలో రేవంత్



హైదరాబాద్ ,(భారతశక్తి)జనవరి 23:

ఏ రాష్ట్రానికి అయినా సరే పెట్టుబడులు చాలా అవసరం. ఎందుకంటే పెట్టుబడుల ద్వారానే ఆదాయం సమకూరుతూ ఉంటుంది. ఉద్యోగాలను కల్పించే అవకాశం ఉంటుంది. ఆర్థికంగా రాష్ట్రాన్ని బలోపేతం చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ పెట్టుబడుల కోసమే ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో కలిసి దావోస్ వెళ్లిపోయారు?దావోస్ ప్రాంతంలో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో ఆయన పాల్గొంటున్నారు. తెలంగాణలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. స్కిల్ డెవెలప్మెంట్, స్పోర్ట్స్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ అభివృద్ధి లక్ష్యాలతో మూడు జోన్ల నమూనాలను దావోస్ వేదికపై ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు విశ్లేషించారు. క్యూర్, ప్యూర్, రేర్ ఆర్థిక అభివృద్ధి వ్యూహంతో పాటు భారత్ ఫ్యూచర్ సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సిటీ నెట్-జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టుగా, దేశంలో సుస్థిర అభివృద్ధికి రోల్ మోడల్ సిటీగా నిలుస్తుందని శ్రీధర్ బాబు అభిప్రాయం వ్యక్తంచేశారు.తెలంగాణ సమగ్రాభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక అద్భుత ఫలితాలను ఇస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఏరోస్పేస్, డిఫెన్స్, బయో-డిజైన్, సాఫ్ట్‌వేర్, ఫార్మా రంగాల్లో హైదరాబాద్ పరిపూర్ణ అనుకూలతలున్నాయని వివరించారు. కాలుష్యాన్ని తగ్గించే విధంగా ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధనంపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి పెట్టిందని పొంగులేటి శ్రీనివాసరెడ్డి దావోస్ వేదికపై పారిశ్రామిక వేత్తలకు తెలిపారు.తెలంగాణ రైజింగ్ పేరుతో ఆయన పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో 23 వేల కోట్ల పెట్టుబడిలను పెట్టేందుకు అనేక సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుంది. డక్టైల్ ఐరన్ పైపుల తయారీలో ప్రపంచ వ్యాప్తంగా పేరున్న రష్మీ గ్రూపు తెలంగాణ రాష్ట్రంలో 12,500 కోట్ల పెట్టుబడితో స్టీలు ఉత్పత్తి యూనిట్ ఏర్పాటు చేయనుంది. స్లోవేకియ దేశానికి చెందిన న్యూక్లర్ ప్రొడక్ట్ సంస్థ 6000 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. స్మాల్ మాడ్యూల్ రియాక్టర్ ఆధారిత విద్యుత్ ప్రాజెక్టు ను తెలంగాణలో ఏర్పాటు చేయబోతోంది.సౌందర్య ఉత్పత్తుల తయారీలో పేరు ఎన్నికల లోరియల్ అనే సంస్థ 3500 కోట్ల పెట్టుబడితో గ్లోబల్ టెక్ హబ్ ను తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయబోతోంది. అమెరికాలో విమానయాన రంగంలో పేరుపొందిన సర్గార్డ్ అనే సంస్థ.. దశలవారీగా 1 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చింది.. ఇందులో భాగంగా అనేక సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకోనుంది. రష్మీ గ్రూప్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో 12,000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు వస్తాయని తెలుస్తోంది.ప్రపంచవ్యాప్తంగా బీర్లను తయారు చేసే అతిపెద్ద కంపెనీగా పేరు తెచ్చుకున్న ఏబి ఇన్ బెవ్.. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న తన తయారీ యూనిట్ ను మరింత విస్తరించబోతోంది. దీనికోసం భారీగా పెట్టుబడులు పెట్టబోతోంది. తద్వారా వేలాది మందికి ఉపాధి లభించబోతోంది. బ్లైజ్ అనే సంస్థ వ్యవస్థాపకుడు దినకర్ మునగాల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఇప్పటికే తమ సంస్థ ఆధ్వర్యంలో రీసెర్చ్ డెవలప్మెంట్ సెంటర్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.. త్వరలోనే హెల్త్ కేర్ డయాగ్నస్టిక్స్, మ్యానుఫ్యాక్చరింగ్, ఆటో మేషన్, ఎనర్జీ ఎఫిషియన్సీ వంటి రంగాలలో పెట్టుబడులు పెడతామని దినకర్ వెల్లడించారు. గత ఏడాది జరిగిన సదస్సులో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం భారీగా పెట్టుబడులను ఆకర్షించింది. ఈసారి కూడా అదే స్థాయిలో పెట్టుబడులను ఆకర్షిస్తున్నది.

# రాజకీయ రంగుపులుముకున్న నైనీ కోల్ మైన్స్

హైదరాబాద్ , జనవరి 23;ంలో సింగరేణి కీలక నిర్ణయం తీసుకుంది. ఇవాళ్టి నుంచి తీసుకోవాల్సిన బిడ్స్ ని రద్దు చేస్తునట్లు ప్రకటించింది. పాలనాపరమైన కారణాలతో టెండర్లు రద్దు చేసినట్లు చెప్పింది. నిబంధనలు, టెండర్లపై పాలక మండలిలో మరోసారి చర్చిస్తామని ఆ తర్వాతే తదుపరి నిర్ణయం తీసుకుంటామని సింగరేణి అధికారులు తెలియజేశారు.ఇటు నైనీ కోల్ బ్లాక్ టెండర్ల విషయంలో సింగరేణి పాలక మండలిని



కేంద్ర బొగ్గు గనుల శాఖ ప్రశ్నించింది. సంస్థ విధించిన నిబంధనలపై పాలక మండలి ఎందుకు చర్చించలేదని అడిగింది. చర్చించి ఉంటే టెండర్ల విషయంలో అవినీతి ఆరోపణలు ఎందుకు వస్తున్నాయని, టెండర్ వేయాలనుకున్న కంపెనీలకు ఎందుకు సైట్ విజిట్ ధృవీకరణ పత్రాలు ఇవ్వడం లేదని కేంద్ర బొగ్గు గనుల శాఖ అడిగింది. నిబంధనలు, టెండర్లపై పాలక మండలిలో చర్చించి మరోసారి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు సింగరేణి అధికారులు. కాగా.. బొగ్గు బ్లాక్ ల టెండర్ల వ్యవహారం వివాదాస్పదంగా మారింది. నైనీ కోల్ మైన్స్ టెండర్స్ విషయంలో బీఆర్ఎస్, బీజేపీ సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే.తెలంగాణలో బొగ్గు గనుల టెండర్లపై రాజకీయ వివాదం చెలరేగింది. నైనీ బొగ్గు గని టెండర్ నోటిఫికేషన్ ప్రభుత్వం రద్దు చేయడంతో ఒక్కసారిగా కోల్ వార్ మొదలైంది. నోటిఫికేషన్ రద్దుపై సీబీఐ విచారణ జరిపించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. సీఎం రేవంత్ కి, బీజేపీకి చీకటి ఒప్పందం జరిగిందని.. అందుకే రద్దు చేశారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. సీఎం రేవంత్ బావమరిదికి లబ్ది చేకూర్చేందుకే సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధన తెచ్చారని హరీశ్ రావు అంటున్నారు. బొగ్గు కుంభకోణాన్ని బయటపెట్టినందుకే హరీశ్ రావుకి నోటీసులు ఇచ్చారని కేటీఆర్ ఆరోపించారు.సింగరేణి చుట్టూ రాజకీయ వివాదం చెలరేగింది. బొగ్గు గనుల కేటాయింపులపై బీఆర్ఎస్ తీవ్ర ఆరోపణలు చేస్తోంది. ఒడిశాలోని నైనీ బొగ్గు గనుల టెండర్లతో వివాదం మొదలైంది. రేవంత్ రెడ్డి బావమరిదికి లబ్ది కలిగించేందుకే తెలంగాణ ప్రభుత్వం టెండర్ల నిబంధనల్లో మార్పులు చేసిందని బీఆర్ఎస్ ఆరోపించింది. సైట్ విజిట్ సర్టిఫికెట్ అనే కొత్త విధానం తెచ్చి గ్లోబల్ టెండర్లలో పాల్గొంటున్న వారి వివరాలు తెలుసుకుని వారు టెండర్లలో పాల్గొనకుండా చేసి రేవంత్ రెడ్డి బావమరిదికి టెండర్లు దక్కేలా తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని బీఆర్ఎస్ ఆరోపించింది. అందులో భాగంగానే నైనీ బొగ్గు గనుల కేటాయింపు టెండర్లను భట్టి విక్రమార్క రద్దు చేశారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు.నైనీ బొగ్గు గనుల టెండర్ల రద్దుతో పాటు ఇతర బొగ్గు గనుల కేటాయింపులపై సీబీఐ విచారణకు బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ బావమరిది టెండర్ల విషయాన్ని బయటపెట్టినందుకే ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్ రావుకి నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచారని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు.

=================

# మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణంపై మరో అప్డేట్..
# రూల్స్‌లో మార్పులు చేసిన ప్రభుత్వం.. ఇకపై మహిళలు..

హైదరాబాద్,(భారతశక్తి)జనవరి 23:

మహాలక్ష్మి పథకంలో భాగంగా అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై తెలంగాణ ప్రభుత్వం కీలక అప్డేట్ ఇచ్చింది. ఇక నుంచి మహిళలు జీరో టికెట్ పొందేందుకు ఆధార్ కార్డు లేదా ఓటర్ కార్డులు లాంటి ప్రభుత్వ గుర్తింపు ధృవీకరణ పత్రాలను చూపించాల్సిన అవసరం లేదు. ఇప్పటివరకు మహిళల ఆధార్ కార్డులను చెక్ చేసి కండక్టర్లు జీరో టికెట్ జారీ చేస్తున్నారు. అయితే ఆధార్ కార్డుల్లో పాత ఫొటోలు ఉండటంతో మహిళలను గుర్తించడం కండక్టర్లకు కష్టతరంగా మారింది. దీంతో కండక్టర్లు, మహిళల మధ్య వాగ్వాదాలు జరుగుతున్న సంఘటనలు రాష్ట్రవ్యాప్తంగా చోటుచేసుకుంటూనే ఉన్నాయి. దీనికి చెక్ పెట్టి మహిళలు సులభతరంగా బస్సుల్లో ప్రయాణించేందుకు కొత్త విధానాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం మహిళలకు ప్రత్యేక ఐడీ కార్డులను ఇవ్వనుంది.త్వరలో రాష్ట్రంలోని మహిళలందరికీ మహాలక్ష్మి ఐడీ కార్డ్‌లను పంపిణీ చేయనుంది. మహిళలు బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం పొందేందుకు ఇవి ఒక ఐడీ కార్డులా ఉపయోగపడతాయి. ఈ కార్డులపై మహిళ ఫొటోతో పాటు పేరు, గ్రామం, మండలం, జిల్లా వంటి అడ్రస్ వివరాలు పొందుపర్చి ఉంటాయి. అలాగే ఈ స్మార్ట్ కార్డులపై క్యూఆర్ కోడ్‌తో పాటు అత్యాధునిక చిప్ ఉంటుంది. కండక్టర్ల వద్ద ఉండే మెషిన్‌తో స్మార్ట్ కార్డులపై ఉండే చిప్‌ను స్కాన్ చేయగానే ప్రయాణ వివరాలు నమోదవుతాయి. దీని వల్ల మహిళలు ఆధార్ కార్డును చూపించాల్సిన అవసరం లేదు. తమ దగ్గర ఆధార్ కార్డును క్యారీ చేయాల్సిన పని ఉండదు. ఈ స్మార్ట్ కార్డుల ద్వారా సులువుగా మహిళలు ప్రయాణం చేయవచ్చు.ప్రతీ ఒక్క వ్యక్తికి ఆధార్ ప్రత్యేక నెంబర్ ఉన్నట్లుగానే.. ఈ స్మార్ట్ కార్డుల ద్వారా ప్రతీ మహిళకు ఒక 16 అంకెల విశిష్ట నెంబర్‌ను కేటాయిస్తారు. కార్డు ముందు భాగంలో మహిళ ఫొటో, అడ్రస్ వివరాలు ఉంటాయి. ఈ స్మార్ట్ కార్డుల తయారీ ఇప్పటికే ప్రారంభమవ్వగా.. త్వరలో ముద్రణ పూర్తి కానుంది. కార్డుల తయారీ కోసం రూ.75 కోట్ల నిధులను ఆర్టీసీకి ప్రభుత్వం కేటాయించింది. రాష్ట్రంలోని 1.5 కోట్ల మంది మహిళలకు కార్డులు అందించనున్నారు. తొలుత 5 లక్షల కార్డులను పైలట్ ప్రాజెక్ట్ కింద జారీ చేయనుండగా.. ఆ తర్వాత మిగతా లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి అందరీ వివరాలు గతంలో సేకరించింది. ఈ వివరాల ఆధారంగా సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్‌కు లబ్దిదారులను ఎంపిక చేసే బాధ్యతను ప్రభుత్వం అప్పగించింది

=====================

# ట్రంప్ ఎందుకిలా...

న్యూఢిల్లీ, జనవరి 23, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అహంకారంతో విర్రవీగుతున్నాడు. వెనుజువెలా అధ్యక్షుడిని సైలెంట్ ఆపరేషన్‌తో అదుపులోకి తీసుకున్న తర్వాత ట్రంప్ అహంకారం తలకెక్కింది. ఈ క్రమంలో గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకుంటామని విర్రవీగుతున్నాడు. ఫ్రాన్స్ నేత ఇమాన్యుయల్ మాక్రో గ్రీన్‌ల్యాండ్ ఆక్రమణను విభేదించారు. ఇద్దరూ లేఖల ద్వారా గొడవ పడుతున్నారు, వైట్ హౌస్ వాటిని బహిర్గతం చేస్తోంది. దీని ఫలితంగా ట్రంప్ ఫ్రెంచ్ షాంపేన్, వైన్ దిగుమతులపై 200% సుంకాలు ప్రకటించారు, ఇది ద్వైపాక్షిక ఒత్తిడిని పెంచిందిఇక ట్రంప్ నేతృత్వంలో 'గ్లోబల్ పీస్ కమిటీ' ఏర్పాటవుతోంది. చేరాలంటే ప్రతీ దేశం 10 కోట్ల డాలర్లు చెల్లించాలి. చిన్న దేశాలు ఆసక్తి చూపుతున్నాయి. భారత్, పాకిస్తాన్‌తో పాటు అనేక దేశాలకు ఆహ్వానాలు పంపారు. ఉగ్రవాద సమస్యలతో పోరాడే పాకిస్తాన్‌ను చేర్చడం అంతర్జాతీయంగా చర్చనీయం. మాక్రో దీన్ని వ్యతిరేకిస్తూ ట్రంప్ లక్ష్యంగా మారారు. ఇక వరల్డ్ పీస్ బోర్డుతో గాజాను పునర్నిర్మించాలని ట్రంప్ భావిస్తున్నారు.యూఏఈ అధినేత షేక్ మహ్మద్ బిన్ సయ్యద్ భారత్‌కు రెండు గంటల సందర్శన చేశారు. ప్రధాని మోదీ విమానాశ్రయంలో స్వయంగా స్వాగతం పలికి, ఒకే వాహనంలో ప్రయాణించారు. రక్షణ ఒప్పందాలు, 0.5 బిలియన్ టన్నుల ఎల్పీజీ సరఫరా, చిన్న మాడ్యులర్ రియాక్టర్లు, ఏఐ సమ్మిట్‌లో సహకారం చర్చనీయాంశాలు. భారత ఆయుధాలను కలిసి విక్రయించే అవకాశాలు కూడా ఉన్నాయి. యూఏఈ ఆఖఐఇ లో చేరి, పాకిస్తాన్ వీసాలపై ఆంక్షలు విధించడంతో భారత విదేశాంగ విధానాన్ని అనుసరిస్తోంది.విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పోలెండ్ డెప్యూటీ ప్రధానితో ఉక్రెయిన్ విధానం, రష్యన్ ఇంధనాలపై తీవ్రంగా వాదించారు.

# పోటీ ప్రపంచంలో రాణించాలంటే భాషా ప్రావీణ్యం, స్కిల్ డెవలప్‌మెంట్, సృజనాత్మకత అవసరం

## -రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

### – దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన 2026 ముగింపు వేడుకల్లో పాల్గొన్న మంత్రి



సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, జనవరి 23 :

పోటీ ప్రపంచంలో రాణించాలంటే భాషా ప్రావీణ్యం, స్కిల్ డెవలప్మెంట్, సృజనాత్మకత అవసరమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.సంగారెడ్డి జిల్లా కొల్లూరు గ్రామంలోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్‌లో నిర్వహించిన దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన?2026 ముగింపు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల వైజ్ఞానిక ఆవిష్కరణల స్టాళ్లను పరిశీలించి, వాటి ఉపయోగాలు, సాంకేతిక అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి ఆలోచనా విధానం, సృజనాత్మకతను ప్రశంసించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పోటీ ప్రపంచంలో మన పిల్లలు రాణించాలంటే భాషా ప్రావీణ్యం, స్కిల్ డెవలప్‌మెంట్, సృజనాత్మకత తప్పనిసరిగా అవసరమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రాథమిక విద్య నుంచి ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తూ విద్యా రంగాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు.స్కిల్ డెవలప్‌మెంట్‌తో కూడిన క్వాలిటీ ఎడ్యుకేషన్, అలాగే మెరుగైన వైద్య సేవలను సామాన్యులకు ఉచితంగా అందించడం తెలంగాణ ప్రభుత్వ బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు. జిల్లాస్థాయిలోనే 90 శాతం వైద్య చికిత్సలు అందేలా వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామని, సూపర్ స్పెషాలిటీ సేవల కోసం హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రజా వైద్యాన్ని పటిష్టం చేస్తున్నామని తెలిపారు.

నర్సింగ్ వృత్తిని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేస్తోందని, నర్సింగ్ విద్యార్థులు విదేశాల్లో సేవలందించేందుకు జపనీస్, జర్మన్ వంటి విదేశీ భాషల్లో శిక్షణ అందిస్తున్నామని మంత్రి వివరించారు.విద్యార్థులు సృజనాత్మకత, స్కిల్, క్వాలిటీ, భాషా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని మంత్రి సూచించారు.ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులలో ఆలోచనా శక్తి, సృజనాత్మకత, ఐక్యూ స్థాయిని పెంచుతాయని అన్నారు.ఈ ప్రదర్శనలోఅద్భుతమైన ఆవిష్కరణలు చేసిన విద్యార్థులకు మంత్రి నగదు బహుమతులు, షీల్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులను మంత్రి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీలు మల్కా కొమరయ్య, అంజి రెడ్డి, స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్ నికోలస్, ఎస్సిఆర్టి డైరెక్టర్ రమేష్, అదనపు కలెక్టర్ పాండు, గాడియం స్కూల్ సీఈఓ రామకృష్ణ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ ఆశయాలను కొనసాగిస్తాం:జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము

## నేతాజీ స్పూర్తితో మున్సిపల్ ఙ కార్పొరేషన్ ఎన్నికల్లో సింహం గుర్తును ఎగరవేస్తాం. అవకాశవాద పార్టీలను ఓడించండి.

నల్గొండ, భారత శక్తి ప్రతినిధి, జనవరి 23: ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భారతదేశ స్వాతంత్ర్య సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 130వ జయంతిని సందర్భంగా అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము నాయకత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు కలసి ఉమ్మడి నల్గొండ జిల్లా ఎ ఐ ఎఫ్ బి పార్టీ కార్యాలయంలో సుభాష్ చంద్ర బోస్ కు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఆ మహనీయుని ఆశయ సాధన కోసం కృషి చేస్తామని పరంగి రాము అన్నారు. నేతాజీ స్పూర్తితో ఉమ్మడి జిల్లాలో మున్సిపల్ ఙ కార్పొరేషన్ ఎన్నికల్లో అన్నీ చోట్ల పోటీ చేస్తామని తెలియజేసారు.



నేతాజీ ఆశయాలను, సింహం గుర్తును పట్టణాల్లో ప్రతి ఇంటికి చేరుస్తామని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 18 మున్సిపాలిటీలు 1 కార్పొరేషన్ లలో సింహం గుర్తు తో ఎ ఐ ఎఫ్ బి జెండాను ఎగరావేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమంలో అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ అనుబంధ కార్మిక సంఘం టీయూసీసీ జిల్లా కన్వీనర్. ఎండి జలీల్ యువజన సంఘం ఎ ఐ వై యల్ జిల్లా అధ్యక్షులు. ఉదయ్ కుమార్ కార్యదర్శి. పర్సనబోయిన వెంకటేశ్వర్లు, మరియు విద్యార్థి సంఘం ఎ ఐ ఎస్ బి జిల్లా అధ్యక్షులు. ఎండి నసీర్, కార్యదర్శి. ఎద్దు ప్రవీణ్, సంపత్ మరియు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులు. శ్రీలక్ష్మి, గంట సుధాకర్, గుంటూరు భాస్కర్, సుగుణ కుమార్, చంటి, సమీర్, యం.మధు, నాగరాజు, మాతంగి కృష్ణయ్య, బాలు, సంపత్, సయ్యద్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో మీసేవ కేంద్రాలు కీలక పాత్ర పోషించాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి జిల్లా బ్యూరో, జనవరి 23 (భారతశక్తి): ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో చేరువ చేయడంలో మీసేవ కేంద్రాలు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మెగా ఆధార్ క్యాంపుల ద్వారా ప్రజలకు విశేష సేవలు అందించిన మీసేవ కేంద్ర నిర్వాహకులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలవ్వాలంటే ప్రజలకు అవసరమైన ఆదాయ, కుల, జనన?మరణ ధృవీకరణ పత్రాలు, నివాస ధృవీకరణ పత్రాలు తదితర ముఖ్యమైన సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ వేగవంతంగా జరగాలన్నారు. అలాగే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల మంజూరు, వివిధ ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణ, ఆధార్ సంబంధిత సేవలు వంటి అంశాల్లో మీసేవ కేంద్రాలు ప్రజలకు మొదటి సంప్రదింపు కేంద్రాలుగా పని చేస్తున్నాయని తెలిపారు. ప్రజలు వివిధ అవసరాల కోసం మీసేవ కేంద్రాలకు వస్తున్న నేపథ్యంలో, కేంద్ర నిర్వాహకులు పూర్తి అవగాహనతో సేవలు అందించడంతో పాటు, అవసరమైన పత్రాలు, విధానాలు, గడువులు తదితర అంశాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సేవల్లో పారదర్శకత, వేగవంతమైన సేవల అందజేత లక్ష్యంగా మీసేవ వ్యవస్థ పనిచేయాలని, ప్రజల సమస్యలను సానుకూలంగా పరిష్కరించే దిశగా నిర్వాహకులు కృషి చేయాలని అన్నారు. మెగా ఆధార్ క్యాంపుల నిర్వహణ ద్వారా వేలాది మందికి ఆధార్ నమోదు, సవరణ సేవలు అందించడం అభినందనీయమని పేర్కొంటూ, ఇదే విధంగా భవిష్యత్తులో కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ మీసేవ కేంద్ర నిర్వాహకులను కోరారు. ప్రభుత్వ?ప్రజల మధ్య వారధిగా మీసేవ కేంద్రాలు పనిచేస్తూ, సంక్షేమ పథకాల విజయవంతమైన అమలుకు తోడ్పడాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు, టి జి టి ఎస్ కృష్ణ మూర్తి, మీసేవ కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన 2026 ముగింపు

## – ముఖ్య అతిథి గా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ

సంగారెడ్డి, భారతశక్తి ప్రతినిధి,జనవరి 23:

పోటీ ప్రపంచంలో మన పిల్లలు రాణించాలంటే భాషా ప్రావీణ్యం, స్కిల్ డెవలప్మెంట్, సృజనాత్మకత లను పెంపొందించుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నర్సింహ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అందులో భాగంగా ప్రాథమిక విద్య నుండి ప్రతి నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ వరకు విద్య రంగా అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. స్కిల్ డెవలప్మెంట్ తో కూడిన క్వాలిటీ ఎడ్యుకేషన్ ను, మెరుగైన వైద్యాన్ని ప్రతి సామాన్యునికి రాష్ట్రంలో ఉచితంగా అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం బాధ్యత తీసుకుందన్నారు.జిల్లాస్థాయిలో 90 శాతం వైద్య పరమైన చికిత్సలను అందించేందుకు వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామన్నారు. సూపర్ స్పెషాలిటీ సేవల కోసం హైదరాబాదు కు వచ్చేలా ప్రజా వైద్యాన్ని పటిష్టం చేస్తున్నమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నర్సింగ్ వృత్తిని ప్రోత్సహించేందుకు నర్సింగ్ కాలేజీ లను ఏర్పాటు చేశామన్నారు. నర్సింగ్ విద్యార్థులు విదేశాలలో సేవలు అందించేందుకు వారికి విదేశీ విద్యలైనా జపానీస్ , జర్మనీ భాషలపై కోచింగ్ ఇస్తున్నామన్నారు.విద్యార్థులు సృజనాత్మకత, స్కిల్, క్వాలిటీ, భాష నైపుణ్యత లను పెంచుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తయారుచేసిన ఆవిష్కరణల స్టాల్స్ ను పరిశీలించిన తరువాత వారిలో ఐక్యూ, పరిశీలించడం జరిగిందన్నారు.

ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శన వలన విద్యార్థులలో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో అద్భుత ఆవిష్కరణలు చేసిన విద్యార్థులకు నగదు బహుమతి, షీల్డ్ లు, ప్రశంసా పత్రాలను మంత్రి దామోదర్ రాజనర్సింహ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులను, విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ, లు మల్కా కొమరయ్య, అంజి రెడ్డి, స్కూలు ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్ నికోలస్, సెక్రటరి డైరెక్టర్ రమేష్, అదనపు కలెక్టర్ పాండు, గాడియం స్కూలు సీఈఓ రామకృష్ణ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లాలోని కొల్లూరు లోని గాడియం స్కూలు క్యాంపస్ లో నిర్వహించిన దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన 2026 ముగింపు వేడుకలలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు రూపొందించిన పలు రకాల ఆవిష్కరణ లను పరిశీలించారు. వాటి ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులతో ముఖాముఖి గా మాట్లాడారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ సందర్భంగా మాట్లాడుతూ.... పోటీ ప్రపంచంలో మన పిల్లలు రాణించాలంటే భాషా ప్రావీణ్యం,



స్కిల్ డెవలప్మెంట్, సృజనాత్మకత లను పెంపొందించు కోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అందులో భాగంగా ప్రాథమిక విద్య నుండి ప్రతి నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ వరకు విద్య రంగా అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. స్కిల్ డెవలప్మెంట్ తో కూడిన క్వాలిటీ ఎడ్యుకేషన్ ను, మెరుగైన వైద్యాన్ని ప్రతి సామాన్యునికి రాష్ట్రంలో ఉచితంగా అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం బాధ్యత తీసుకుందన్నారు.జిల్లాస్థాయిలో 90 శాతం వైద్య పరమైన చికిత్సలను అందించేందుకు వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామన్నారు. సూపర్ స్పెషాలిటీ సేవల కోసం హైదరాబాదు కు వచ్చేలా ప్రజా వైద్యాన్ని పటిష్టం చేస్తున్నమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నర్సింగ్ వృత్తిని ప్రోత్సహించేందుకు నర్సింగ్ కాలేజీ లను ఏర్పాటు చేశామన్నారు. నర్సింగ్ విద్యార్థులు విదేశాలలో సేవలు అందించేందుకు వారికి విదేశీ విద్యలైనా జపానీస్ , జర్మనీ భాషలపై కోచింగ్ఇస్తున్నామన్నారు.

విద్యార్థులు సృజనాత్మకత, స్కిల్, క్వాలిటీ, భాష నైపుణ్యత లను పెంచుకోవాలని మంత్రి దావోదర్ రాజనర్సింహ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తయారుచేసిన ఆవిష్కరణల స్టాల్స్ ను పరిశీలించిన తరువాత వారిలో ఐ క్యు, పరిశీలించడం జరిగిందన్నారు.

ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శన వలన విద్యార్థులలో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో అద్భుత ఆవిష్కరణలు చేసిన విద్యార్థులకు నగదు బహుమతి, షీల్డ్ లు, ప్రశంసా పత్రాలను మంత్రి దావోదర్ రాజనర్సింహ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులను, విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ లు మల్కా కొమరయ్య, అంజి రెడ్డి, స్కూలు ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్ నికోలస్, సెక్రటరి, డైరెక్టర్ రమేష్, అదనపు కలెక్టర్ పాండు, గాడియం స్కూలు సీఈఓ రామకృష్ణ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు పిల్లలకిచ్చే విలువైన సంపద విద్య మాత్రమే

## – ప్రతిభ విద్యానికేతన్ ప్రిన్సిపల్ సార శ్రీనివాస్
## – పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

జిన్నారం, భారత శక్తి ప్రతినిధి, జనవరి 23:

మానవ జీవన గమనంలో అష్టైశ్వర్యాలన్నింటిలో కూడా విద్య మాత్రమే శాశ్వతమైనదని ధర్మశాస్త్రాలు వేదోపనిషత్తులు పురాణేతిహాసాలు, కావ్యాలు విద్య ప్రాశస్త్యాన్ని గొప్పగా వెల్లడిస్తున్నాయని ప్రతిభా విద్యనికేతన్ హై స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రమైన జిన్నారంలోని ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్లో శనివారం వసంత పంచమి వేడుకలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సరస్వతి మాత పూజా కార్యక్రమం, చిన్నారులకు అక్షరాభ్యాసం భక్తి పూరిత కార్యక్రమాలు నిర్వహించడం పట్ల విద్యార్థి ఉపాధ్యాయ బృందాలను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు ఇచ్చే విలువైన సంపద విద్య ఒక్కటి మాత్రమే అన్నది ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. పండుగలు మన సంస్కృతి సంప్రదాయాలకు గొప్పనైన వారసత్వానికి ప్రతీకలన్నారు. విద్యా ధనం మహా ధనం అన్నది అందరు గుర్తించాలన్నారు. విద్యాదానం గొప్పనైన దానం అన్న ఆర్యక్తి పూరిత జీవన సంస్కృతిలో సమాజం ముందుకు సాగాలని ప్రతిభా విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో వసంత పంచమి వేడుకల సందర్భంగా నిర్వహించిన సరస్వతీ మాత పూజా ప్రార్థన కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# ఐఐటీ హైదరాబాద్‌లో తొలి వార్షిక పుస్తక ప్రదర్శన




సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి,జనవరి 23 :

హైదరాబాద్ ఐఐటీ హైదరాబాద్ నాలెడ్జ్ రిసోర్స్ సెంటర్ (కే ర్ సి) ఆధ్వర్యంలో సంస్థలో తొలిసారిగా వార్షిక పుస్తక ప్రదర్శన?2026ను లెక్చర్ హాల్ కాంప్లెక్స్ (యల్ హెచ్ ఎస్ సి ) కారిడార్‌లో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి దీప ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

జనవరి 23?24, 2026 తేదీలలో నిర్వహించనున్న ఈ రెండు రోజుల పుస్తక ప్రదర్శనలో అకడమిక్, పిల్లల మరియు సాధారణ పఠన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులు, అధ్యాపకులు, పుస్తకాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమాన్ని చీఫ్ లైబ్రరీ ఆఫీసర్ డా. భోజరాజు గుంజాల్ నేతృత్వంలో కేఆర్సీ బృందం నిర్వహిస్తోంది.

# జర్నలిస్టుల డైరీని ఆవిష్కరించిన హనుమకొండ జిల్లా కలెక్టర్

## పాల్గొన్న యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)జనవరి23: టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హనుమకొండ జిల్లా యూనిట్



ఆధ్వర్యంలో జర్నలిస్టుల 2026 డైరీని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆవిష్కరించారు. శుక్రవారం హనుమకొండ సుబేదారిలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టుల పాత్ర గొప్పదని అన్నారు.జర్నలిస్టుల డైరీని తన చేతుల మీదుగా డైరీఆవిష్కరణ చేయడం సంతోషంగా ఉందన్నారు. మెరుగైన సమాజం కోసం ప్రతిఒక్కరు భాద్యతగా ఉండలని అందులో తానుకూడా ముందు వరుసలో ఉంటానని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా జర్నలిస్టు యూనియన్ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర హౌసింగ్, వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. వేణుమాధవ్, కంకనాల సంతోష్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు గడ్డం కేశవ మూర్తి, జిల్లా కోశాధికారి బచ్చు పురుషోత్తం,జిల్లా ఉపాధ్యక్షులు ఉట్కూరి సాయిరాం, డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్, ఎంఏ. నయీం, జిల్లా కార్యవర్గ సభ్యులు పులికంటి రాజేందర్, అల్లె రామారావు, ఎంఏ. వాజీద్, తాళ్ల రవి, ఎండి. ఖాదర్ పాషా, నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చెరుకూరి రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా

## మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

పోరుమామిళ్ళ భారతశక్తి ప్రతినిధి, జనవరి 23: పోరుమామిళ్ల మండలంలోని కమ్మవారిపల్లెకు చెందిన టిడిపి యువ నాయకులు చెరుకూరి రవికుమార్ ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను తిలకించేందుకు మారుమూల గ్రామాల నుండి టిడిపి నాయకులు కార్యకర్తలు వేలాదిగా కమ్మవారిపల్లెకు తరలి వచ్చారు, వీరి సమూహంతో కమ్మవారిపల్లె ఒక్కసారిగా జనసంద్రంగా మారిపోయింది. మహిళలు సైతం ఆనంద డోలికల్లో తెలియాడుతూ ఈ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. శుక్రవారం పోరుమామిళ్ల మండలంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కమ్మవారిపల్లెలో చెరుకూరి రవికుమార్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసిసి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జనసంద్రం చూస్తుంటే నోట మాట రావడం లేదని రైతు కుటుంబం నుండి తాను రాజకీయాల్లోకి వచ్చానని పార్టీలో పని చేసే వారందరికీ తన సహాయ సహకారాలు పూర్తిగా అందిస్తామన్నారు అనంతరం చెరుకూరి రవి కుమార్



తో కలిసి టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళల మధ్య మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ వరకు భారీ జన సమూహంతో ర్యాలీ నిర్వహించారు. తదనంతరం గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాల నుండి తరలివచ్చిన కార్యకర్తలకు నాయకులకు ఈ కార్యక్రమాలకు వేల సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. హైదరాబాదు నెల్లూరు నుంచి వచ్చిన జబర్దస్త్ కళాకారులు తమ కళా ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వజ్రాయుధం.: జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి జిల్లా బ్యూరో, (భారతశక్తి)జనవరి 23:

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన వజ్రాయుధమని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత గల పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు ఎంతో విలువ ఉందని, ఆ విలువను ప్రతి ఓటరు తెలుసుకొని తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఓటు హక్కుపై విస్తృత అవగాహన కల్పించడం ద్వారా సమర్థవంతమైన, బాధ్యతాయుతమైన పాలనను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. అధికారులు, యంత్రాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత గల యువత ఓటరుగా నమోదు చేసుకునేలా, అలాగే తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకునేలా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ విస్తృత స్థాయిలో ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఓటర్లను ఎన్నికల ప్రక్రియలో విధిగా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఓటు హక్కు కోసం గతంలో ఎన్నో త్యాగాలు,



పోరాటాలు జరిగాయని, ఆ విలువను గుర్తించి అర్హత గల ప్రతినిధులను ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రతి ఓటరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల నిర్వహణను పరిరక్షిస్తామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లేనినా, బీసీ సంక్షేమ శాఖ అధికారిని విజయలక్ష్మి, ఏ ఓ అనంత రామకృష్ణ ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎన్నికల సిబ్బంది నవీన్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం ఒక విజ్ఞానం

## -సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం పర్యటించిన- రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ దంపతులు

సూర్యాపేట(భారతి శక్తి జిల్లా ప్రతినిధి)జనవరి 23 :

”వ్యవసాయం ఒక విజ్ఞానమని”ఇప్పటివరకు ఉన్న జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం ప్రస్తుతం జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ ,జై అనుసంధాన్ గా మారిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం, మట్టపల్లి లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు, వేద పండితులు,అధికారులు గవర్నర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదాశీర్వచనం ఇచ్చి ప్రసాదం అందజేశారు.దేవాలయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ని సందర్శించి లబ్ధిదారులు, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఆ తర్వాత వేదిక వద్ద హుజూర్నగర్ సమీపంలోని ముగ్దుమ్ నగర్ వద్ద 100 ఎకరాలలో 150 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వ్యవసాయ కళాశాలకు శంకుస్థాపన చేశారు .అంతేగాక కోదాడ సమీపంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయానికి శంకుస్థాపన చేయడమే కాక, మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న యాత్రికా సదన్, నూతన కిచెన్ షెడ్ కు,మరో కోటి రూపాయల వ్యయంతో నిర్మించే డార్మెటరీ బిల్డింగులకు శంకుస్థాపన విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా వరి ధాన్యాన్ని పండిస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా 85% మందికి ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. మట్టపల్లి అభివృద్ధికి తన వంతు శాయ శక్తుల ఇదివరకే కృషి చేశానని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. హుజూర్నగర్ నుండి మట్టపల్లి వరకు 80 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు మంజూరు చేశామని, గతంలో 50 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మించామని చెప్పారు. కృష్ణ ,గోదావరి జిల్లాలో ఒక చుక్క నీటిని కూడా వదులుకోమని, కృష్ణ,గోదావరి జలాల హక్కులు కాపాడుకునేందుకు ఏ పోరాటానికైనా సిద్ధంగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు.హుజూర్నగర్, కోదాడ ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే తన లక్ష్యమన్నారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా 150 కోట్ల రూపాయలతో వ్యవసాయ కళాశాల, 50 కోట్ల రూపాయలతో కోదాడ సమీపంలో జవహర్ నవోదయ విద్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషమని అన్నారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఐటీ ,ఏఐ కన్నా వ్యవసాయ రంగమే ముందుంటుందని, సాఫ్ట్ వెర్, ఐటి సెక్టార్ ల నుండి వచ్చి వ్యవసాయ రంగంలో పనిచేసే రోజులు వస్తాయని



చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ వసంత పంచమి రోజున పవిత్ర కృష్ణానది తీరాన ఉన్న మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోవడం సంతోషమని అన్నారు. అలాగే రైతులకు ఉపయోగపడే వ్యవసాయ కళాశాలకు, విద్యార్థులకు ఉపయోగపడే నవోదయ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. “వ్యవసాయం ఒక విజ్ఞానమని”, ఇంతకు పూర్వం దేశంలో జై జవాన్, జై కిసాన్, నినాదం ఉండేదని, ఆ తర్వాత జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం వచ్చిందని,ప్రస్తుతం ఇది జై జవాన్ ,జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ గా మారిందని తెలిపారు. గంగ ,యమునా, సరస్వతి లాగే కృష్ణ, గోదావరి, కావేరి నదులు ఉండడం, మట్టపల్లిలో స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని అన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున వ్యవసాయం సాగు చేయడం, ప్రత్యేకించి పామాయిల్ పెంపకం చేపట్టడం అభినందనీయం అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ రైతులకు రెండు కోట్ల 47 లక్షల రూపాయల విలువ చేసే వ్యవసాయ యంత్ర పరికరాల ప్రోసీడింగ్స్ ను అందజేశారు. అంతేకాక స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద 504 కోట్లు, ఆదాయ వనరుల ను పెంపొందించేందుకు మరో 89 కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు.రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండించని అన్నారు. తెలంగాణ దేశానికే వరి అందించే ఏకైక రాష్ట్రం గా మారిందని, వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా వ్యవసాయ కళాశాలలు లేని ఉమ్మడి జిల్లాలలో వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగానే నిజామాబాద్,రంగారెడ్డి జిల్లాలలో వ్యవసాయ కళాశాలలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రెండు కోట్ల 50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి తెలంగాణ రైతులు దేశంలోనే ముందున్నారని, అలాగే ఇతర పంటల విషయంలో సైతం రాష్ట్ర రైతులు ముందు నిలుస్తున్నారని, ప్రత్యేకించి ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం పామాయిల్ పంటలో దేశంలో ప్రథమ స్థానంలో నిలుస్తుందని, ప్రస్తుతం 10 లక్షల ఎకరాలలో పామాయిల్ తోటలు పండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా సన్నబియ్యాన్ని సాగు చేయడంతో పాటు, పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్న ఘనత తమదేనన్నారు.జిల్లా ఇంచార్జ్ మంత్రి ,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ అల్తాఫ్ జానయ్య, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ వందన సమర్పణ చేయగా, పార్లమెంట్ సభ్యులు కుందూర్ రఘువీర్ రెడ్డి, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూర్ జయవేర్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, జిల్లా ఎస్పీ కే. నరసింహ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రహదారిపై ఆక్రమణలు తొలగింపు.!

## -ఉల్లంగిస్తే మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు



మణుగూరు, జనవరి 23 (భారతశక్తి): పట్టణంలోని పూల మార్కెట్ సెంటర్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ఫుట్‌పాత్‌లపై, రహదారులకు ఇరువైపుల వెలసిన దుకాణాలు, ప్రకటన బోర్డులు, ఫ్లెక్సీలు, టూరిస్ట్ వాహనాలు, తోపుడు బండ్లను శుక్రవారం మున్సిపల్ అధికారులు తొలగించారు. రోడ్డు వెడల్పు పెరగడం ద్వారా ట్రాఫిక్ సమస్యలు తగ్గి ప్రజలకు సులభంగా రాకపోకలు సాధ్యమవుతాయన్నారు. ప్రధాన రహదారి ఆక్రమణల కారణంగా ట్రాఫిక్ సమస్యతో పాటు వాహనంపై వస్తే ఎక్కడ పార్కింగ్ చేయాలో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. రోడ్డును ఆక్రమించి బోర్డులు పెట్టిన, ఫ్లెక్సీలు కట్టిన, తోపుడు బండ్లు, టూరిస్ట్ వాహనాలు నిలుపుదల చేసిన నోటీసులు ఇవ్వకుండానే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రహదారిని ఆక్రమించిన దుకాణాలు నిర్వహిస్తున్న వారికి మున్సిపల్ యాక్టు ప్రకారం ఫైన్ విధించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు తెలిపారు. రోడ్డు, ఫుట్ పాత్ అక్రమించకుండా దుకాణాలు నిర్వహించుకోవాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించి రోడ్డును అక్రమిస్తే ఏ క్షణంలో నైనా నోటీసులు ఇవ్వకుండా చెప్పకుండానే మున్సిపల్ అధికారులు తనిఖీలు చేసి ఫైన్ విధించడం జరుగుతుందని ముందస్తుగా హెచ్చరించారు. ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా వాహనాలు సులభంగా వెళ్లేందుకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. తోపుడు బండ్లతో వ్యాపారం చేసే వాళ్ళు ఒక దగ్గర పెట్టకుండా ట్రాఫిక్ అంతరాయం లేకుండా అటుఇటు తిరుగుతూ వ్యాపారం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సూచించారు. ఒక దగ్గర నిలకడగా ఉండి వ్యాపారం చేస్తే తోపుడు బండ్లను తీసుకెళ్తామని హెచ్చరించారు.

# సినిమా

## అందరూ అక్కడికి వెళ్లాల్సిందే



ప్రముఖ నటి రేణు దేశాయ్ ఇటీవల కుక్కల అంశంపై చేసిన వ్యాఖ్యలు పెద్ద చర్చకు దారి తీసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తన మాటలను తప్పుగా అర్థం చేసుకుని ట్రోల్ చేస్తున్న తీరుపై తాజాగా ఆమె మరోసారి స్పందించారు. సుదీర్ఘంగా 13 నిమిషాల పాటు మాట్లాడిన వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. గత ప్రెస్‌మీట్ సందర్భంగా ఏమి చెప్పాలనుకున్నారో, ఇప్పుడు ఎందుకు వివాదం రేగిందో స్పష్టంగా వివరించే ప్రయత్నం చేశారు. తాను సుమారు 30 నిమిషాల పాటు మాట్లాడితే, అందులో నుంచి కొందరు వారికి నచ్చిన చిన్న చిన్న క్లిప్పింగ్స్‌ను కట్ చేసి.. వేరే అర్థం వచ్చేలా వైరల్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన వ్యాఖ్యల ఉద్దేశాన్ని వక్రీకరించడం వల్లే ఈ రాద్ధాంతం ఏర్పడిందన్నారు. అన్ని కుక్కలను చంపేయాలని తాను ఎక్కడా చెప్పలేదన్నారు. కుక్కలు, పిల్లులు, కోతులు మాత్రమే కాదు.. మనుషుల జీవితమూ శాశ్వతం కాదన్నారు. ప్రభాస్ నటించిన కల్కి సినిమా చూశారా? అదే కలియుగం.. ఎలాగైనా అందరం అక్కడికే వెళ్లాల్సిందేనని, కాబట్టి ప్రశాంతంగా, మంచిగా ఉండాలని సూచించారు. ఈ తాజా వ్యాఖ్యల వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది.

## రెడ్ డ్రెస్‌లో..



లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ చిత్రంతో అరంగేట్రం చేసిన భామ ఈషా రెబ్బా. హీరోయిన్‌గా సినిమాలు చేయక ముందు కొన్ని చిన్న చిన్న పాత్రల్లో నటించింది. హీరోయిన్‌గా బ్యాక్‌టు బ్యాక్ సినిమాలు చేసిన ఈ చిన్నది అనుకున్నంత గుర్తింపు రాకపోవడంతో ఆ తర్వాత సెకండ్ హీరోయిన్‌గా మారి మెప్పించింది. అరవింద సమేత సినిమాలో హీరోయిన్‌చెల్లిగా నటించింది. అదే విధంగా మోస్ట్ ఎలిజిబుల్‌బ్యాచిలర్ మూవీలోనూ కనిపించింది. ఇక త్రీ రోజస్ సిరీస్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. త్రీ రోజస్ 2 తోనూ మంచి విజయం అందుకుంది. 2021లో ద్విభాషా చిత్రం ఒట్టుతో మలయాళ సినిమా రంగ ప్రవేశం చేసింది. ఈ చిత్రంలో తన పాత్ర కోసం ఆమె విలువిద్య, కిక్‌బాక్సింగ్ నేర్చుకుంది. ఇప్పుడీ తెలుగమ్మాయి ఓం శాంతి శాంతి శాంతి: అనే మూవీతో ప్రేక్షకులను పలకరించడానికి రెడీ అయింది. ఇందులో తరుణ్‌భాస్కర్‌కు జోడీగా నటించింది. ఈ మూవీ జనవరి 30 థియేటర్లలో రిలీజ్‌కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా ఓ ఫొటోషూట్ నిర్వహించిన ఈషా రెడ్ కలర్ డ్రెస్‌లో దిగిన ఫొటోలను సోషల్‌మీడియాలో షేర్‌చేసింది. ప్రస్తుతం ఆమె షేర్‌చేసిన ఫొటోలు వైరల్‌గా మారుతున్నాయి.

## అమ్మ నో.. నాన్న ఓకే




బాలీవుడ్ నటి సయానీ గుప్తా గురించి పరిచయం అసవరం లేదు. సినిమాలు, వెబ్ సిరీస్‌లలో విలక్షణమైన నటనతో ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది. అమ్మడు కేవలం నటి మాత్రమే కాదు. అవసరమైతే గొంతు సవరించి గాయనిగా మారిపోతుంది. ఇండస్ట్రీకి రాక ముందే మ్యూజిక్, డ్యాన్స్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకుంది. థియేటర్ ఆర్టిస్ట్‌గా ప్రారంభమై సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. సెకండ్ మ్యారేజ్ డాట్ కామ్స్‌తో లాంచ్ అయిన బ్యూటీ మార్గరీటా విత్ ఎ స్ట్రా సినిమాలో తన పాత్రతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. అటుపై ఫ్యాన్ సినిమాలో షారుక్ ఖాన్‌తో కలిసి తెరను పంచుకుంది. అక్షయ్ కుమార్, ఆయుష్మాన్ ఖురానా రణబీర్ కపూర్ లాంటి స్టార్లతోనూ కలిసి పనిచేసింది. సినిమాల్ని మించి ఓటీటీలతో వరల్డ్ అంతా ఫేమస్ అయింది. వీటన్నింటిని మించి వ్యక్తిగతంగా అమ్మడు నెట్టింట వైరల్ అవుతుంటుంది. తరచూ మహిళల హక్కులు, సామాజిక అంశాల గురించి సోషల్ మీడియాలో గళాన్ని వినిపిస్తుంది. అలాంటి నటి సినిమాల్లోకి వచ్చే క్రమంలో తల్లి నుంచి చాలా ఇబ్బందులే ఎదుర్కోందట. తనని ఇబ్బంది పెట్టి వెళ్తానంటే ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించిందట. తండ్రి సహకారంతోనే ఫిల్మ్ ఇనిస్ట్యూట్ లో

## ఆదర్శ కుటుంబంలో నారా రోహిత్



అగ్ర తార వెంకటేశ్ కథానాయకుడిగా... త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం.47'. శ్రీనిధిశెట్టి కథానాయిక. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ చేసుకుంటోన్న ఈ సినిమాలో మరో కథానాయకుడు నారా రోహిత్ ఓ కీలక పాత్రని పోషిస్తున్నారు. ప్రస్తుతం రోహిత్‌తోపాటు, ఇతర ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నట్టు సమాచారం. త్రివిక్రమ్ సినిమాల్లో యువ కథానాయకులు కీలక పాత్రల్లో మెరవడం కొత్త కాదు. నారా రోహిత్ ఎలాంటి పాత్రలో సందడి చేస్తారో చూడాలి. ఈ ఏడాది వేసవిలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

## 'హ్యాపీరాజ్' ఆట



పెళ్లి చేసుకుంటావా? అని అమ్మాయి అడగడమే ఆలస్యం... 'నేనుగనక నిన్ను పెళ్లి చేసుకుంటే ఈ ప్రపంచంలో నేనే హ్యాపీ' అంటూ ఎగిరి గంతేశాడు హ్యాపీరాజ్. కానీ అసలు ఆట ఆ తర్వాతే మొదలైంది. మరి వీరి పెళ్లి ఎలా జరిగిందో తెలియాలంటే 'హ్యాపీరాజ్' చూడాల్సిందే. జీవీ ప్రకాశ్‌కుమార్, శ్రీ గౌరిప్రియ జంటగా తెరకెక్కుతున్న చిత్రమిది. మారియా ఎలాంచెజియన్ దర్శకత్వం వహిస్తున్నారు. జైవర్ధన్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా తెలుగు ప్రచార చిత్రాన్ని ప్రముఖ కథానాయకుడు విజయ్ దేవరకొండ గురువారం విడుదల చేశారు.

## అపార్థం వల్ల ఎదురైన ఇబ్బందులేంటి?



''అసభ్యతకు తావులేని మంచి కుటుంబ కథా చిత్రం 'హలో ఇట్స్ మీ'. యువతీ యువకులు ఒకరినొకరు అపార్థం చేసుకోవడం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనేది ఈ సినిమాలో అందంగా చూపిస్తున్నాం'' అన్నారు వరుణ్ సందేశ్. ఆయన హీరోగా నటిస్తున్న ఈ చిత్రాన్ని కథానాయిక షగ్నశ్రీ వేణున్ స్వయంగా తెరకెక్కిస్తోంది. దర్శన్ మదమంచి మరో హీరో. వీఎస్‌కే సంజీవ్, వి సందీప్, వి సంకీర్త్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రస్తుతం ముగింపు దశలో ఉంది. ఈ నేపథ్యంలోనే గురువారం హైదరాబాద్‌లో టైటిల్, ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ''ప్రతి అమ్మాయి, అబ్బాయికి ఈ సినిమా రిలేట్ అవుతుంది. యూత్ అంతా దీనికి కనెక్ట్ అవుతారు'' అన్నారు కథానాయిక, దర్శకురాలు షగ్నశ్రీ.

## తెలుగు వారి గుండెల్లో నిలిచేలా..'గొల్ల రామవ్వ'

దివంగత భారత ప్రధాని పీవీ నరసింహారావు రాసిన తెలంగాణ సాయుధ పోరాటగాథ 'గొల్ల రామవ్వ'ను దృశ్యరూపంగా తెరపైకి తీసుకొస్తున్నారు దర్శకుడు ముళ్లపూడి వరా. తాళ్లూరి రామేశ్వరి టైటిల్ పాత్ర పోషించిన ఈ వీరగాథను రామ్ విశ్వాస్ హనూర్కర్ రాఘవేంద్రవర్మ నిర్మించారు. ఇది ప్రముఖ ఓటీటీ వేదిక ఈటీవీ విన్‌లో ఈ నెల 25నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలోనే గురువారం హైదరాబాద్‌లో ట్రైలర్‌ని విడుదల చేశారు. పీవీ నరసింహారావు కుమారుడు పీవీ ప్రభాకర్ రావు, కుమార్తె, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

## 'అరుంధతి' స్థాయిలో కానిస్టేబుల్ కనకం 3

ప్రముఖ ఓటీటీ వేదిక ఈటీవీ విన్ నుంచి రెండు సీజన్లుగా వచ్చిన 'కానిస్టేబుల్ కనకం' సిరీస్ ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణని సొంతం చేసుకుంది. వర్ష బొల్లమ్మ ప్రధాన పాత్రధారిగా నటించగా, ప్రశాంత్ కుమార్ దిమ్మల దర్శకత్వం వహించారు. కోవెలమూడి సత్యసాయిబాబా, వేమూరి హేమంత్ కుమార్ నిర్మించారు. ఘన విజయం సాధించిన ఈ సిరీస్ త్వరలోనే ఓ సినిమాగా ముస్తాబై ప్రేక్షకుల ముందుకు రానుంది. దాంతోపాటు, ఈ సిరీస్‌కు కొనసాగింపుగా 'కానిస్టేబుల్ కనకం కాల్ ఘాట్ 3' పేరుతో మరో చిత్రం రూపొందనుంది. ఈ కొత్త ప్రాజెక్టుల్ని ప్రకటిస్తూ గురువారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ప్రముఖ దర్శకనిర్మాతలు కె.రాఘవేంద్రరావు. సి.అశ్వనీదత్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దర్శకుడు కె.రాఘవేంద్రరావు మాట్లాడుతూ ''ముప్పయ్యేళ్ల కిందట 'శాంతి నివాసం' ధారావాహికతో ఈటీవీతో నా ప్రయాణం మొదలైంది. నేను అనుకున్నదానికంటే ఎంతో అద్భుతంగా ఎస్.ఎస్.రాజమౌళి ఆ ధారావాహికని తెరకెక్కించాడు. అందుకే ఇప్పుడు దేశంలోనే అగ్ర దర్శకుడిగా కొనసాగుతున్నాడు. ఆ ధారావాహికతోపాటు, నేను తీసిన ఎన్నో సినిమాల్లో భాగం పంచుకున్నారు ఈ సిరీస్ నిర్మాతలు సాయిబాబా, హేమంత్'. వాళ్ల అనుభవాన్నంతా మేళవించి, కొత్తతరం దర్శకుడు ప్రశాంత్, ఈటీవీ విన్‌తో కలిసి విజయవంతంగా 'కానిస్టేబుల్ కనకం' సిరీస్ రెండు సీజన్లను రూపొందించారు. ఈటీవీ విన్ కథాసుధలో నేనూ ఇప్పటివరకూ పది కథలు తీశాను. ఈటీవీ విన్ ప్రోత్సాహం ఎంతో ఉత్సాహాన్నిస్తుంది. 'బాహుబలి' సినిమాలకీ



కొనసాగింపుగా మూడో భాగం తీయాలని అడుగుతున్నారంతా. 'కానిస్టేబుల్ కనకం' సినిమాలు కూడా 'బాహుబలి' చిత్రాల్లాగా ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నా'' అన్నారు. నిర్మాత సి.అశ్వనీదత్ మాట్లాడుతూ ''కానిస్టేబుల్ కనకం విజయపరంపర ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నా'' అన్నారు. వర్ష బొల్లమ్మ మాట్లాడుతూ ''నటనకు ప్రాధాన్యమున్న ఇలాంటి పాత్రలే చేయండంటూ కోరుతున్నారు చాలా మంది. ఇలాంటి అరుదైన అవకాశాన్ని నాకు ఇచ్చిన నిర్మాతలు, ఈటీవీ విన్, దర్శకుడు ప్రశాంత్‌కి కృతజ్ఞతలు. ఈ సిరీస్ ప్రయాణాన్ని ఎంతగానో ఆస్వాదించా. ఓ నటిగా నాకెంతో తృప్తినిచ్చింది. ఛాప్టర్ 3 అందరితోపాటు నన్నూ ఆశ్చర్యపరిచింది. ఆ సినిమా కోసం కిక్‌బాక్సింగ్ నేర్చుకున్నా'' అన్నారు. మూడో భాగంగా రాబోతున్న సినిమా ప్రేక్షకులపై చాలా ప్రభావం చూపిస్తుందన్నారు దర్శకుడు. ఈటీవీ విన్ సాయికృష్ణ మాట్లాడుతూ ''సిరీస్ రెండు సీజన్‌లు అద్భుతమైన విజయాల్ని సాధించాయి.

# 38 ఏండ్ల ప్రస్థానం: సుధీరుడి ఉదయపు పాదయాత్ర

ఎల్బీనగర్, జనవరి 23 (భారత శక్తి): తన ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా ప్రజల కోసం, ప్రజా శ్రేయస్సు కోరి సూర్యుడి కంటే ముందుగా మన సుధీరుడు. నేటితో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మార్నింగ్ వాక్ ప్రారంభించి సరిగ్గా 38 సంవత్సరాలు పూర్తి చేసుకొని 39 వ సంవత్సరంలోకి అడుగుపెట్టడం జరిగింది.గత 38 సంవత్సరాల నుండి నిర్విరామంగా పలు సార్లు మార్నింగ్ వాక్ చేస్తు ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపారు.దానిలో భాగంగా శుక్రవారం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని బాంబు ట్రీ పార్క్ మరియు వనస్థలిపురం పోలీస్ స్టేషన్ వెనుక ఉన్న పార్కుల్లో పర్యటించి వాకర్స్ దగ్గర పలు సమస్యలను తెలుసుకున్నారు.ముందుగా ఉదయం 05.30 నిమిషాలకు బాంబు ట్రీ పార్క్ నందు వాకర్స్ తో పార్క్ నందు పాదయాత్ర చేస్తూ



పలు సమస్యలు తెలుసుకున్నారు.ముఖ్యంగా ఇట్టి ఓపెన్ జిమ్ నందు కొన్ని పరికరాలు విరిగిపోవడం జరిగిందని,మరికొన్ని వ్యాయాయం చేయకుండా ఉన్నాయని తెలిపారు. అలాగే అభివృద్ధి పనుల పేరిట కొన్ని నెలలు ఈ పార్క్ మూసివేయడం జరిగిందని,ఈ విషయాన్ని స్థానిక డివిజన్ భారాస అధ్యక్షులు చింతల రవికుమార్ కి తీసుకెళ్లగా వారు వెంటనే అట్టి విషయాన్ని సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలో హడావిడిగా పనులు చేసి రెండు,మూడు రోజులకు మళ్ళీ పార్క్ ప్రారంభం చేయడం జరిగిందని వాకర్స్ గుర్తు చేశారు.అలాగే పార్కులో అపరిశుభ్ర వాతావరణం నెలకొందని అన్నారు.అలాగే యోగ షెడ్డు కూడా పెద్దగా నిర్మించాలని,కాపలదారిగా ఒక వాచ్మెన్ కూడా నియమించాలని కోరారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, హెచ్ఎండీఏ అధికారులతో మాట్లాడి విరిగిపోయిన జిమ్ పరికరాల స్థానంలో నూతన పరికరాలు ఏర్పాటు చేస్తామని, నూతన వాచ్మెన్ ఏర్పాటు విషయంలో తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అలాగే యోగ షెడ్డు విషయంలో స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని తెలిపారు.అలాగే పార్కుల్లో అపరిశుభ్ర వాతావరణం ఉండకుండా చూస్తామని తెలిపారు.ఎల్బీ నగర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న పార్కులు దేశంలో మరెక్కడా లేవని అన్నారు.పార్కులు అభివృద్ధి చేసిన ఘనత మాదే అని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పార్కుల అభివృద్ధి విషయంలో తగు శ్రద్ధ చూపడం లేదని అన్నారు.అనంతరం రెండు పార్కుల్లో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ భారాస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్, కైసర్, మధుగౌడ్,సంజయ్,ఆనంద్ రాజ్,గుడాల రాజు, పీవీ.రావు, సలీం,శ్రీనివాస్ మరియు బాంబు ట్రీ పార్క్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మోహన్ గుప్తా, పతంజలి యోగ అధ్యక్షులు యాదయ్య,సెక్రటరీ గంగం శివశంకర్,యోగ గురువు శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి పలువురు వాకర్స్,యోగా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మరో రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించిన శివాలి

* **ఇప్పటివరకు 23 గిన్నిస్ రికార్డులతో పాటు 15 అసిస్ట్, 15 యూనిక్ వరల్డ్ రికార్డులు**

సంగారెడ్డి, భారతశక్తి ప్రతినిధి, జనవరి 23: హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిని శివాలి జోహ్రి శ్రీవాస్తవ (స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, 20162020 బ్యాచ్ సీఎస్ఈ), ఆమె తల్లిదండ్రులు కవితా జోహ్రి శ్రీవాస్తవ, అనిల్ శ్రీవాస్తవలతో కలిసి ప్రపంచంలోనే అతిపెద్ద ఓరిగామి ప్రదర్శన (4,700 కుందేళ్ళు, 3,500 తాబేళ్లు) చేసి మరో రెండు సరికొత్త గిన్నిస్ వరల్డ్ రికార్డులను సాధించారు. ఈ తాజా విజయంతో, శివాలి మొత్తం 23 గిన్నిస్ వరల్డ్ రికార్డులకు చేరుకుని, మనదేశంలో అత్యధిక సంఖ్యలో గిన్నిస్ రికార్డులు కలిగి ఉన్న వ్యక్తిగా నిలిచారు.గతంలో శివాలి 21 గిన్నిస్ రికార్డులు సాధించిన విషయం విదితమే. వాటిలో 1,251 చేతితో తయారు చేసిన కాగితపు బొమ్మలు, 7,011 క్విల్డ్ పువ్వులు, 2,111 పేపర్ క్విల్డ్ బొమ్మలు, 6,132 ఓరిగామి సిట్రస్ పండ్లు, 6,500 ఓరిగామి గబ్బిలాలు, 6,001 ఓరిగామి తిమింగలాలు, 2,100 పెంగ్విన్లు, 6,132 సిట్రస్ పండ్లు, 6,001 తిమింగలాలు, 2,500 పెంగ్విన్లు, 1,993 మాపుల్ ఆకులు, 6,500 గబ్బిలాలు, 5,500 కార్లు, 3,400 డైనోసార్లు, 1,900 కుక్కలు, 3,400 నెమళ్ళు, 3,200 పందులు, 4,400 చొక్కాలు, 2,200 క్విల్డ్ బొమ్మలు, 3,200 సీల్స్, 3,400 రిబ్బన్ టైలు




వంటివి ఉన్నాయి.ఇవేగాక, 15 అసిస్ట్ వరల్డ్ రికార్డులు, 15 యూనిక్ వరల్డ్ రికార్డులను కూడా శివాలి సాధించి, తన అసమానమైన సృజనాత్మకత, పట్టుదల, కళ పట్ల మక్కువను ప్రదర్శిస్తోంది.గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, గణిత శాస్త్ర ఆచార్యుడు డాక్టర్ డి. మల్లికార్జునరెడ్డి, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు శివాలి అసాధారణ విజయాలను ప్రశంసించి, అభినందనలు తెలియజేశారు.

## ఉపాధి కూలీల నోట్లో మట్టి కొడుతున్న మోడీసర్కార్

* **కేంద్రం నిధులు తగ్గించి పని దినాలు పెంచడం ఎలా సాధ్యం**
* **మహాత్మ గాంధీ పేరు తొలగింపు రాజకీయ రాక్షస క్రీడ**
* **పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి**
* **కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి**




ఆదిలాబాద్ జిల్లా, జనవరి 23 (భారత శక్తి ): కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చుతూ, పని దినాల పెంపు పేరు చెప్పి నిధులు తగ్గించి ఉపాధి కూలీల కడుపులో మట్టి కొడుతున్నదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల విమర్శించారు. బోథ్ మండలంలోని ధన్నూర్ బి గ్రామపంచాయతీ పరిధిలోని కండిగుట్ట వద్ద ఉపాధి హామీ కూలీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాలపై భారం పెంచుతూ, ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి, సాంకేతికత పేరుతో నిధులు నిలుపుదల చేస్తూ పలు రకాలుగా కూలీలపై భారాన్ని పెంచుతున్నారని, నూతన చట్టంలో డిమాండ్ రహిత పని విధానాన్ని, అధికారులు గ్రామాలలో పనులు సూచించడాన్ని, ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకం కింద మార్చడం అంటే పార్లమెంట్ కు సంబంధం లేకుండా ఇష్టారితిన మార్పులు చేర్పులు చేసే అవకాశం ఈ ప్రభుత్వం కల్పించిందని లోపలను సవరించాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో నుండి రాజకీయ దురుద్దేశం గానే మహాత్మా గాంధీ పేరును, ఉపాధి చట్టానికి తూట్లు పోలుస్తూ రాజకీయ రాక్షసక్రీడను బిజెపి ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు. రాజకీయ సైద్ధాంతిక అవగాహన భావజాలాల పేరిట పేద బడుగు బలహీన వర్గాల హక్కులను కాలరాయడం మంచిది కాదని, ఉపాధి హామీ చట్టాన్ని సవరించే వరకు, పాత పద్ధతిలో కొనసాగించేంతవరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## తిర్లాపురం క్వారీలో వ్యక్తి మృతి పై జిల్లా అధికారులకు ఫిర్యాదు

- **రేణుక అక్షర మహిళ మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ**


మణుగూరు, జనవరి 23 (భారతశక్తి): మండల పరిధిలోని తిర్లాపురం పంచాయితీలో గల విజయనగరం ఇసుక ర్యాంపులోని జేసిబి ఆపరేటర్ ఈ నెల 10న అనుమానాస్పదంగా ఇసుక ర్యాంపు వద్ద గోదావరిలో పడి మృతి చెందాడని రేణుక అక్షర మహిళ మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ జిల్లా కలెక్టర్ కు, ఎస్పీకి వ్రాత పూర్వకంగా శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు ప్రకటనలో తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి అమాయకులను వలసలు తీసుకువచ్చి వెట్టి చాకిరి చేయిస్తున్నారని మండిపడ్డారు.



పొట్టకూటి కోసం వచ్చిన జార్ఖండ్ నుంచి వచ్చిన వ్యక్తి మృతికి సంబంధించిన వివరాలు, కాంట్రాక్టర్లపై చర్యలు ప్రభుత్వ అధికారులు తీసుకోలేదన్నారు. ఈ విషయమై పునర్విచారణ జరిపించాలని శుక్రవారం రేణుక అక్షర మహిళ మండలి సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ ఉన్నత అధికారికి ఫిర్యాదు చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సీనియర్ నాయకులు ఎండి షబానా, కోరి శ్యామల, రెడ్డిబోయిన రేణుక, కన్నాపురం వసంత, కన్నపురం శైలజా, బడిశా పార్వతి, దెరంగుల సుజత, సౌజన్య డాకూరి, ఉమ్మడి ఖమ్మం జిల్లా బీసీ సంఘము అధ్యక్షులు బుర్ర సోమేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ శిశు మందిర్ లో ఘనంగా వసంత పంచమి సామూహిక అక్షరాభ్యాస వేడుకలు

ఆదిలాబాద్ జిల్లా, జనవరి 23 (భారత శక్తి ): ఇచ్చోడ మండల కేంద్రము లోని స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల లో సామూహిక అక్షరాభ్యాస వేడుకలు ఘనంగా నిర్వహించారు.వేద పండితులతో హోమం నిర్వహించి చిన్నారులకు సామూహిక అక్షర శ్రీకారం చేయించారు.ముఖ్య వక్తగా పాల్గొన్న విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీ బొడ్డు బోజన్న గారు మాట్లాడుతూ సరస్వతీ అమ్మవారి జన్మదినమైన ఈ వసంత పంచమి రోజున బ్రహ్మ,విష్ణు, మహేశ్వరులు ఈ రోజే విద్యా బుద్దులు నేర్చుకొనుటకు శ్రీకారం పొందారని ఇలాంటి ప్రత్యేకమైన పుణ్య దినాన అక్షరాభ్యాసం చేయించు కొన్న వారికి విద్యా బుద్దులు సరస్వతీ దేవి కృపా,కటాక్షాలు పొందుతారని అన్నారు. వేద మంత్రాలతో హోమము నిర్వహించిన అనంతరం 3 నుండి 5 సంవత్సరాల



పిల్లలకు వేద పండితులు గౌతమ్ దేశ్ పాండే గారు అక్షరాభ్యాసం చేశారు.35 మంది చిన్నారులకు అక్షరభ్యాసం చేయించారు. ఆధ్యాత్మికవేత్త మిట్టపల్లి శంకరయ్య,పాఠశాల కమిటీ సభ్యులు రాజేందర్,సుదర్శన్, ప్రధానాచార్యులు సంతోష్ కుమార్ ఆచార్యులు భారతి,ఉషారాణి,సుజాత,మంజుల,శంకర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసాలు

గుమ్మడిదల,భారతశక్తి ప్రతినిధి (జనవరి 23): సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల ప్రాథమిక పాఠశాలలో వసంత పంచమి వేడుకలను మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నం శెట్టి మౌనిక ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిన్నారుల చేత సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం చేయించారు .వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య సరస్వతీ మాత పూజ నిర్వహించి చిన్నారులకు అక్షరాలు దిద్దించారు. అక్షరాభ్యాస మహోత్సవంలో సరస్వతీ అమ్మవారి వద్ద పూజ చేయించిన పలక, బలపం తదితర వాటిని చిన్నారులకు అందించారు ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మాజీ సర్పంచ్ తులసీదాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, మాద నర్సింలు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అండగా ఎంఎన్ఆర్

సంగారెడ్డి, భారత శక్తిప్రతినిధి, జనవరి 23: ఎంఎన్ఆర్ యువసేన వ్యవస్థాపకుడు మూడు చింతల నరేందర్ రెడ్డి అన్న అంటే నేనున్నానని ఎప్పుడు ఏ సమయంలోనైనా సాయానికి ముందుకు వచ్చి ఆపత్కాలంలో అభాగ్యులకు, పేదలకు, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ సాయం చేస్తూ ఆదుకుంటున్నారు. గురువారం నాడు గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని ఎస్సీ కాలనీ చెందిన పల్లె మల్లమ్మ అనారోగ్యంతో మృతిచెందగా తన కుమారుడు పల్లె నాగేష్ కు ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబానికి అండగా నిలిచి నేను ఉన్నానని ధైర్యం ఇచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు..ఆయనతోపాటు మాజీసర్పంచులు ఇందెల సురేందర్ రెడ్డి, మండలి తులసిదాస్



మరియు ఆకుల ఆంజనేయులు, రామా గౌడ్, తుడుం శీను, రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, కర్ణాకర్, సంతోష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, హరీష్, అజార్, అశోక్, యాదగిరి మహమ్మద్ నర్సింలు రమేష్, దప్పు శీను, సుధాకర్, సురేష్, సాయి, లింగం తదితర నాయకులు పాల్గొన్నారు.

## వాటర్ గ్రిడ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

* **జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

వైయస్సార్ కడప జిల్లా, జనవరి 23 (భారత శక్తి): చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి పులివెందుల నియోజకవర్గ గ్రామాలకు తాగునీరందించే వాటర్ గ్రిడ్ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత నీటిపారుదల ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఛాంబర్లో పులివెందుల వాటర్ గ్రిడ్ పనుల పురోగతిపై రెవెన్యూ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, సంబంధిత ఇంజనీరింగ్, ఆర్ అండ్ బి అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గ



పరిధిలోని అన్ని ప్రాంతాలకు ఎలాంటి కొరత లేకుండా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి పులివెందుల వాటర్ గ్రిడ్ పథకం ద్వారా తాగునీటి సదుపాయం, అలాగే గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు నీటి కొరత లేకుండా ప్రణాళికలు రూపొందించి ప్రాజెక్టు పనులను కూడా దాదాపు పూర్తి చేసి నిర్వహణలోకి తీసుకురావడం జరిగిందన్నారు. పులివెందుల నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో సమృద్ధిగా తాగునీరు అందేలా పెండింగ్ లో ఉన్న తాగునీటి సరఫరా పనులను తక్షణమే పూర్తి చేసి ప్రారంభోత్సవంకు సిద్ధం చేసేలా దృష్టి సారించాలన్నారు. అందుకు సంబంధించి చేపట్టాల్సిన పనులకు ఇంకా ఏవైనా అవసరమైన వనరులను సమకూర్చుకుని తక్షణమే పూర్తి చేయాలన్నారు. కాగా కేంద్ర జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ.480 కోట్ల వ్యయంతో చేపట్టిన వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు ద్వారా పులివెందుల నియోజకవర్గంలో 299 గ్రామ పంచాయతీలలోని జనాభాకు మంచి నీటిని నిరంతరాయముగా నీరు అందించే ఉద్దేశ్యంతో పులివెందుల వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. వచ్చే నెల లోపు అసంపూర్తి పనులను తక్షణమే పూర్తి చేయాలని సంబందిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

# పేదల వేడుకలకు వేదిక.. ఎన్‌బీటీ నగర్ ఫంక్షన్ హాల్!

* **ఖైరతాబాద్‌లో అతిపెద్ద G+2 మల్టీ పర్పస్ హాల్ ప్రారంభం..**
* **పది కోట్ల వ్యయంతో సకల వసతుల కల్పన ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి**



బంజారాహిల్స్, జనవరి 23 (భారత శక్తి): నగరంలోని ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలో పేద, మధ్యతరగతి ప్రజల సామాజిక అవసరాల కోసం నిర్మించిన అతిపెద్ద 'ఎన్‌బీటీ నగర్ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్' అందుబాటులోకి వచ్చింది. వసంత పంచమి శుభదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఈ భారీ భవనాన్ని (G+2) రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సుమారు రూ.10 కోట్ల వ్యయంతో అన్ని హంగులతో ఈ ఫంక్షన్ హాల్‌ను నిర్మించారు.

**పదేళ్ల పోరాటం.. పేదల స్వప్నం**

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, హైదరాబాద్ వంటి ఖరీదైన ప్రాంతంలో పేదలకు ఉపయోగపడేలా ఇంతటి విశాలమైన హాల్ నిర్మించడం హర్షణీయమన్నారు. "ఈ ఫంక్షన్ హాల్ కేవలం వివాహాలకే కాకుండా, మహిళా సంఘాల సమావేశాలకు, విద్యార్థుల కార్యక్రమాలకు వేదికగా నిలుస్తుంది. ఎన్నో అవాంతరాలను అధిగమించి మేయర్ విజయలక్ష్మి ఈ ప్రాజెక్టును పూర్తి చేయడం అభినందనీయం" అని ఆయన కొనియాడారు. అనంతరం మేయర్‌ను మంత్రి శాలువాతో సత్కరించారు.

* **అభివృద్ధికి నిదర్శనం: మేయర్ విజయలక్ష్మి**

మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. ఈ హాల్ నిర్మాణం తన పదేళ్ల సుదీర్ఘ పోరాట ఫలితమని భావోద్వేగానికి లోనయ్యారు. ప్రజా ప్రభుత్వం సహకారంతో ఈ కల సాకారమైందని తెలిపారు. కేవలం భవన నిర్మాణమే కాకుండా, నగరంలోని 15 లక్షల మంది మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్చి, వారికి నైపుణ్య శిక్షణ ఇవ్వడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆమె వివరించారు. బంజారాహిల్స్ డివిజన్‌లో ఇటీవల రూ.10 కోట్లతో సీసీ రోడ్ల పనులు కూడా చేపట్టినట్లు గుర్తుచేశారు.

* **బస్తీల్లోనే తొలిసారి..**

ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, హైదరాబాద్‌లోని బస్తీ ప్రాంతాల్లో ఇంత పెద్ద ఫంక్షన్ హాల్ ఉండటం ఇదే మొదటిసారని పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ, మేయర్‌తో కలిసి ఐదేళ్లుగా నగరాభివృద్ధికి సోదరీమణుల్లా కృషి చేశామని తెలిపారు.

**ఈ కార్యక్రమంలో హాజరైన ప్రముఖులు**

ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, జోనల్ కమిషనర్ ప్రియాంక, స్థానిక నాయకులు మరియు కార్పొరేటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# క్షతగాత్రుడి బంగారు గొలుసు మాయం చేసిన జీవన్ హాస్పిటల్ సిబ్బంది

ఎల్బీనగర్, జనవరి 23 (భారత శక్తి): ఆక్సిడెంట్ అయ్యి గాయాలతో ప్రాణపాయ, అపస్మారక స్థితిలో ఉన్న క్షతగాత్రుడి మెడలో బంగారు గొలుసు మాయం చేసిన హాస్పిటల్ సిబ్బంది తీరు హాస్యాస్పదంగా ఉందని భాదితుడి కుటుంబసభ్యులు ఆందోళన వ్యక్తపరిచారు. భాధితుడి స్నేహితుడు జరుపుల నవీన్ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం సరూర్ నగర్ సీఐ సైదిరెడ్డి తెలిపిన వివరాలు ...గత శనివారం కర్మాన్ ఘాట్ పరిధిలోని గ్రీన్ పార్క్ కాలనీ వద్ద ఉన్న ఎస్బిఐ ఏటిఎం వద్ద జరిగిన ఆక్సిడెంట్ లో కూరగాయల హోల్ సేల్ వ్యాపారి డి. సునీల్ కుమార్ కు ఆక్సిడెంట్ అయ్యి గాయలయ్యాయి. పక్కనే ఉన్న జీవన్ హాస్పిటల్ లో ప్రథమ చికిత్స కోసం చేర్పించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం గ్లోబల్ హాస్పిటల్ కు తరలించే సమయంలో క్షతగాత్రుడి మెడలో ఉన్న 2 తులాల 2 గ్రాముల బంగారు గొలుసు మాయం చేశారని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు అందిందని సరూర్ నగర్ సీఐ సైదిరెడ్డి తెలిపారు.

# జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరిస్తే ప్రభుత్వాలకు పతనం తప్పదు

* **టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య హెచ్చరిక.**
* **సూర్యాపేటలో ఘనంగా జిల్లా నాలుగో మహాసభ**
* **జిల్లా అధ్యక్షుడిగా పాల్వాయి జానయ్య ఎన్నిక**




సూర్యాపేట ప్రతినిధి, జనవరి 23 (భారత శక్తి) : సమాజ హితం కోసం నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్టుల సమస్యలను నిర్లక్ష్యం చేసే ఏ ప్రభుత్వానికైనా పతన కాలం సమీపించినట్లేనని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య హెచ్చరించారు. శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని భాస్కర్ ఇన్ ప్యాలెస్‌లో నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాలుగవ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ వ్యవస్థలను మేల్కొలిపే జర్నలిస్టుల జీవితాలు ప్రస్తుతం అగమ్యగోచరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**వృత్తి భద్రత కల్పించాలి**

జర్నలిస్టుల వృత్తి అత్యంత క్లిష్టంగా మారిందని, వారి సంక్షేమం మరియు భద్రత చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉందని సోమయ్య స్పష్టం చేశారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం టీడబ్ల్యూజేఎఫ్ నిరంతరం పోరాడుతుందన్నారు. అనంతరం ఐఎఫ్డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ.. జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర కోకన్వీనర్ బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న జర్నలిజం గౌరవాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.

**నూతన కార్యవర్గ ఎన్నిక**

ఈ మహాసభలో సూర్యాపేట జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జిల్లా అధ్యక్షుడు: పాల్వాయి జానయ్య
జిల్లా కార్యదర్శి: ముశం హరిప్రసాద్
కోశాధికారి: తాందారపల్లి శ్రీనివాస్
ఎలక్ట్రానిక్ మీడియా విభాగం: లింగాల సాయి గౌడ్ (అధ్యక్షుడు), నందిపాటి సైదులు (కార్యదర్శి). నాయకత్వ బాధ్యతలు చేపట్టిన పాల్వాయి జానయ్య మాట్లాడుతూ.. జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని కోరారు. అనంతరం సభ్యులకు ఇన్సూరెన్స్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తన్నీరు శ్రీనివాస్, కుడితాడి బాపురావు, జి. వెంకటేశ్వర్లు, టి. సంతోష్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.




## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి
# నిర్వహించిన బీజేపీ నాయకులు

ఎల్బీనగర్, జనవరి 23 (భారత శక్తి): దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, అజేయ దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ గడ్డిఅన్నారం డివిజన్ ఆధ్వర్యంలో వివేకానంద నగర్ బస్సు స్టాప్ వద్ద జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గడ్డిఅన్నారం డివిజన్ బీజేపీ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి హాజరై, నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశ స్వాతంత్ర్యానికి తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు. ఆయన చూపిన ధైర్యం, త్యాగం, దేశభక్తి ప్రతి భారతీయుడికి, ముఖ్యంగా యువతకు స్ఫూర్తిదాయకం. దేశం కోసం పోరాడిన నేతాజీ ఆశయాలను మనందరం మన జీవితాల్లో ఆచరించాలని అన్నారు.అలాగే, స్వాతంత్ర్య సమరంలో నేతాజీ చేసిన పాత్రను, ఆజాద్ హింద్ ఫౌజ్ ద్వారా దేశంలో జాతీయ చైతన్యాన్ని ఎలా రగిలించారో ఈ సందర్భంగా గుర్తు చేశారు. బీజేపీ ప్రభుత్వం నేతాజీ వంటి మహనీయుల చరిత్రను ప్రజలకు చేరువ చేయడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చిలకూరి రామ్ రెడ్డి, మురళి, ఏనుగు శ్రీధర్ రెడ్డి, సుబ్బారెడ్డి, సుజాత, సురేందర్ రెడ్డి, కేశవ్, సిరి రెడ్డి, ఒట్టే రాజు, రూప్లాల్, శిరీష, సతీష్ చారీ, బాబు చౌదరి, రత్నం, వివేక్ చారీ, వంశీ యాదవ్, గిరీష్, శ్రీకాంత్, పవన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మెగా పేరెంట్స్ అధ్యాపకుల సమావేశం



ఎల్బీనగర్, జనవరి 23 (భారత శక్తి): ప్రభుత్వ జూనియర్ కళాశాల సరూర్ నగర్ (రంగారెడ్డి జిల్లా) నందు ఇంటర్మీడియట్ డైరెక్టర్ (తెలంగాణ) యొక్క సూచనతో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ మెగా సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో విచ్చేసి సమావేశాన్ని విజయవంతం చేశారు.అలాగే గతంలో ఈ కళాశాలలో విద్యను అభ్యసించి ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్న ఐదుగురు పూర్వ విద్యార్థులకు సంబంధించి వాల్ ఆఫ్ ఫేమ్ ను తయారుచేసి, వారిని కళాశాలకు ఆహ్వానించి వారి యొక్క అనుభవాలను, సూచనలను విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియపరచడం జరిగింది. అలాగే ఆ ఐదుగురిని కళాశాల తరుపున ఘనంగా సన్మానించడం జరిగినది. ప్రస్తుతం కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ, ఇంత చక్కని విద్యను తమ పిల్లలకు అందిస్తున్న ప్రిన్సిపల్ అనురాధను, అధ్యాపకులను అభినందించారు. వారి వారి వ్యక్తిగత పరిస్థితులను గురించి తెలియజేస్తూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. అయినా ఇక్కడ అధ్యాపకులు చూపిస్తున్న ఆదరాభిమానాలకు వారెంతో సంతోషించారు. తర్వాత కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ, విద్యార్థులకు చదువు ఒక్కటే ముఖ్యమని, చదువే వారి భవిష్యత్తును మార్చగలదని విలువైన సూచనలు ఇచ్చారు. తర్వాత ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి అనురాధ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిలో లెక్చరర్లది ఎంత ప్రాధాన్యత ఉంటుందో, తల్లిదండ్రులది కూడా అంతే ప్రాముఖ్యత ఉంటుందనీ, తల్లిదండ్రులు ఎల్లప్పుడూ కళాశాలను సందర్శిస్తూ వారి వారి పిల్లల ప్రోగ్రెస్ ను గురించి తెలుసుకొని,కావాల్సిన తగు సూచనలను సలహాలను ఇవ్వవలెనని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# బద్వేల్ నియోజకవర్గం దద్దరిల్లెలా టి.డి.పి యువనాయకులు చెరుకూరి రవి నాయుడు అద్వర్యం లో నారా లోకేష్ జన్మదిన వేడుకలు



పోరుమామిళ్ళ (భారతశక్తి ప్రతినిధి) జనవరి 23 : పోరుమామిళ్ల మండలంలోని కమ్మవారి పల్లె చెరుకూరి గ్రాండ్ లాడ్జి దగ్గర 23 శుక్రవారం మంత్రి వర్యులు గౌరవనీయులు నార చంద్ర బాబు నాయుడు గారి కుమారుడు లోకేష్ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని చెరుకూరి రవినాయుడు అధ్వర్యములో ఘనంగా జన్మదిన వేడుకలు జరుగుటకు అన్నీ ఎర్పాట్లు సిద్ధమయ్యాయని చెరుకూరి రవి నాయుడు గారు తెలియజేసారు, కేక్ కట్టింగ్ కి జిల్లా నాయకులు, నియోజక వర్గ నాయకులు అలాగే మండల నాయకులు, టిడిపి కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గోననున్నారని,మినీ మహానాడు ను గుర్తుచేసుకునేలా లోకేష్ అన్న గారి పుట్టిన రోజు వేడుకలు జరుగనున్నాయి, కావున బద్వేలు నియోజక వర్గ టిడిపి కార్యకర్తలు, నాయకులు, ప్రజలు,అందరు పాల్గోని మీ అందరి కోరకు ఏ ర్పాటు చేసినటువంటి ప్రేమ విందును ఆరగించి జన్మదిన వేడుకలను జయప్రదం చేయవలసినదిగా కోరుచున్నాము,అందరు ఆహ్వానితులే అని తెలియజేయుచున్నాము అని అన్నారు.

# గడ్డిఅన్నారం డివిజన్ అభివృద్ధికి జిహెచ్ఎంసి నుంచి ₹80 లక్షల నిధులు మంజూరు..

* **పనులను వెంటనే ప్రారంభించాలి – గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి**



ఎల్బీనగర్, జనవరి 23 (భారత శక్తి): గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి శుక్రవారం జిహెచ్ఎంసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్తీక్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిహెచ్ఎంసి నిధులతో గడ్డిఅన్నారం డివిజన్‌కు మొత్తం ₹80 లక్షల నిధులు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఆ నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. ఈ మేరకు డివిజన్‌లోని వివిధ సమస్యలను వివరించిన వినతిపత్రాన్ని ఇంజనీర్ కి అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని సాహితీనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌కు ఒక అదనపు ఫ్లోర్ నిర్మించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కమలా నగర్ కాలనీ పార్క్ వద్ద కమాన్ నిర్మాణం చేపట్టడంతో పాటు, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని జిమ్ ఎక్విప్మెంట్స్ ఏర్పాటు చేయాలని కోరారు. వివేకానంద నగర్ బస్ స్టాప్ నుంచి కృష్ణా నగర్ గ్రేవ్‌యార్డ్ వరకు ఉన్న ఫుట్‌పాత్‌ను తొలగించి, ఆ రోడ్డును సుందరీకరణ చేయాలని సూచించారు.

**₹41.00 లక్షలతో చేపట్టే పనులు..**

మాతా లక్ష్మీ నగర్‌లో షార్ప్ కిడ్స్ స్కూల్ నుండి జోనల్ ఆఫీస్ రోడ్ వరకు బీటీ రోడ్డు రీకార్పెటింగ్
నేతాజీ నగర్‌లో డెంటల్ కాలేజ్ రోడ్ నుండి జోనల్ ఆఫీస్ రోడ్ వరకు బీటీ రోడ్డు రీకార్పెటింగ్.

**₹39.00 లక్షలతో చేపట్టే పనులు..**

కృష్ణా నగర్‌లో వివిధ ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణం
శ్రీనగర్ కాలనీ జంక్షన్ పరిధిలో పలు ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణం.ఈ అభివృద్ధి పనుల వల్ల గడ్డిఅన్నారం డివిజన్‌లో మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడతాయని కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని జిహెచ్ఎంసి అధికారులను ఆయన కోరారు.

# మా వైపు నుంచి ప్రయత్నిస్తున్నాం... బ్యాంకర్లు కూడా సహకరించాలి

అమరావతి, జనవరి 23 (భారత శక్తి): "టిడ్కో ఇళ్ల విషయంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్ల వేలాది మంది లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించి, పేదలకు అండగా నిలిచేందుకు మా ప్రభుత్వం తరపున శాయశక్తులా ప్రయత్నిస్తున్నాం. లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసే విషయంలో ఉన్న సాంకేతిక ఇబ్బందులను తొలగించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ క్రమంలో బ్యాంకర్లు కూడా ఉదారంగా వ్యవహరించి మాకు సహకరించాలి..." అని ముఖ్యమంత్రి చంద్రబాబు బ్యాంకర్లకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడమే తమ లక్ష్యమని, ఇందుకు బ్యాంకులు పూర్తి స్థాయిలో భాగస్వామ్యం కావాలని ఆయన ఆకాంక్షించారు. దావోస్ పర్యటనను విజయవంతంగా ముగించుకుని శుక్రవారం రాష్ట్రానికి చేరుకున్న ముఖ్యమంత్రి, ఏమాత్రం విశ్రాంతి తీసుకోకుండా నేరుగా సచివాలయంలో జరిగిన 233, 234వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల (ఎస్ఎల్‌బీసీ) సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా 202526 వార్షిక రుణ ప్రణాళిక అమలు, ఎంఎస్ఎంఈలు, వ్యవసాయ రుణాల తీరుతెన్నులపై సుదీర్ఘంగా సమీక్షించారు.

**ఎంఎస్ఎంఈలే ఆర్థిక ప్రగతికి ఇంజిన్లు**

రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) బలోపేతం కావడం అత్యంత ఆవశ్యకమని సీఎం స్పష్టం చేశారు. అభివృద్ధి ఫలాలు సమాజంలోని అట్టడుగు వర్గాలకు చేరాలంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందన్నారు. "బలహీన వర్గాలకు చేయూతనిచ్చే ఎంఎస్ఎంఈలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వండి. వీటిని ప్రోత్సహిస్తే ప్రాథమిక రంగంతో పాటు పారిశ్రామిక, సేవా రంగాలు కూడా సమాంతరంగా అభివృద్ధి చెందుతాయి. పేద, ధనికుల మధ్య అంతరాలు తగ్గాలంటే బడుగు వర్గాలకు ఆర్థిక చేయూత అందాలి," అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఇప్పటివరకు ఎంఎస్ఎంఈలకు రూ. 95,714 కోట్ల మేర రుణాలు జారీ చేసినట్లు బ్యాంకర్లు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు.

**నమ్మకమే పెట్టుబడి... బ్రాండింగే బలం**

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గాడి తప్పిందని, విచ్చలవిడిగా అప్పులు తేవడం వల్ల వడ్డీ భారం పెరిగిందని సీఎం గుర్తు చేశారు. అయితే, ప్రస్తుతం తమ ప్రభుత్వంపై ఉన్న క్రెడిబిలిటీ కారణంగా తక్కువ వడ్డీలకే రుణాలు తెచ్చుకునే వెసులుబాటు కలిగిందన్నారు. "క్రెడిబిలిటీ, బ్రాండింగ్‌కు మేం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. రాష్ట్రంలో రూ.2 లక్షల కోట్ల మేర రుణాలను రీషెడ్యూల్ చేసుకునే అవకాశం ఉంది. ఇప్పటి వరకు రూ.49 వేల కోట్ల రుణాలను రీషెడ్యూల్ చేయడం ద్వారా రూ.1108 కోట్ల మేర ఆదా చేసుకోగలిగాం," అని సీఎం వివరించారు. ప్రజలకు భరోసా ఇచ్చేలా పాలన సాగుతోందని, బ్యాంకర్లు కూడా అదే నమ్మకంతో ముందుకెళ్లాలని సూచించారు.

**రైతులకు, డ్వాక్రా మహిళలకు దన్ను**

వ్యవసాయ రంగానికి సంబంధించి ఇప్పటివరకు రూ. 2.96 లక్షల కోట్ల రుణాలు ఇచ్చినట్లు బ్యాంకర్లు వెల్లడించారు. అయితే, కౌలు రైతులకు, ప్రకృతి సేద్యానికి మరింత ప్రోత్సాహం అందించాలని సీఎం కోరారు. "డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసిన విధంగానే, ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను (FPOs) తీర్చిదిద్దాలి. వన్ ఫ్యామిలీవన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానంతో ముందుకెళుతున్నాం. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లే పరిస్థితి రాకూడదు" అని సీఎం స్పష్టం చేశారు. అలాగే, డ్వాక్రా గ్రూపుల బ్యాంక్ ఖాతాలపై ప్రస్తుతం 15 రకాల ఛార్జీలు వేస్తున్నారని, వీటిని తగ్గించి మహిళలకు ఊరట కల్పించాలని బ్యాంకర్లను ఆదేశించారు.

**ఇన్నోవేషన్ హబ్‌కు బ్యాంకుల క్యూ**

రాష్ట్రంలో స్టార్టప్‌ల ప్రోత్సాహానికి ఏర్పాటు చేస్తున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు బ్యాంకులు పెద్ద ఎత్తున మద్దతు తెలపడంపై సీఎం హర్షం వ్యక్తం చేశారు. అమరావతిలోని ప్రధాన హబ్‌కు యూనియన్ బ్యాంక్, రాజమండ్రికి ఎస్బీఐ, అనంతపురానికి కెనరా బ్యాంక్, విశాఖకు పంజాబ్ నేషనల్ బ్యాంక్, తిరుపతికి ఇండియన్ బ్యాంక్, విజయవాడకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులు సహకారం అందిస్తున్నాయని బ్యాంకర్లు తెలిపారు. లీడ్ బ్యాంకుగా వ్యవహరిస్తున్న యూనియన్ బ్యాంక్, తన సీఎస్సార్ నిధుల నుంచి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు రూ. 10 కోట్లు విరాళం ప్రకటించింది. అమరావతిని ఫైనాన్స్ హబ్‌గా మార్చేందుకు బ్యాంకులు తమ కార్యాలయాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సీఎం కోరారు. భూ రికార్డుల ప్రక్షాళన, క్యూఆర్ కోడ్ ఆధారిత పట్టాదార్ పాస్ పుస్తకాల జారీ ప్రక్రియను వివరించిన సీఎం, బ్యాంకులు కూడా ఖాతాల నిర్వహణలో క్యూఆర్ కోడ్ విధానాన్ని పరిశీలించాలని సూచించారు. ఇకపై జరిగే ఎస్ఎల్బీసీ సమావేశాలకు జిల్లాల కలెక్టర్లను కూడా ఆహ్వానించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, సీఎస్ విజయానంద్, వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎంత ఎదిగినా నా బిడ్డవే..
## లోకేశ్‌కు తల్లి భువనేశ్వరి ఎమోషనల్ బర్త్‌డే విషెస్

అమరావతి, జనవరి 23 (భారత శక్తి): ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ ఇవాళ తన పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయనకు రాజకీయ, సినీ రంగాల ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అయితే, తనయుడి పుట్టినరోజున తల్లి నారా భువనేశ్వరి సోషల్ మీడియా వేదికగా పంచుకున్న ప్రేమపూర్వక సందేశం అందరినీ ఆకట్టుకుంటోంది. 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా లోకేశ్‌కు భువనేశ్వరి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఓ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. "కొడుకు ఎంత ఎదిగినా తల్లికి మాత్రం బిడ్డగానే కనిపిస్తాడు అంటారు. లోకేశ్‌ను చూస్తున్నప్పుడు కూడా నిన్న మొన్నటి వరకు నా చేతుల్లో ఆడుకున్న పిల్లాడేనా అనిపిస్తుంది. ఆ పిల్లాడే ఇప్పుడు మంత్రిగా బాగా పనిచేసి అందరి ప్రశంసలు అందుకుంటుంటే ఎంతో సంతోషంగా ఉంటుంది. నాన్నా లోకేశ్... నీకు పుట్టినరోజు శుభాకాంక్షలు. ఇలాంటి మరెన్నో పుట్టిన రోజులను నువ్వు ఆనందంగా, ఆరోగ్యంగా జరుపుకోవాలని మనసారా ఆశీర్వదిస్తున్నాను" అని భువనేశ్వరి తన పోస్టులో పేర్కొన్నారు. తల్లిగా తన కుమారుడి ఎదుగుదలను చూసి భువనేశ్వరి పడుతున్న ఆనందం ఈ పోస్టులో స్పష్టంగా కనిపిస్తోందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

# థాంక్యూ పవనన్నా... నీ మాటలే నాకు బలం

హైదరాబాద్, జనవరి 23 (భారత శక్తి): రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. లోకేశ్ అందిస్తున్న సేవలను కొనియాడుతూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టగా, అందుకు లోకేశ్ వినమ్రంగా స్పందించి ధన్యవాదాలు తెలియజేశారు. ఇవాళ (జనవరి 23) మంత్రి లోకేశ్ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ పవన్ కల్యాణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. "రాష్ట్ర విద్యా వ్యవస్థలో భావి తరాల ప్రయోజనాలకు అనుగుణంగా మార్పులు తీసుకురావడంలో లోకేశ్ గారు ముందున్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సుహృద్భావ వాతావరణం కల్పిస్తూ, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్రంలో ఐటీ సంస్థల స్థాపనకు కృషి చేస్తూ, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రజలకు సేవ చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లేందుకు ఆయనకు భగవంతుడు మరింత శక్తిని, సుఖసంతోషాలను అందించాలని ప్రార్థిస్తున్నాను" అని పవన్ పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ శుభాకాంక్షలపై నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "మీ ఆత్మీయ శుభాకాంక్షలకు, ప్రోత్సాహానికి చాలా ధన్యవాదాలు పవన్ అన్న. మీ ప్రోత్సాహకర మాటలు నా సంకల్పానికి మరింత బలాన్నిచ్చాయి. అర్థవంతమైన విద్యా సంస్కరణలు, బలమైన పారిశ్రామిక వాతావరణం, మన యువతకు మెరుగైన అవకాశాల కోసం నా కృషిని కొనసాగిస్తాను. మీ ఆశీస్సులు, మార్గనిర్దేశానికి నా కృతజ్ఞతలు" అని తన పోస్టులో పేర్కొన్నారు

## శ్రీవారికి భారీ విరాళాలు..
## ఒకే రోజు కోట్లలో కానుకలు

తిరుమల, జనవరి 23 (భారత శక్తి): తిరుమల శ్రీవారికి మరోసారి భారీ విరాళాలు అందాయి. హైదరాబాద్‌కు చెందిన ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ, అలాగే ఓ విద్యాసంస్థల అధినేత వేర్వేరుగా స్వామివారికి కోట్లాది రూపాయలను కానుకగా సమర్పించారు. ఈ విరాళాలను టీటీడీ ఆధ్వర్యంలో నడిచే వివిధ సేవా ట్రస్టులకు కేటాయించారు. వివరాల్లోకి వెళితే... హైదరాబాద్‌కు చెందిన పీఎల్‌రాజు కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్ సంస్థ, టీటీడీ ట్రస్టులకు మొత్తం రూ. 2.50 కోట్లు విరాళంగా ఇచ్చింది. సంస్థ ప్రతినిధి రాజగోపాలరాజు, శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరికి విరాళం డీడీలను అందజేశారు. ఈ విరాళంలో శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు, విద్యాదాన ట్రస్టుకు చెరో రూ.75 లక్షలు ఉన్నాయి. అలాగే బర్డ్ ట్రస్టుకు రూ.50 లక్షలు, అన్నప్రసాదం, గో సంరక్షణ ట్రస్టులకు చెరో రూ.25 లక్షలు చొప్పున అందించినట్లు టీటీడీ ఓ ప్రకటనలో తెలిపింది. పీఎల్‌రాజు కన్‌స్ట్రక్షన్స్ విరాళం అందించిన కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం పాల్గొన్నారు. మరోవైపు మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజును పురస్కరించుకుని భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ భారీ విరాళం ప్రకటించారు. ఒకరోజు అన్నప్రసాద వితరణ కోసం ఆయన రూ. 44 లక్షలు అందించారు. నేడు మంత్రి లోకేశ్ పేరిట టీటీడీ అన్నప్రసాద కేంద్రంలో ప్రత్యేకంగా అన్నదానం నిర్వహించారు.

## ఇరాన్ పై కమ్ముకుంటున్న యుద్ధ మేఘాలు...
# భారీగా ఆయుధాలు తరలిస్తున్న అమెరికా!

అమెరికా, జనవరి 23: మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయా? అంటే అవుననే సంకేతాలు వెలువడుతున్నాయి. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో పాల్గొన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇరాన్ లక్ష్యంగా మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్ తమ అణు కార్యక్రమాన్ని పునరుద్ధరిస్తే, అమెరికా నుంచి మరోసారి భీకర దాడులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. అణు ఆయుధాల తయారీకి ఇరాన్ ప్రయత్నిస్తే సహించేది లేదని, అవసరమైతే సైనిక చర్యకు వెనుకాడబోమని ట్రంప్ తేల్చిచెప్పారు.

**సైనిక మోహరింపుతో ఉద్రిక్తత**

ట్రంప్ హెచ్చరికలకు తగ్గట్టుగానే క్షేత్రస్థాయిలో అమెరికా సైనిక కదలికలు వేగవంతమయ్యాయి. అత్యాధునిక యుఎస్ఎస్ అబ్రహం లింకన్ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ స్ట్రైక్ గ్రూప్‌ను అమెరికా అరేబియన్ సముద్రం/పర్షియన్ గల్ఫ్ దిశగా తరలిస్తోంది. దీనికి తోడు ఎఫ్15ఈ స్ట్రైక్ ఈగల్ జెట్‌లు, గగనతలంలోనే ఇంధనం నింపే కేసీ135 ఎయిర్‌క్రాఫ్ట్‌లను అమెరికా సిద్ధం చేసింది. ఇరాన్ క్షిపణి దాడులను సమర్థంగా ఎదుర్కొనేందుకు థాడ్ , పేట్రియాట్ వంటి శక్తివంతమైన యాంటీ మిస్సైల్ సిస్టమ్స్‌ను మధ్యప్రాచ్యంలో మోహరించారు. ఇజ్రాయెల్, ఖతార్ వంటి మిత్రదేశాల్లో కూడా రక్షణ వ్యవస్థలను అమెరికా మరింత పటిష్టం చేయడం గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్తతకు అద్దం పడుతోంది.

**అణు కేంద్రాలపై ఆందోళన**

గత ఏడాది జూన్‌లో అమెరికా ఇరాన్ అణు కేంద్రాలపై దాడులు జరిపిన సంగతి తెలిసిందే. ఫోర్డో అణు కేంద్రంపై జరిగిన బంకర్ బస్టర్ దాడుల తర్వాత అక్కడి నుంచి సుమారు 400 కిలోల సుసంపన్న యురేనియం అదృశ్యమైందన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. గత ఏడు నెలలుగా అంతర్జాతీయ అణు శక్తి సంస్థ (IAEA) తనిఖీలు నిలిచిపోవడంతో ఇరాన్ రహస్యంగా అణు ఆయుధాలను తయారు చేస్తోందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి.

**శాంతి చర్చలకు అవకాశం ఉందా?**

యుద్ధ వాతావరణం కనిపిస్తున్నప్పటికీ, ట్రంప్ 'బోర్డ్ ఆఫ్ పీస్' అనే కొత్త అంతర్జాతీయ సంస్థను ప్రకటించడం ఆసక్తికరంగా మారింది. గాజా సమస్యతో పాటు ప్రపంచవ్యాప్తంగా శాంతి స్థాపనకు ఈ సంస్థ కృషి చేస్తుందని ఆయన చెప్పారు. అయితే, ఇరాన్ తన ప్రాక్సీల ద్వారా హార్ముజ్ జలసంధిలో నౌకలను అడ్డుకోవడం లేదా ప్రతీకార దాడులకు దిగడం వంటివి చేస్తే పరిస్థితి చేజారిపోయే ప్రమాదం ఉంది. ఇజ్రాయెల్ కూడా తమ ఐరన్ డోమ్, అరో సిస్టమ్స్‌తో అప్రమత్తంగా ఉంది. మొత్తానికి ట్రంప్ మాటల్లో బెదిరింపులు ఉన్నప్పటికీ, చర్చలకు కూడా దారులు తెరిచే ఉంచినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

## పుణేలో తీవ్ర విషాదం...
## సైకిల్‌పై వెళుతుండగా కారు కింద పడి బాలుడు మృతి

పూణె, జనవరి 23 (భారత శక్తి): పుణే నగరంలో విషాదకర సంఘటన చోటు చేసుకుంది. లోనికల్భోర్ ప్రాంతంలోని ఓ రెసిడెన్షియల్ హౌసింగ్ సొసైటీ ఆవరణలో వేగంగా దూసుకొచ్చిన కారు ఢీకొనడంతో ఐదు సంవత్సరాల బాలుడు మృతి చెందాడు. జాయ్‌నెస్ట్ హౌసింగ్ సొసైటీలో ఈ దుర్ఘటన సంభవించింది. మధ్యాహ్నం బాలుడు తన నివాస సముదాయంలో ఆడుకుంటుండగా, కుటుంబ సభ్యులు కూడా అక్కడే ఉన్నారు. అదే సమయంలో వేగంగా వచ్చిన కారు బాలుడిని ఢీకొట్టింది. అనంతరం, కారు నడుపుతున్న వ్యక్తి కిందకి దిగి బాలుడిని పైకి లేపాడు. తీవ్ర గాయాలపాలైన బాలుడిని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతి చెందిన బాలుడిని నిష్కర్ష్ అశ్వత్ రెడ్డిగా గుర్తించారు. ఈ ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఈ వీడియో సామాజిక మాధ్యమాలలో వైరల్ అయింది. బాలుడు పార్కు చేసిన కార్ల మధ్య నుంచి రోడ్డుపైకి వస్తుండగా, అదే మార్గంలో వచ్చిన నీలి రంగు కారు అతడిని ఢీకొట్టినట్లు వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది.

# కేరళలో కొత్త రైళ్లకు ప్రధాని మోదీ పచ్చజెండా..
# తెలుగు రాష్ట్రాలకు మరో సర్వీస్

కేరళ, జనవరి 23 (భారత శక్తి): ప్రధాని నరేంద్ర మోదీ కేరళలో కొత్త రైల్వే సేవలకు ఈరోజు పచ్చజెండా ఊపారు. తిరువనంతపురం నుంచి మూడు కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పాటు ఒక ప్యాసింజర్ రైలును ఆయన ప్రారంభించారు. దేశంలో రైల్వే కనెక్టివిటీని ఆధునికీకరించే ప్రయత్నాల్లో భాగంగా ఈ కొత్త సర్వీసులను అందుబాటులోకి తెచ్చారు. కొత్తగా ప్రారంభించిన వాటిలో తిరువనంతపురంచర్లపల్లి, నాగర్‌కోయిల్‌మంగళూరు, తిరువనంతపురం తాంబరం అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయి. వీటితో పాటు త్రిస్సూర్‌గురువాయూర్ మధ్య కొత్త ప్యాసింజర్ రైలును కూడా ప్రారంభించారు. ప్రారంభోత్సవం అనంతరం ఈ రైళ్లు తమ గమ్యస్థానాలకు బయలుదేరాయి. ఈ నాలుగు సర్వీసులను దక్షిణ రైల్వే నిర్వహించనుంది. తిరువనంతపురం చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను కలుపుతూ ప్రయాణిస్తుంది. ఇది తెలుగు రాష్ట్రాల ప్రయాణికులకు ఎంతగానో ప్రయోజనం చేకూర్చనుంది. అలాగే, తిరువనంతపురం తాంబరం రైలు తమిళనాడులోని పారిశ్రామిక, విద్యా కేంద్రాలకు అనుసంధానంగా ఉంటుంది. అమృత్ భారత్ రైళ్లను సామాన్యులకు తక్కువ ధరలో మెరుగైన సౌకర్యాలు అందించేలా రూపొందించారు. ఇవి నాన్‌ఏసీ రైళ్లు అయినప్పటికీ, వీటిలో ప్రయాణికుల భద్రత కోసం ప్రతి కోచ్‌లో సీసీటీవీ కెమెరాలు, ప్రతి సీటుకు ఫోన్ ఛార్జర్ సాకెట్, బాటిల్ హోల్డర్ వంటి వసతులు కల్పించారు. కోచ్‌లు విశాలంగా, సౌకర్యవంతంగా ఉన్నాయని ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు. సంప్రదాయ రైళ్లకు, ప్రీమియం రైళ్లకు మధ్య అంతరాన్ని తగ్గించి, తక్కువ ఛార్జీలతో మెరుగైన ప్రయాణ అనుభూతిని అందించడమే ఈ రైళ్ల లక్ష్యమని రైల్వే అధికారులు తెలిపారు.

## మేడారం జాతరకు
## కేంద్ర ప్రభుత్వం రూ.3.70 కోట్లు విడుదల

ములుగు, జనవరి 23 (భారత శక్తి): మేడారం జాతర నేపథ్యంలో కేంద్రం ప్రభుత్వం శుభవార్తను వెల్లడించింది. సమ్మక్క, సారలమ్మ జాతర నిర్వహణ కోసం నిధులను విడుదల చేసింది. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, గిరిజన మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా రూ.3.70 కోట్లను విడుదల చేశాయి. కేంద్ర మంత్రి, సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి చొరవతో ఈ నిధులు విడుదలయ్యాయి. మేడారం పరిసర ప్రాంతాల్లో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు గిరిజన సర్క్యూట్ పేరుతో గతంలో రూ.80 కోట్లతో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించింది. అంతేకాకుండా రామప్ప దేవాలయం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.140 కోట్లు ఖర్చు చేస్తోంది.

## భారత బ్యాడ్మింటన్ దశ దిశ మార్చిన క్రీడాకారిణి సైనా: ఏపీ మంత్రి నారా లోకేశ్

అమరావతి, జనవరి 23 (భారత శక్తి): ప్రముఖ బ్యాడ్మింటన్ స్టార్ సైనా నెహ్వాల్ ఆట నుంచి వైదొలగిన సందర్భంలో ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆమెపై ప్రశంసల వర్షం కురిపించారు. భారత క్రీడా రంగానికి ఆమె చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడుతూ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. సైనా నెహ్వాల్ నిజమైన మార్గదర్శకురాలని, భారత బ్యాడ్మింటన్ దశ దిశను మార్చిన ఘనత ఆమెకే దక్కుతుందని లోకేశ్ పేర్కొన్నారు. కేవలం తన పట్టుదల, అత్యుత్తమ ఆటతీరుతో భారత బ్యాడ్మింటన్‌ను ప్రపంచ స్థాయికి



తీసుకెళ్లారని మంత్రి ప్రశంసించారు. సైనా క్రీడా ప్రయాణం ఎంతోమంది భారతీయ యువతలో స్ఫూర్తి నింపిందని, పెద్ద కలలు కనేలా చేసిందని తెలిపారు. మైదానంలో భయం లేకుండా ఎలా పోటీపడాలో నేటి తర్వానికి ఆమె నేర్పించారని అన్నారు. సైనా వదిలి వెళుతున్న ఈ గొప్ప వారసత్వానికి దేశం ఎప్పుడూ రుణపడి ఉంటుందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఆమె తన తదుపరి జీవితంలోనూ మరిన్ని విజయాలు సాధించాలని, భవిష్యత్తు సాఫీగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు నారా లోకేశ్ తన సందేశంలో వెల్లడించారు.

# గాంధీనగర్‌లో సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ మంజూరు

* కాలనీ సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హామీ

బి.ఎన్. రెడ్డి నగర్, జనవరి 23 (భారత శక్తి) : బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్ కాలనీలో సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ మంజూరు కావడం పట్ల స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం కాలనీ సంక్షేమ సంఘం భవనంలో పర్యటించిన ఆయన, డే కేర్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించి కాలనీవాసులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న పలు సమస్యలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**క్షేత్రస్థాయి పరిశీలన - సమస్యలపై ఆరా**

కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు పర్యటించిన కార్పొరేటర్, స్థానికులతో నేరుగా మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా:





మౌలిక సదుపాయాలు: రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల.
పారిశుధ్యం: వీధి దీపాల ఏర్పాటు, నిరంతర పారిశుధ్య పనులు.
నిధుల కేటాయింపు: అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకోవడం.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీలోని ప్రతి సమస్యను గుర్తించామని, అధికారులతో సమన్వయం చేసుకుని దశలవారీగా పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతో గాంధీనగర్‌ను ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.

**'చలో బాలాపూర్' కరపత్రాల విడుదల..**

అనంతరం, శనివారం బాలాపూర్‌లో నిర్వహించనున్న "జాగో భాగ్యనగర్ చలో బాలాపూర్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ కాలనీవాసులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

**ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు:**

డివిజన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రావు, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ నాథ్, కాలనీ అధ్యక్షుడు మల్లారెడ్డి, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు అప్పారావు, నరసింహారెడ్డి, భరత్ కుమార్, రాంబాబు, రామకృష్ణ, ప్రభాకరరావు, నారాయణ, అన్నపూర్ణ, బాలాజి, ఆరీఫ్, ప్రేమరాజ్, శ్రీదేవి, గోవర్ధన్ గుప్తా, అరవింద్ గౌడ్, రవీంద్ర నాథ్, ఆగయ్య, మస్తాన్, రామరావు, రాధాకృష్ణ మూర్తి, నాగేశ్వర్ రావు పాల్గొన్నారు. అలాగే పార్టీ నాయకులు రవిశంకర్, సురేష్ కుమార్, దుర్గాప్రసాద్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# బీ.ఎన్ రెడ్డి నగర్
## సీనియర్ సిటిజన్స్ నూతన కమిటీ ఎన్నిక

హైదరాబాద్, జనవరి 23 (భారత శక్తి) : బిఎన్. రెడ్డి నగర్ సీనీయర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ శుక్రవారం ఎన్నికైంది. నూతన కమిటీ అధ్యక్షులుగా జి.నారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఎం.రాజిరెడ్డి, ఉపాధ్యక్షులుగా యు.వి. సుబ్బారావు, సంయుక్త కార్యదర్శిగా టి.కొండల్ రావు, కోశాధికారిగా ఓ. అలెగ్జాండర్, సభ్యులుగా యోగానందం, సాయి ప్రసాద్, పి.నర్సింహ్మా రెడ్డి, సీ.మంగపతిరావులు ఎన్నికైయారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ సీనీయర్ సిటిజన్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చెస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన కమిటీ సభ్యులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బడంగ్‌పేట్‌లో 'మినార్ టి ప్యాలెస్'హోటల్ ను ప్రారంభించిన
# టీ.పీ.సీ.సీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

బడంగ్‌పేట్, జనవరి 23 (భారత శక్తి): మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన 'మినార్ టి ప్యాలెస్' శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి ప్యాలెస్‌ను ప్రారంభించారు.

**నాణ్యమైన సేవలు అందించాలి**

ఈ సందర్భంగా పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. వేగంగా అభివృద్ధి చెందుతున్న బడంగ్‌పేట్ ప్రాంతంలో స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా, అత్యాధునిక వసతులతో ఇలాంటి ఫంక్షన్ హాళ్లు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. వ్యాపార సంస్థలు లాభార్జనతో పాటు వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ ప్రజల ఆదరణ పొందాలని ఆమె ఆకాంక్షించారు.



ఈ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో: మాజీ కార్పొరేటర్లు సూర్ణగంటి అర్జున్, పెద్దబావి సుదర్శన్ రెడ్డి. పార్టీ నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, లిక్కీ కృష్ణారెడ్డి. గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, సూర్ణగంటి విజయ్ తదితరులు ఉన్నారు. నూతన ప్యాలెస్ ప్రారంభోత్సవం సందర్భంగా స్థానిక ప్రజలు, అభిమానుల కోలాహలంతో ఆ ప్రాంతం సందడిగా మారింది.



# బాలాపూర్ 'ధర్మ' గర్జన!

* నేడు 'చలో బాలాపూర్'.. ధర్మ రక్షణ సభకు భారీ ఏర్పాట్లు.
* ఇంటింటికీ తిరిగి చైతన్యపరుస్తున్న గణేష్ సేన, అఖిలపక్ష నేతలు.
* రోహింగ్యాల అరాచకాలపై గళమెత్తిన మాజీ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి.
* నియోజకవర్గంలో పతాక స్థాయికి చేరిన రాజకీయ సెగ.

బాలాపూర్, జనవరి 23 (భారత శక్తి) : మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బాలాపూర్ గడ్డపై 'ధర్మ రక్షణ' నినాదం మార్మోగుతోంది. రోహింగ్యాల అరాచకాలు, స్థానికంగా పెరుగుతున్న అభద్రతా భావంపై ప్రజలను చైతన్యపరిచేందుకు 'బాలాపూర్ గణేష్ సేన' నడుం బిగించింది. ఈనెల 24న నిర్వహించ తలపెట్టిన 'జాగో భాగ్యనగర్ ఛలో బాలాపూర్' ధర్మ రక్షణ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్వాహకులు.. గురువారం సాయంత్రం భారీ ర్యాలీతో గ్రామాన్ని హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి స్వయంగా పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ సభ ప్రాముఖ్యతను వివరించారు.

**అరాచకాలపై సమరభేరి!**

గత కొంతకాలంగా బాలాపూర్ పరిసర ప్రాంతాల్లో రోహింగ్యాల ముసుగులో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు, స్థానిక భద్రతకు వాటిల్లుతున్న ముప్పుపై ఈ ర్యాలీలో చర్చ జరిగింది. "బాలాపూర్ సంస్కృతిని, ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. రోహింగ్యాల వల్ల జరుగుతున్న నష్టాలను పారద్రోలడమే లక్ష్యంగా ఈ సభను నిర్వహిస్తున్నాం" అని నరసింహారెడ్డి పేర్కొన్నారు. ర్యాలీ పొడవునా యువత పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ గ్రామ పెద్దలతో కలిసి అడుగులు వేశారు.

**పరిశోధనాత్మక కోణం: భద్రతపై ప్రశ్నలు?**

బాలాపూర్ డివిజన్ పరిధిలో అక్రమ వలసదారుల ప్రాబల్యం పెరుగుతుండటంపై నిఘా వర్గాలు కూడా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ గణాంకాలకు మించి ఉన్న వలసదారుల సంఖ్య స్థానిక వనరులపై ప్రభావం చూపుతోందన్నది గణేష్ సేన ప్రధాన ఆరోపణ. ఈ నేపథ్యంలోనే 24వ తేదీన జరగబోయే సభ కేవలం ఒక నిరసనగా మాత్రమే కాకుండా, ప్రభుత్వానికి ఒక హెచ్చరికగా ఉండబోతోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**క్షేత్రస్థాయిలో చైతన్యం**

ర్యాలీలో భాగంగా అఖిలపక్ష నాయకులు, గణేష్ సేన కమిటీ సభ్యులు ప్రతి వీధిలో తిరుగుతూ సభ కరపత్రాలను పంపిణీ చేశారు. స్థానిక యువతలో పెరుగుతున్న చైతన్యం చూస్తుంటే, శనివారం జరగబోయే ధర్మ రక్షణ సభ నియోజకవర్గ రాజకీయాల్లో కీలక మలుపుగా మారే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో బాలాపూర్ గ్రామ పెద్దలు, యువకులు, అఖిలపక్ష నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని సభ విజయవంతానికి ప్రతిజ్ఞ చేశారు. ముఖ్య గమనిక: వార్తలో వాస్తవాలను మరింత గాఢంగా చూపడానికి, మీరు సభ నిర్వహించే వేదిక పేరు లేదా సమయాన్ని జోడించమంటే నేను మరింత స్పష్టంగా అప్‌డేట్ చేయగలను.


# ఆక్రమణదారుల చెర నుంచి.. పార్కుకు విముక్తి!

* గోపాల్‌నగర్‌లో 3300 గజాల స్థలం స్వాధీనం:కంచె వేసి, బోర్డులు నాటిన హైడ్రా..

కూకట్‌పల్లి, జనవరి 23 (భారత శక్తి): చెరువులు, ప్రభుత్వ భూములే కాకుండా.. కాలనీల్లోని ఉమ్మడి ఖాళీ స్థలాలు, పార్కులపై కన్నేసిన ఆక్రమణదారుల ఆటకట్టించే పనిలో 'హైడ్రా' వేగం పెంచింది. తాజాగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లి మండల పరిధిలోని గోపాల్‌నగర్‌లో కబ్జాకు గురవుతున్న సుమారు 3300 గజాల పార్కు స్థలాన్ని అధికారులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ఆక్రమణలను తొలగించి స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.

**ప్రజావాణి ఫిర్యాదుతో కదలిక**

గోపాల్‌నగర్ లేఅవుట్‌ను 1980లో సుమారు 92.21 ఎకరాల విస్తీర్ణంలో (సర్వే నంబర్లు 148 నుంచి 155 వరకు) 1200 ప్లాట్లతో రూపొందించారు. నిబంధనల ప్రకారం అప్పట్లో మూడు చోట్ల పార్కుల కోసం స్థలాలను కేటాయించారు. అయితే, కాలక్రమేణా అందులో రెండు పార్కులు అన్యాక్రాంతమయ్యాయి. మిగిలిన మూడో పార్కు స్థలం కూడా కబ్జా కోరల్లోకి వెళ్తుండటంతో గోపాల్‌నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు 'హైడ్రా' ప్రజావాణిలో కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు.




**క్షేత్రస్థాయిలో విచారణ.. మెరుపు చర్యలు**

బాధితుల విన్నపంపై తక్షణమే స్పందించిన కమిషనర్.. రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులతో సంయుక్త విచారణకు ఆదేశించారు. రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన అధికారులు అది పార్కు స్థలమేనని నిర్ధారించారు. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా సిబ్బంది శుక్రవారం అక్కడ అక్రమంగా నిర్మించిన షెడ్డును కూల్చివేశారు. సుమారు 3300 గజాల స్థలానికి రక్షణగా ఫెన్సింగ్ వేసి.. అది పార్కు స్థలమని, ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ బోర్డులు ఏర్పాటు చేశారు.

**హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు:**

"ఏళ్లుగా మొరపెట్టుకున్నా పట్టించుకున్న నాథుడే లేడు. ఇప్పటికే రెండు పార్కులు పోయాయి. కనీసం ఈ స్థలమైనా దక్కుతుందో లేదో అని ఆందోళన చెందాం. కానీ హైడ్రా స్పందించిన తీరు అమోఘం" అని కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడుతున్న హైడ్రా చర్యలపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

## లక్ష్మి ప్రియా కాలనీలో త్వరలో
# డ్రైనేజీ పనులను పరిశీలించిన కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి..

హయత్‌నగర్, జనవరి 23 (భారత శక్తి) : హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని లక్ష్మి ప్రియా కాలనీలో ఏళ్ల తరబడి నెలకొన్న డ్రైనేజీ సమస్యకు మోక్షం లభించనుంది. కాలనీలో భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో, శుక్రవారం స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీవాసులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. పనుల ప్రారంభానికి ముందుగా పైప్‌లైన్ వేయాల్సిన మార్గాలను, డ్రైనేజీ స్థాయిలను (Levels) ఆయన నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీలో మురుగునీటి సమస్యతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేయించామన్నారు. ఈ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించి, నిర్ణీత కాలపరిమితిలోగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నిర్మాణంలో ఎక్కడా రాజీ పడకుండా అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. పనులు జరిగే సమయంలో స్థానికులకు రాకపోకల ఇబ్బంది కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్, సంక్షేమ సంఘం ప్రతినిధులు పరశురాం, జి. నరేష్, మురళి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.